www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
బుధవారం 05 ఫిబ్రవరి 2025
సంపుటి :06 సంచిక : 248 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH

# కులగణన సర్వేపై సభలో వాడీవేడి చర్చ

## ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన

- వర్గీకరణ అమలుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడి
- కమిషన్ నివేదిక మేరకు రిజర్వేషన్ల అమలు
- తనజీవితంలో చరిత్రలో నిలిచిపోయే రోజు
- అసెంబ్లీలో ప్రకటన చేసిన సిఎం రేవంత్ రెడ్డి



- బిసిలకు పథకాల్లో లబ్ధి చేకూర్చాలన్నదే లక్ష్యం
- పార్టీ పరంగా స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం
- విపక్ష పార్టీలు ఇందుకు సిద్ధంగా ఉన్నాయా చెప్పాలి
- దేశంలోనే తొలిసారిగా కులగణన సర్వే చేపట్టాం
- నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన సిఎం రేవంత్ రెడ్డి
- కులగణన సర్వేపై రాజకీయాలు చేయొద్దన్న మంత్రి పొన్నం

హైదరాబాద్,ఫిబ్రవరి4(వెలుతురు):

బిసి కులగణన సర్వేపై తెలంగాణ అసెంబ్లీలో వాడీ వేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను సీఎం రేవంత్‌రెడ్డి తిప్పికొట్టారు. భారాస నేతలు సర్వేలో ఎందుకు పాల్గొనలేదని నిలదీశారు. ఇలా పాల్గొనని నేతలకు సభలో మాట్లాడే అర్హత లేదన్నారు. వారికి మైక్ ఇవ్వొద్దని స్పీకర్‌ను కోరారు. 'కులగణన సర్వే



### కులగణన సర్వేకు అసెంబ్లీ ఆమోదం

### దేశవ్యాప్తంగా సర్వే చేయాలని కోరుతూ తీర్మానం

50 రోజులు జరిగితే .. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు పద్మారావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌నగర్ భాజపా ఎంపీ డీకే అరుణ సర్వేలో పాల్గొనలేదు. సర్వేలో భూమి వివరాలు చెప్పాలని ఫామ్‌లో ఒక కాలమ్ ఉంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఎవరూ సమాచారం ఇవ్వలేదు. 3.54 కోట్ల మంది సర్వేలో

2 లో..



## హిందూ బీసీలు-ముస్లిం బీసీలాంటూ కొత్త పదం

- అసెంబ్లీ లో ఘాటుగా మాట్లాడిన ఎమ్మెల్యే
- కోర్టుకు వెళ్ల బీసీ రిజర్వేషన్లను ఆపాలని కుట్ర
- బీసీలు గెలువని చోట్ల టికెట్లు
- బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్

2 లో..

## నేడు ప్రయాగ్‌రాజ్‌కు ప్రధాని

- త్రివేణి సంగమంలో స్నానం ఆచరించనున్న మోదీ



2 లో..

## యధాతథంగా పాతపన్ను విధానం

- రద్దు చేసే ఆలోచన లేదన్ననిర్మలా సీతారామన్




2 లో..

## కులగణనకు కేబినేట్ ఆమోదం

- అన్ని రాష్ట్రాల్లో ఈ డిమాండ్ వస్తుందని వెల్లడి
- ఫిరాయింపుదారులకు నోటీసులు రొటీన్ ప్రాసెస్
- కేటినేట్ భేటీలో సిఎం రేవంత్ రెడ్డి కామెంట్స్

హైదరాబాద్,ఫిబ్రవరి4(వెలుతురు):

తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారం ఇప్పుడు



2 లో..

## వికసిత భారత్ తమ ధృడసంకల్పం

- ఆ లక్ష్యం దిశగా పయనిస్తున్నాం
- రాష్ట్రపతి ప్రసంగంలో ఇదే స్పష్టం చేశాం
- రాబోయే 25 ఏళ్ల కాలానికి ప్రజల్లో విశ్వాసం పాదుకొల్పాం
- తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేయడం లేదు
- కొందరు సెల్ఫీలు దిగుతూ.. అద్దాల మేడల్లో ఉంటారు
- ప్రతి రూపాయి గ్రామానికి చేరుకునేలా చూస్తున్నాం
- రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి మోదీ సమాధానం




న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(వెలుతురు):

రాష్ట్రపతి ప్రసంగం 'వికసిత్ భారత్' లక్ష్యంపై దేశ ధృఢసంకల్పాన్ని పునరుద్ఘాటించిందని ప్రధాని మోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని, మరోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి పధ్నాలుగు సార్లు సమాధానం ఇచ్చే అదృష్టాన్ని దేశ ప్రజలు తనకు ఇచ్చారని, ఇందుకు తాను ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంటులో రాష్ట్రపతి చేసిన ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి లోక్‌సభలో ప్రధాని సమాధానమిస్తూ, 'మనం 2025లో ఉన్నారు. ఒకరకంగా 21వ శాతాబ్దంలో 25 శాతం

2 లో..

## చైనా దురాక్రమణలో భారత్ భూభాగాలు

- రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ రాజ్‌నాథ్ సింగ్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(వెలుతురు):

సరిహద్దులో చైనా దురాక్రమణ అంటూ..లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు. భారత్- చైనా సరిహద్దు పరిస్థితి గురించి ఆర్మీ చీఫ్ చేసిన ప్రకటనపై రాహుల్ వ్యాఖ్యలు చేయడంపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేత తప్పుడు

2 లో..

## కులగణన లెక్కలపై సమగ్ర చర్చ జరగాల్లి

- మండలిలో బిఆర్ఎస్ నేతలు కవిత, చారిల డిమాండ్
- చర్చ అనంతరం మండలి నిరవధికంగా వాయిదా వేసిన గుత్తా

2 లో..



## ఎపిలో కులగణన సర్వే చేపట్టండి

- సర్వేతో తెలంగాణ ఆదర్శంగా నిలిచింది
- కూటమి సర్కార్‌కు షర్మిల డిమాండ్

విజయవాడ,ఫిబ్రవరి4(వెలుతురు):

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కులగణన సర్వే చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. తెలంగాణ తరహాలో నిర్ణయం తీసుకోవాలన్నారు. ఐదున్నర కోట్ల రాష్ట్ర జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలంటూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆమె సూచించారు. మంగళవారం విజయవాడలో షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐదున్నర కోట్ల జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలన్నారు. అలాగే కుల వివక్షకు గురవుతున్న బలహీన వర్గాల ప్రజలు ఎంత మంది ఉన్నారో లెక్కలు తీయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మనమెంతో మనకంతా



అన్నట్లుగా.. రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగాలలో వారి వాటా వారికి దక్కాల్సి ఉందని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అభిప్రాయపడ్డారు. జనాభా ప్రాతిపదికన న్యాయంగా రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు కులగణన చేపట్టినా.. బీజేపీ

2 లో..

## దేశంలో మరిన్ని సివిల్ ఏవియేషన్ కాలేజీలు రావాలి

- కర్నాటక విజయపురికి విమానప్రయాణాలు సాగించండి
- రాజ్యసభలో ప్రశ్నించిన సుధామూర్తి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(వెలుతురు):

దేశంలో మరిన్ని సివిల్ ఏవియేషన్ కాలేజీలు ఏర్పాటు చేయాలన్న రాజ్యసభ ఎంపీ సుధామూర్తి, విజయపురకు విమానాలు ఎప్పుడు వస్తాయని రాజ్యసభలో ప్రశ్నించారు. రాజ్యసభలో సుధామూర్తి మాట్లాడుతూ.. 'కర్ణాటకలో ప్రముఖ టూరిస్ట్ స్పాట్ విజయపుర. పర్యాటకుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎయిర్ పోర్ట్ సిద్ధం చేశారు. దీనిపై కర్ణాటక ప్రభుత్వంతో నేను మాట్లాడాను. కేంద్ర



ప్రభుత్వం తమకు అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ఈ సందర్భంగా ఓ విషయం అడుగుతున్నాను.

2 లో..

## నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- హ్యాట్రిక్ విజయం సాధించాలని ఆప్ పోరాటం




2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## హిందూ బీసీలు-ముస్లిం బీసీలాంటూ కొత్త పదం

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 4:**
హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అని కొత్త పదం పెట్టారు.అసలు ఇలాంటి పదాలు రాజ్యాంగం ఒప్పుకుంటదా అధ్యక్షా అంటూ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అసెంబ్లీ లో మాట్లాడారు,హిందూ బీసీ, ముస్లిం బీసీ అని వాడారని హైకోర్టులో కానీ సుప్రీంకోర్టులో కానీ ఎవరైనా పిటిషన్ వేస్తే వారం రోజుల్లోనే కులగణనను కొట్టేస్తార ని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. రాష్ట్రంలో కుల గణన సక్రమంగా జరుగ లేదన్నారు, ప్రజల నుంచి వచ్చిన స్పందన ఉన్న సరైన విధంగా సర్వే నిర్వహించ లేదన్నారు,బీసీల జనాభా తగ్గినట్టు చూపించడంపై అనుమానాలు ఉన్నాయని పాయల్ ఆరోపించారు, అలాగే ఈ సర్వే స్థానిక సంస్థల ఎన్నికల కోసం జరిగినట్లుగా ఉందన్నారు,అంతే కాకుండా సర్వే లెక్కలకు బయటి లెక్కలకు తేడా ఉందని పాయల్ శంకర్ తెలిపారు,అలాగే సర్వే లో బీసీ జనాభా తగ్గినట్లుగా సర్వే రిపోర్ట్ లో పేర్కొన్నారని దీంతో బీసీ వర్గానికి అన్యాయం జరుగుతుందని ఎ మ్మెల్యే శంకర్ తెలిపారు, ఈ సర్వే రాహుల్ గాంధీ మాటలకు రాష్ట్ర ప్రభుత్వం చేతాలకు పొంతన లేకుండా పోయిందని మండిపడ్డారు, బీసీ కులాలకు రాజకీయ పార్టీలు గెలుపు అవకాశాలు లేని చోట్ల మాత్రమే సీట్లు కేటాయింపులు జరుగుతున్నాయని పాయల్ శంకర్ అన్నారు,కోర్టులో కేసులను వేసి బీసీలకు రిజర్వేషన్ల పెంపు ను జాప్యం చేయాలని చూస్తున్నారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ మండిపడ్డారు , అసెంబ్లీ లో జరిగిన కుల గణన చర్చ లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్ తనదైన శైలిలో మాట్లాడారు,ఎమ్మెల్యే పాయల్ శంకర్ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు,

## నేడు ప్రయాగ్‌రాజ్‌కు ప్రధాని

ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ బుధవారం పాల్గొనన్నారు. ఆయన త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించనున్నట్లు సమాచారం. ఈమేరకు ప్రధాని షెడ్యూల్‌ను ఓ సీనియర్ ఐపీఎస్ అధికారి చెప్పినట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. 'బుధవారం ఉదయం 10 గంటలకు ప్రధాని ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి ఉదయం 10.45 గంటలకు అరైల్ ఘాట్‌కు వెళ్తారు. ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహాకుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకుంటారు. ఉదయం 11 నుంచి 11.30 గంటల మధ్య త్రివేణీ సంగమంలో ప్రధాని పుణ్యస్నానం ఆచరిస్తారు. 11.45 గంటలకు బోటులో తిరిగి అరైల్ ఘాట్‌కు వెళ్తారు. అక్కడి నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు వెళ్లి ఢిల్లీ బయల్దేరుతారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనబోరని తెలుస్తోంది. కేవలం పుణ్యస్నానం ఆచరించి గంగానదికి పూజలు చేయనున్నారని సమాచారం. దాదాపు గంటన్నర పాటు మోదీ ప్రయాగ్‌రాజ్‌లో ఉండనున్నారు. ఈ క్రమంలోనే నగరంతో పాటు కుంభమేళా వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. ప్రధాని వెంట యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొంటారు. మహా కుంభమేళా ప్రారంభానికి ముందు ప్రధాని మోదీ ప్రయాగ్‌రాజ్ వెళ్లిన సంగతి తెలిసిందే. రూ.5500 కోట్లతో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 144 ఏళ్లకోసారి వచ్చే జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా.. ఫిబ్రవరి 26వ తేదీ వరకు కొనసాగనుంది. ఇప్పటికే దాదాపు 35 కోట్లకు పైగా భక్తులు కుంభమేళాకు వెళ్లి పుణ్యస్నానాలు ఆచరించారు.

## యధాతథంగా పాతపన్ను విధానం

యధాతథంగా పాతపన్ను విధానం ఉంటుందని, దానిని రద్దు చేసే ఆలోచన లేదని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన నేపథ్యంలో పాత పన్ను విధానాన్ని రద్దు చేస్తారన్న ప్రచారం నేపథ్యంలో దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. పాత పన్ను విధానం రద్దు చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఇండియాటుడే- బిజినెస్‌టుడే నిర్వహించిన 2025 రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా దీనిపై మాట్లాడారు. 'పన్ను చెల్లింపుదారులందరూ కొత్త పన్ను విధానంలోకి మారాలని మీరు భావిస్తున్నారా?' అంటూ ఎదురైన ప్రశ్నకు నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పాత పన్ను విధానం రద్దు చేయాలన్న ప్రతిపాదన తమ వద్ద లేదన్నారు. పన్ను ఫైలింగ్ విధానం సరళంగా ఉండాలనే ఉద్దేశంతో కొత్త పన్ను విధానం తీసుకొచ్చినట్లు చెప్పారు. కొత్తగా తీసుకురాబోయే ఆదాయపు పన్ను చట్టం గురించి కూడా ఈ సందర్భంగా ప్రస్తావన వచ్చింది. 1961లో తీసుకొచ్చిన పాత ఆదాయపు పన్ను చట్టం స్థానంలో అనేక మార్పులు, చేర్పులతో కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. మరికొద్ది రోజుల్లో ప్రవేశపెట్టబోయే ఈ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందుతుందని భావిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## కులగణనకు కేబినేట్ ఆమోదం

చర్చనీయాంశంగా మారింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అవడం హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. ఫిరాయింపు మీద లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. తాజాగా ఈ వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రొసీజర్‌లో భాగంగానే ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయని తెలిపారు. సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా క్యాబినేట్ భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఈ రోజు దేశ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ నిర్ణయంతో ప్రధాని మీద ఒత్తిడి పెరుగుతుందన్నారు. అన్ని రాష్ట్రాల్లో కులగణన చేయాలనే డిమాండ్ రానుందన్నారు. భవిషత్తులో ఈ రోజు తాము ప్రవేశపెట్టే డాక్యుమెంట్ రిఫరెన్స్ తీసుకోవాలన్నారు. 2011 జనాభా లెక్కల తర్వాత మళ్లీ తామే చేశామన్నారు. 2014 లెక్కలు ఎక్కడ ఉన్నాయో చేసిన వాళ్లే చెప్పాలన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కులగణన చేయడం లేదన్నారు. కులగణన వల్ల 76 శాతం బీసీ, ఎస్సీ, మైనార్టీలకు న్యాయం జరుగుతుందన్నారు. కులగణన చేసి చరిత్ర సృష్టించామన్నారు. పకడ్బందీగా సర్వే చేసి సమాచారం సేకరించామని చెప్పారు. ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత లేదని ముఖ్యమంత్రి సీరియస్ అయ్యారు. బీఆర్ఎస్‌ను తాము పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. ప్రతిపక్ష నేత సభకు రావాలి కదా అని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల మీదా ఆయన రియాక్ట్ అయ్యారు. కోర్టు ఆదేశాలతో బీసీ రిజర్వేషన్లపై కమిషన్ వేశామన్నారు.

## చైనా దురాక్రమణలో భారత్ భూభాగాలు

ఆరోపణలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్-చైనా సరిహద్దు పరిస్థితి గురించి ఆర్మీ చీఫ్ చేసిన ప్రకటనపై రాహుల్ గాంధీ పార్లమెంటు ప్రసంగంలో తప్పుడు ఆరోపణలు చేశారంటూ రాజ్‌నాథ్ సింగ్ మండిపడ్డారు. ఆర్మీ చీఫ్ వ్యాఖ్యలను తప్పుగా ప్రచారం చేస్తున్నారు. జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై ఆయన బాధ్యతారహిత రాజకీయాలకు పాల్పడడం విచారకరం. ఆయన చరిత్రపై అవగాహన పెంచుకోవాలని అంటూ 'ఎక్స్' వేదికగా విమర్శించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో రాహుల్ గాంధీ.. భారత్ భూభాగాలు, మేకిన్ ఇండియా గురించి ప్రస్తావించారు. 'చైనా బలగాలు మన భూభాగంలో ఉన్నాయనే విషయాన్ని ప్రధాని మోదీ ఖండించారు. దీనిపై ఆర్మీ చీఫ్ వాస్తవం మాట్లాడారు. చైనా బలగాలు మన భూభాగంలో ఉన్నాయని ఆయన అన్నారు' అని రాహుల్ అన్నారు. అదే విధంగా తయారీ రంగంలో భారత్ కంటే చైనా పదేళ్లు ముందుందన్నారు. ఆ దేశానికి చెందిన మోటార్లు, బ్యాటరీలు, ఆప్టిక్స్‌ల దిగుమతులపై ఇప్పటికీ భారత్ ఆధారపడటాన్ని ఆయన తప్పుబట్టారు. ప్రధాని మోదీచేపట్టిన 'మేకిన్ ఇండియా' విఫలం కావడం వల్లే బీజింగ్ నుంచి వస్తువులు దేశంలోకి వస్తున్నాయని ఆయన ఆరోపించారు.

## కులగణన లెక్కలపై సమగ్ర చర్చ జరగాల్లి

తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం సందర్భంగా ఉభయ సభల్లో కులగణన , ఎస్సీ వర్గీకరణ అంశాలపై చర్చ జరిగింది. ఈ చర్చలో శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి మాట్లాడారు. మధుసూదనాచారి మాట్లాడుతూ, కులగణన లెక్కలపై సమగ్ర చర్చ జరగాల్సిన అవసరం ఉందని, తమకు ఈ విషయంలో తగిన అవకాశం ఇవ్వాలని కోరారు. ఆయన చెప్పిన ప్రకారం, ఈ డేటా వివరాలు ఇప్పటివరకు అందరికీ అందుబాటులో లేవని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో బీసీలకు అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిందని, కానీ ప్రభుత్వం కొంత కాలయాపన చేశిందని విమర్శించారు. అటు, కోర్టు జోక్యం చేసుకున్న తర్వాత కులగణన జరిగిందని ఆయన వెల్లడించారు. కులగణనపై ప్రజలు ఆశలు పెట్టుకున్నారని, కానీ ప్రస్తుతం జరుగుతున్న సర్వేను కొండను తవ్వి ఎలుకను పట్టినట్టు అభివర్ణించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ సర్వే నిర్వహించినప్పుడు, దానికి విదేశాల్లోని తెలంగాణవారు కూడా పాల్గొన్నారని కవిత గుర్తుచేశారు. కానీ, ఇప్పుడు చేసిన సర్వేలో బీసీ జనాభా 20 లక్షల మేర తగ్గినట్లు ఆరోపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ డేటాను బయట పెట్టే అంశాన్ని ఆశించామని, కానీ అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ, ఈ డేటాతో ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవాలని ఉద్దేశించింది అనే ఎ÷-లాన్ ఆఫ్ యాక్షన్ ఏమీ ప్రకటించలేదని ఆమె వ్యాఖ్యానించారు. కవిత, బీసీలకు హామీలను పటిష్టంగా అమలు చేస్తారా అని ప్రశ్నించారు.

# కులగణన సర్వేపై సభలో వాడీవేడి చర్చ

పాల్గొంటే.. ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ భూముల వివరాలు ఇచ్చారు. కానీ, భూముల వివరాలు అడగ్గానే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు భయపడి సర్వేలో పాల్గొనలేదు' అని అన్నారు. గత ప్రభుత్వం సమగ్రసర్వే నివేదికను ఎందుకు బయటపెట్టలేదోచెప్పాలన్నారు. దానిని పబ్లిక్‌డొమైన్‌లో ఎందుకు పెట్టలేదన్నారు. ఆనాడు అధికారికంగా అసెంబ్లో ఎందుకు పెట్టలేదని బిఆర్ఎస్‌ను నిలదీసారు. ఇదే సందర్భంలో రిజర్వేషన్లకు రాజ్యాంగ సవరణ అవసరం కనుక అసెంబ్లీలో తీర్మానం చేసినా లాభం లేదన్నారు. అందుకే పార్టీ పరంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పక్షాన బీసీలకు 42శాతం సీట్లు ఇస్తాం అని ప్రకటించారు. అన్ని పార్టీలు దీనికి కట్టుబడి ఉంటాయా అని ప్రశ్నించారు. రాజకీయాల్లో బీసీలకు మేం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం. ఈ మేరకు పీసీసీ అధ్యక్షుడి నుంచి మాట తీసుకున్నా. అన్ని పార్టీలు బీసీలకు 42శాతం సీట్లు ఇవ్వాలి. కులగణన సర్వే డేటాను సంక్షేమ పథకాల విధానాల తయారీకి వాడతాం. 1931 నుంచి ప్రతి పదేళ్లకు ఓసారి జనగణన చేపట్టారు. 2014లో నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత ఇప్పటివరకు జనగణన జరగలేదు. 2021 నుంచి ఇప్పటి వరకు సర్వే చేయకుండా వదిలేశారు. దీనిపై బిజెపి నేతలు ప్రధాని మోడీపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదన్నారు. బలహీనవర్గాలకు వారి హక్కులు ఇవ్వడం భాజపాకు ఇష్టం లేదు. ప్రధాని మోదీ .. బలహీనవర్గాలకు ఏదైనా సాయం చేయాలనుకుంటే 2021లో లెక్కించాల్సిన జనాభాను ఇంతవరకు ఎందుకు చేయలేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కులగణన సర్వే నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నివేదికలోని అంశాలను సీఎం వివరించారు. 'రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కులగణన సర్వే చేయాలని ఫిబ్రవరి 2024లో నిర్ణయం తీసుకున్నాం. కర్ణాటక, బిహార్ సహా వివిధ రాష్ట్రాల్లో జరిగిన సర్వేలను క్షుణ్ణంగా అధ్యయనం చేశాం. సర్వే నిర్వహించే విధానాలపై వివిధ సంఘాలు, మేధావుల అభిప్రాయాలు తీసుకున్నాం. దాదాపు 50 రోజుల పాటు సర్వే జరిగింది. గ్రామాల్లో 66.39 లక్షల కుటుంబాలు, పట్టణాల్లో 45.15 లక్షల కుటుంబాల్లో సర్వే నిర్వహించాం. రాష్ట్రంలో మొత్తంగా 1.12 కోట్ల కుటుంబాల వివరాలు సర్వే చేశాం. సర్వే ప్రకారం ఎస్సీలు 61,84,319 (17.43 శాతం), బీసీలు (ముస్లిం మైనారిటీ మినహా) 1,64,09,179 (46.25 శాతం), ఎస్టీలు 37,05,929 (10.45 శాతం), ముస్లిం మైనారిటీలు 44,57,012 (12.56 శాతం) మంది ఉన్నారు. ఈ నివేదికను సంక్షేమ విధానాల తయారీకి వినియోగిస్తాం.జనగణన కంటే పకడ్బందీగా కులగణన చేశాం. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికీ స్టిక్కర్ అంటించాం. ఒక ఎన్యుమరేటర్ రోజుకు 10 ఇళ్లకంటే ఎక్కువ ఇళ్లలో సర్వే చేయలేదు. 8 పేజీలతో ఉన్న ప్రశ్నపత్రంలో సమగ్ర వివరాలు నమోదు చేశాం. 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజుల పాటు పనిచేసి డేటా క్రోడీకరించారు. మొత్తంగా రూ. 125 కోట్లు ఖర్చు చేసి సర్వే ద్వారా సమగ్ర వివరాలు సేకరించాం. మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సర్వే చేయించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సర్వే ఆధారంగా ఆయా కులాల వారికి న్యాయం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సర్వే దేశానికే దిక్సూచిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. 'భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలకు ఈ సర్వే రోడ్‌మ్యాప్‌లా పనిచేస్తుంది. భావితరాలకు న్యాయం చేయడానికి సమగ్రంగా వివరాలు సేకరించాం. బలహీనవర్గాలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉంది. బీసీలకు న్యాయం చేసేందుకు చేపట్టాల్సిన పథకాలపై విపక్షాలు సూచనలు చేయాలి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. అంతకుముందు సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ హాల్లో సుమారు 2 గంటలపాటు క్యాబినెట్ భేటీ కొనసాగింది. ఈ నివేదికలను మధ్యాహ్నం 2 గంటలకు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. క్యాబినెట్ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 'దేశంలో మొదటిసారి కులగణన చేసి చరిత్ర సృష్టించాం. పకడ్బందీగా సర్వేచేసి సమాచారం సేకరించాం. కులగణన, ఎస్సీ వర్గీకరణకు రోడ్ మ్యాప్ తెలంగాణ నుంచి ఇస్తున్నాం. కులగణన విషయంలో ప్రధానిపైనా ఒత్తిడి పెరుగుతుంది. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతో పాటు మంత్రివర్గ ఉప సంఘం, ఏకసభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం ముందుకెళ్తాం. ప్రతిపక్ష నేత సభకు రావాలి కదా! ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత, చిత్తశుద్ధి లేదని వ్యాఖ్యానించారు.

### ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కోర్టు తీర్పు అమలు కోసం ఏకసభ్య కమిషన్ వేశామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. వర్గీకరణ చేయాలని ఏకసభ్య కమిషన్ సిఫారసు చేసింది. కమిషన్ పలు జిల్లాల్లో పర్యటించి సమగ్ర నివేదిక రూపొందించింది. నేరుగా ప్రజలను కలుసుకుని విజ్ఞప్తులు సేకరించింది. మరికొందరు కమిషన్‌కు ఆన్‌లైన్ ద్వారా విజ్ఞప్తులు అందించారు. 82 రోజుల్లో కమిషన్ తన నివేదికను అందించింది. 15 శాతం ఎస్సీ రిజర్వేషన్లను 3 గ్రూపులకు పంచుతూ కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీల్లో మొత్తం 59 ఉప కులాలను గ్రూప్-1, 2, 3గా వర్గీకరించాలని కమిషన్ సిఫారసు చేసింది.గ్రూప్-1లోని 15 ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్ (జనాభా 3.288 శాతం), గ్రూప్-2లోని 18 ఎస్సీ ఉపకులాలకు 9శాతం రిజర్వేషన్ (జనాభా 62.74 శాతం), గ్రూప్-3లోని 26 ఉప కులాలకు 5శాతం రిజర్వేషన్ (జనాభా 33.963శాతం) కల్పించాలని వర్గీకరణ కమిషన్ తన నివేదికలో పేర్కొంది. ఎస్సీ కులాల గ్రూప్‌లకు రోస్టర్ పాయింట్లు, క్రిమీలేయర్ విధానాన్ని కూడా అమలు చేయాలని కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీ వర్గీకరణ, కులగణన.. నా రాజకీయ జీవితంలో అత్యంత సంతృప్తినిచ్చిన అంశాలు. నా రాజకీయ జీవితంలో ప్రత్యేకంగా గుర్తుండి పోతుందని సిఎం రేవంత్ అన్నారు. ఎందరో ముఖ్యమంత్రులకు రాని అవకాశం నాకు వచ్చింది. చాలా రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఓటు బ్యాంకుగా చూశాయి తప్ప.. ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే ప్రయత్నం చేయలేదు. అందుకే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడం ద్వారా సమాజంలో తరతరాలుగా నిర్లక్ష్యానికి, దోపిడీకి గురైన వారికి న్యాయం చేయాలని సంకల్పించాం. వర్గీకరణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరుతున్నా అని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. 30, 40 ఏళ్ల నాటి ఆకాంక్ష నేడు సాకారం అవుతోందని మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. ఎస్సీ వర్గీకరణ వల్ల కొందరిలో భయం, అభద్రతాభావం కలుగుతోంది. వర్గీకరణ వల్ల ఎవరి ప్రయోజనాలకు విఘాతం కలగదు. అంటరానితనం అనేది ప్రపంచం అంతటా ఉంది. ఎంత చదువుకున్నా.. ఎంత ఎదిగినా.. ఎక్కడో ఒకచోట వివక్ష ఎదుర్కోవాల్సి వస్తుంది. గాంధీజీ, అంబేద్కర్ వంటి మహనీయులకు కూడా వివక్ష తప్పలేదు. సామాజిక న్యాయం ఎక్కువగా కల్పించింది కాంగ్రెస్ పార్టీయే. 50 ఏళ్ల క్రితమే దళితనేత దామోదరం సంజీవయ్యను ఉమ్మడి రాష్ట్రానికి సీఎంను చేసింది కాంగ్రెస్ పార్టీ. జగ్జీవన్‌రామ్, దామోదరం సంజీవయ్య వంటి వారికి ఉన్నత పదవులు ఇచ్చింది. సామాజిక ఫలాలు అందరికీ అందాలనేది కాంగ్రెస్ పార్టీ తపన. ఎస్సీ వర్గీకరణ నిర్ణయం రాజకీయ కారణాలతో తీసుకోలేదు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి తీసుకున్న నిర్ణయం ఇది. ప్రభుత్వానికి సంబంధం లేకుడా కమిషన్ అధ్యయనం చేసి నివేదిక ఇచ్చింది. ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఉంటుందని ఏఐసీసీ ఎప్పుడో చెప్పిందని పేర్కొన్నారు. 30 ఏండ్ల ఉద్యమానికి ఈ రోజు పరిష్కారం దొరికిందని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఎస్సీ వర్గీకరణ రిపోర్ట్ పై అసెంబ్లీలో తీర్మానం సందర్భంగా మాట్లాడిన ఆయన.. వర్గీకరణ ఏ వర్గానికి వ్యతిరేకం కాదన్నారు. సామాజిక న్యాయం అంబేద్కర్ కల అని చెప్పారు. ఇది మా ఏండ్ల నాటి కల అని అన్నారు. దేశంలో ఎస్సీలను ఏనాడు మనుషులుగా చూడలేదన్నారు. ఓ దళితున్ని పార్టీ అధ్యక్షుడిగా చేసింది కాంగ్రెస్ పార్టీనే అని కొనియాడారు.

### కులగణన సర్వేకు అసెంబ్లీ ఆమోదం

తెలంగాణలో సామాజిక,ఆర్థిక కులగణన సర్వేకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేసింది. రేవంత్ తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం తెలిపింది. కులగణనపై తీర్మానం సందర్భంగా అసెంబ్లీలో బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ ధీటుగా కౌంటర్ ఇచ్చాయి. సీఎం రేవంత్ రెడ్డి వర్సెస్ మాజీ మంత్రి కేటీఆర్ మధ్య మాటల యుద్ధం జరిగింది. కులగణన లెక్కల్లో బీసీల సంఖ్యను తక్కువ చేసి చూపించారని కేటీఆర్ అన్నారు. 2014లో సమగ్ర సర్వే వివరాలు వెబ్ సైట్లో పెట్టామని చెప్పారు . వెబ్ సైట్లో ఉన్న రిపోర్ట్.. ఆరోజు చేసిన సమగ్ర కుటుంబ సర్వేనే అని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల సంఖ్య 51 శాతం. ముస్లీం బీసీలు 10 శాతం కలిపితే ఆనాటి మొత్తం బీసీలు 61 శాతం. 5 శాతం బీసీలను తగ్గించారు. మీ ప్రభుత్వం మీద నమ్మకం లేదు. ప్రత్యేక మైన బిల్లు తీసుకొస్తారని మేము ఆశించాం. కుటుంబ సర్వేచేసినప్పుడు రేవంత్ పాల్గొన్నారా?. 56 శాత ఉన్న బీసీలకు సబ్ ప్లాన్ తెస్తారని ఆశించాం అని కేటీఆర్ అన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలకు సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. సమగ్ర కుటుంబ సర్వేను లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ కోసం చేశారని ఫైర్ అయ్యారు. ఆనాడు సర్వేను ఊరు పేరు తెలియన వాళ్లతో చేయించారు. సర్వే రిపోర్ట్ పై ఎందుకు ఆనాడు కేబినెట్ లో చర్చించలేదు.. అసెంబ్లీలో పెట్టలేదు. అర్థం పర్థం లేని మాటలతో ప్రయోజనం లేదు. కులగణన సర్వేలో పాల్గొనలేని కేటీఆర్ కు మాట్లాడే హక్కు లేదు. వాళ్లకు మైక్ ఇవ్వొద్దు..సభలో మాట్లాడే అర్హత లేదు. వీళ్లు చూపిస్తున్న రిపోర్ట్ ప్రభుత్వ వెబ్ సైట్ లో లేదు. ఆనాడు సర్వే చేసిన ఎనామ్యలేటర్లు ఎవరు?. ఒక్కరోజులోనే రాష్ట్ర మొత్తాన్ని లెక్కించారా?. సమగ్ర సర్వేను వాళ్ల రాజకీయం కోసం వాడుకుంటున్నారు. లేని పోని విమర్శలతో ఉపయోగం లేదని రేవంత్ రెడ్డి ఘాటుగా సమాధానం ఇచ్చారు.

# వికసిత భారత్ తమ ధృడసంకల్పం

ముగిసిపోయింది. 20వ శతాబ్దంలో స్వాతంత్య్రం తరువాత, 21వ శతాబ్దంలో 25 ఏళ్లలో ఏం జరిగిందనేది కాలమే చెబుతుంది. రాష్ట్రపతి ప్రసంగాన్ని జాగ్రత్తగా గమనిస్తే, రాబోయే 25 ఏళ్లలో, వికసిత్ భారత్ దిశగా ప్రజల్లో విశ్వాసం పాదుకొలపే దిశగా పనిచేయనున్నాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని రాష్ట్రపతి ప్రసంగం ప్రతిబింబించింది. సరికొత్త ధీమాను కల్పిస్తూ, సామాన్య ప్రజానీకానికి స్ఫూర్తిగా నిలిచిందని మోదీ అన్నారు. 'గరీబీ హటోవా' నినాదంపై మాట్లాడుతూ. ప్రభుత్వం తప్పుడు హామీలు ఇవ్వదని, ప్రజలకు నిజమైన అభివృద్ధిని అందిస్తుందని ప్రధాని అన్నారు. ఇంతవరకూ పేదలుకు 4 లక్షల గృహాలు ఇచ్చామని, గతంలో మహిళలు బహిర్భూమి సిస్టమ్ లేక అవస్థలు పడవారని, ఎవరైతే అన్ని సౌకర్యాలు ఉన్నారో వారికి ఇలాంటి అవసరాలు అర్థం కావని పరోక్షంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చురకలు వేశారు. పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించామని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా 2కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. అంకితభావంతో పథకాలు అమలు చేసినప్పుడే ఇలాంటి మార్పు సంభవమని అన్నారు. పేదల గురించి ఉత్తుత్తి హామీలు తాము ఇవ్వమని, అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పారు. పేదలు, సామాన్య ప్రజలు, మధ్యతరగతి సవాళ్లను అవగాహన చేసుకుని, వాటిని అధిగమించేలా చేసేందుకు కట్టుబడి ఉంటామని చెప్పారు. 'ప్రజల సొమ్ము ప్రజల చేతికే' అనేది మా నినాదం. డిజిటల్ సాంకేతికత ద్వారా పారదర్శకత పెంచాం. పది కోట్ల నకిలీ ఖాతాలను గుర్తించి తొలగించాం. ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశాం. గతంలో తరచూ రూ.లక్షల కోట్ల అవినీతిపై రోజూ వార్తలు వచ్చేవి. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలే లేవు. మా హయాంలో మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించాం. కేంద్రంలో పదేళ్లుగా అవినీతి లేకపోవడంతో జనం లాభపడ్డారు. ఆయుష్మాన్ భారత్, జన్ ఔషధి కేంద్రాల ఏర్పాటుతో రోగులకు ఎంతో మేలు జరిగిందన్నారు. మా హయాంలో ప్రతి రూపాయిని ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. ప్రజల డబ్బును మేం అద్దాల మేడలు నిర్మించడానికి ఉపయోగించలేదు.. దేశాభివృద్ధికి వినియోగించాం. ప్రపంచ గేమింగ్ రాజధానిగా భారత్ తయారవుతోంది. మే అధికారంలోకి రాకముందు ఎల్‌ఈడీ బల్బు ధర రూ.400 ఉండేది. మా ప్రభుత్వం రాగానే ఎల్‌ఈడీ బల్బును రూ.40కే పంపిణీ చేశాం. దీని ద్వారా దేశ ప్రజలకు రూ.20వేల కోట్లు ఆదా అయింది. మా పాలన బాగుండటం వల్లే మళ్లీ గెలుస్తున్నాం. హరియాణాలో మూడోసారి అధికారంలోకి వచ్చాం. మహారాష్ట్రలోనూ తిరిగి అధికారంలోకి వచ్చాం'అని ప్రధాని వివరించారు. అలాగే ప్రధాని తన ప్రసంగంలో రాహుల్ గాంధీ, కేజీవ్రాల్‌పై పరోక్ష విమర్శలు గుప్పించారు. రాష్ట్రపతి ప్రసంగం బోరింగ్‌గా ఉందంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పరోక్షను ప్రస్తావిస్తూ, పేదల గుడిసెల్లో ఫోటో సెషన్లతో సరదాగా గడిపేవారికి పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతూ చేసే ప్రసంగాలు బోర్‌గానే ఉంటాయని అన్నారు. కొందరు నాయకులు విలాసవంతమైన షవర్లు కోరుకుంటారని, తమ ప్రభుత్వం మాత్రం ప్రతి ఇంటికి నీళ్లు ఇవ్వడంపై దృష్టిసారిస్తుందని కేజీవ్రాల్ విలాసవంతమైన శీష్ మహల్ పై పరోక్ష విమర్శలు గుప్పించారు. ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామలకు 16 పైసలే చేరుతోందని గతంలో ఒక ప్రధాని వాపోయారని, ఢిల్లీ నుంచి గల్లీ వరకూ అప్పట్లో అదే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు. అయితే ఇప్పుడు ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామానికి రూపాయి అందుతోందని, నగదు బదిలీతో నేరుగా ప్రజలకే సొమ్ము అందుతోందని వివరించారు. ప్రధాని ప్రసంగిస్తున్నంత సేపు అధికారపక్షం సభ్యులు చప్పట్లతో అభినందించారు.

## ఎపిలో కులగణన సర్వే చేపట్టండి

దత్తపుత్రుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్.. ఆ సర్వే వివరాలు తొక్కిపెట్టారని వైఎస్ షర్మిల వ్యంగ్యంగా అన్నారు. ఆ వివరాలు బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారంటూ మాజీ సీఎం వైఎస్ జగన్‌పై మండిపడ్డారు. బీజేపీ డైరెక్షన్‌లోనే సర్వే రిపోర్టు బయటకు పొక్కకుండా కుట్ర చేశారంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. ఇక ఓ వైపు దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తుంటే.. రిజర్వేషన్ల రద్దుకు కుట్ర అంటూ బీజేపీ తప్పు దారి పట్టించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఉచ్చులో మీరు పడవద్దంటూ సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా వైఎస్ షర్మిల సూచించారు. వెంటనే ఏపీలో సైతం కులగణన సర్వే చేపట్టాలని.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి సూచించారు. మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన దేశానికే ఆదర్శమని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల అభివర్ణించారు. ఇదో చారిత్రాత్మక ఘట్టమన్నారు. ఈ సర్వే యావత్ భారతావనికి దిక్సూచి అని తెలిపారు. దేశ భవిష్యత్ కోసం రాహుల్ గాంధీ దూరదృష్టికి ఇదొక నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు, 17 శాతం ఎస్సీలు, 10 శాతం ఎస్టీలు ఉన్నారని.. అంటే దాదాపు 90 శాతం వెనుకబడిన, బలహీన వర్గాల ప్రజలే ఉండటం విస్మయపరిచిన అంశమని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైతం ఇదే పరిస్థితి ఉంటుందని తాము నమ్ముతున్నామని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల పేర్కొన్నారు.

## దేశంలో మరిన్ని సివిల్ ఏవియేషన్ కాలేజీలు రావాలి

విజయపురకు విమానాలు ఎప్పుడు ప్రారంభం కానున్నాయి. నేను ఎప్పుడు అడిగినా త్వరలోనే తెలుస్తుందని చెబుతున్నారు. ఈసారి అలా కాదు. కచ్చితంగా దీనిపై మాకు సమాధానం కావాలి. 54 సివిల్ ఏవియేషన్ కాలేజీలు ఉన్నాయి. 140 కోట్ల భారతీయులకు ఇది చాలా తక్కువ అని నా అభిప్రాయం. దేశ వ్యాప్తంగా ఎన్నో ప్రాంతాల్లో సివిల్ ఏవియేషన్ కాలేజీలు, కేంద్రాలు లేవు. దీనిపై కేంద్రం ఫోకస్ చేయాలి. ఇది మా రిక్వెస్ట్' అని సుధామూర్తి రాజ్యసభలో ప్రశ్న లేవనెత్తారు. సుధామూర్తి అడిగిన ప్రశ్నకు పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించి ఇచ్చిన సమాధానం అందర్నీ ఆకట్టుకుంటోంది. రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ఇది తిరుపతికి సంబంధించిన విషయం. అయితే సుధామూర్తిగారు విజయపుర పేరును ఇక్కడ ప్రస్తావించారు. విజయపురకు త్వరలోనే విమానాలు వస్తాయి. ఇదే ఏడాది అది అమలు చేస్తాం. కావాలంటే లిఖిత పూర్వకంగా మీకు సమాధానం ఇస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి దీనిని సాధ్యం చేస్తాం.

## నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

బుధవారం ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఢిల్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లు బుధవారం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లు రేపు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ ఫిబ్రవరి 10 తో ముగియనుంది. ఢిల్లీలోని 70 నియోజకవర్గాల్లో 58 జనరల్ సీట్లు కాగా.. మరో 12 ఎస్సీ రిజర్వ్‌డ్ సీట్లు. మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లలో 83.49 లక్షల మంది పురుష ఓటర్లు కాగా.. 71.74 లక్షల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. వారిలో 20 నుంచి 29 ఏళ్ల వయస్సు గల యువ ఓటర్ల సంఖ్య 25.89 లక్షలుగా ఉంది. 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల తొలిసారి ఓటేసే వారి సంఖ్య 2.08 లక్షలు. ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక అవసరాలు ఉన్న వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు ప్రకటించారు.

# బీఆర్ఎస్ పార్టీ విప్ లు గా వివేకానంద, సత్యవతి రాథోడ్ లు

- బీఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటన
- స్పీకర్ కు తెలిపిన బీఆర్ ఎస్ పార్టీ నేతలు



(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 4:**
రాష్ట్ర శాసన సభ, శాసనమండలి లో బీఆర్ ఎస్ పార్టీ తరపున విప్ లను నియమిస్తూ బీఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు, కాగా పార్టీ రాష్ట్ర శాసన సభలో బీఆర్ ఎస్ పార్టీ విప్ గా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కె పి వివేకానంద ను నియమిస్తూ కేసీఆర్ ప్రకటన చేశారు,అలాగే అ పార్టీ మండలి లో విప్ గా ఎంఎల్ సి సత్య వతి రాథోడ్ ను నియమించారు, ఈ మేరకు బీఆర్ ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అధికారికంగా నిర్ణయం తీసుకున్న విషయంను పార్టీ వర్గాలు స్పీకర్ కు తెలియజేశారు, ఈ విప్ ల ఎంపిక పట్ల బీఆర్ ఎస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# రాహుల్ గాంధీ సంకల్పంతో కుల గణన

## - మంత్రి సీతక్క

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 4:**



ఆనాడు రాజ్యాంగనిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కలలు కన్నా సమసమాజ స్థాపనకు నేడు మా పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ సంకల్పంతో కుల గణన అనే నినాదం తో ముందుకు సాగుతున్నామని రాష్ట్ర మంత్రి సీతక్క తెలిపారు, ఆమె సచివాలయం లో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కులగణన లో దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు,"మేమెంతో మాకు అంతా" జనాభా ప్రాతిపాదిక ప్రకారం సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ ఫలాలు సమానంగా పొందే అవకాశం ఉందన్నారు, రాష్ట్ర ముఖ్య మంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వం లో నేడు అధికారికంగా అసెంబ్లీ సాక్షిగా ప్రజల ముందుకు. రాజ్యాంగ బద్ధంగా అన్ని వర్గాలకు సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ సమానత్వం పొందగలిగిన రోజున అసలైన అభివృద్ధి జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో అన్ని వర్గాల, అన్ని రంగాలల్లో అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# విదేశీ పెట్టుబడుల పరిమితిని పెంచడం ప్రజావ్యతిరేకమే!

- మంచిర్యాలలో ఎల్ఐసి ఉద్యోగుల నిరసన ప్రదర్శన.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04:**
బీమా రంగంలో విదేశీ పెట్టుబడుల పరిమితిని వంద శాతానికి పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకోవాలని జీవిత బీమా సంస్థ మంచిర్యాల శాఖ ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు మంచిర్యాల ఎల్ఐసి ఆఫీసు ముందు మంగళవారం రోజున నిరసన ప్రదర్శన చేపట్టారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న బీమా రంగంలో విదేశీ కంపెనీలకు ఆధిపత్యం కల్పించడానికి తాము వ్యతిరేకిస్తున్నామని వారు పేర్కొన్నారు. రాజ్యాంగంలో ప్రవచించిన సంక్షేమ రాజ్య భావనకు విరుద్ధంగా.. ప్రజాసంక్షేమ కార్యక్రమాలకి నిధులనందజేస్తున్న ఎల్ఐసీకి పోటీగా విదేశీ కంపెనీలను నిలపడం దేశప్రయోజనాలకు భంగకరమని వారు విమర్శించారు. దేశమంటే మట్టి కాదోయ్ అంటూ బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్న నిర్మలా సీతారామన్ గారు.. విదేశీ కంపెనీలకు అనుకూలంగా ప్రవర్తించడం అక్షేపనీయమని వారు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఐక్యపోరాటాలకు ఉద్యోగులు సిద్ధమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీమా ఉద్యోగుల సంఘం నాయకులు ఆర్. రాజేశం, ఎ. తిరుపతిరెడ్డి, ఎం. రామదాసు, రమేష్ బాబు, శ్రీనివాస్, హిమశ్రీ, సోనీ, చరణ్ కుమార్, సమత్ కుమార్, ఏజెంట్ల సంఘం నాయకులు పి రాజబాబు రెడ్డి, మహేష్, తిరుపతి, కుమారస్వామి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మూడు శాసనసభా కమిటీలకు ఛైర్మన్ల నియామకం

- ఉత్తర్వులు జారీచేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**అమరావతి,ఫిబ్రవరి4( వెలుతురు):**
ఏపీ శాసన వ్యవస్థలో ఫైనాన్షియల్ కమిటీలను నియమిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ, అంచనాల కమిటీల ఛైర్మన్‌లను అధికారికంగా ప్రకటిస్తూ నోటిఫికేషన్ ఇచ్చారు. ప్రజాపద్దుల సంఘం ఛైర్మన్‌గా పులవర్తి రామాంజనేయులు, పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్ కమిటీ ఛైర్మన్‌గా కూన రవికుమార్, అంచనాల కమిటీ ఛైర్మన్‌గా వేగుళ్ల జోగేశ్వరరావు నియామకాన్ని ఆమోదిస్తున్నట్టు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. మూడు ÷నాన్షియల్ కమిటీలకు ఛైర్మన్‌లను నియమిస్తూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నోటిఫికేషన్ జారీ చేశారు. ÷నాన్షియల్ కమిటీల నియామకం పూర్తైనట్టు స్పీకర్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

# సమగ్ర ఇంటింటి కుల గణన సర్వే కు అందరు మద్దతు ఇవ్వాలి

- శాసన సభలోమంత్రి పొన్నం ప్రభాకర్

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 4:**
ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన నివేదిక సమగ్ర ఇంటింటి కుల సర్వే ఎన్నో ఒడిదుకులు ఎదురుకుంటూ ఈ కార్యక్రమం కొనసాగిందని మంత్రి ప్రభాకర్ తెలిపారు,1931 కి స్వాతంత్ర్యం కి ముందు కుల సర్వే జరిగింది.స్వాతంత్ర్యం తరువాత మళ్ళీ కుల సర్వే జరగలేదన్నారు, బలహీన వర్గాలకు మేమెంతో మాకంత ఉండాలని సమాచారం కులాల లెక్కలు లేక దాని ప్రకారమే ప్రభుత్వ పథకాల వచ్చేవని భారత్ జోడో యాత్ర లో మా నాయకుడు రాహుల్ గాంధీ దేశం మొత్తం తిరిగినప్పుడు చాలా వర్గాలకు ప్రాతినిధ్యం లేదు వారికి అవకాశాలు రావాలంటే ఎవరేంతో వారికి తెలవల్సిందే అని ఎన్నికల్లో చెప్పడం జరిగిందన్నారు,టిపీసీసీ పక్షాన మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు కామారెడ్డి డిక్లరేషన్ బీసీ డిక్లరేషన్ కి చైర్మన్ గా ఉన్నానుబలహీన వర్గాలపై స్పష్టంగా మా విధానం చెప్పడం జరిగింది,ఇచ్చిన మాటకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం తెలిపారు,ఫిబ్రవరి 4 క్యాబినెట్ సమావేశం జరిగింది ,16 న శాసన సభలో తీర్మానం చేసుకున్నాం,పార్లమెంట్ ఎన్నికల తర్వాత చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో ప్లానింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ సర్వే జరిగిందని మంత్రి వివరించారు,లక్ష మంది ప్రభుత్వం ఉద్యోగులతో ఈ సర్వే చేసి సమాచారాన్ని సెకరించాం.1931 నుండి సమాచారం లేదు. బలహీన వర్గాలకు సంబంధించి మీరు ఇంకా న్యాయం చేయాలనుకుంటే సలహాలు సూచనలు చెప్పండి.బలహీన వర్గాల శాఖ మంత్రిగా వాటన్నిటిని బలహీన వర్గాల అభివృద్ధికితీసుకుపోతామని మంత్రి అన్నారు ,ప్రతిదీ రాజకీయం చేసినట్టు.బలహీన వర్గాల ఆకాంక్షలను రాజకీయం చేయకండి అని మంత్రి అన్నారు,తెలంగాణ అన్ని జిల్లాలో స్వేచ్ఛగా తమ ఆకాంక్ష ముందుకు తీసుకుపోవాలన్నారు, ఈ సమాచారాన్ని తీసుకొని భవిషత్ లో ఆయా వర్గాలకు న్యాయం చేయడానికి ఉపయోగపడతుంది బలహీన వర్గాల అభివృద్ధికి ఈ రోజు నుండి శకం ప్రారంభమైందని మంత్రి ప్రభాకర్ తెలిపారు,తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న సమాచార సేకరణ దేశానికి రోల్ మోడల్. తెలంగాణ దేశానికి దిక్సూచి నిన్న




రాహుల్ గాంధీ పార్లమెంటు లో తెలంగాణ ప్రభుత్వం చేసిన సమగ్ర కుల సర్వే ప్రజా ప్రతినిధులకు గౌరవం వచ్చిందన్నారు,నివేదిక వచ్చిన తరువాత ముందుకు పోవడానికి రోడ్ మ్యాప్ తీసుకుపోవడానికి సభలో చర్చించుకొని భవిషత్ లో అందరికి మార్గదర్శకత్వం దొరుకుతుంది. తెలంగాణ వ్యాప్తంగా ఎదురు చూస్తున్న బలహీన వర్గాలకు ఒక అవకాశం దొరుకుతుంది,1986 లో మురళీధర్ రావు కమిషన్ వచ్చినప్పుడు విద్యార్థి నాయకుడిగా, మాజీమంత్రి గంగుల కమలాకర్ ,కేంద్ర మంత్రి బండి సంజయ్ కమిషన్ ఉద్యమంలో పాల్గొని నినదించినం అని మంత్రి తెలిపారు,బావి తరాలకు న్యాయం జరగడానికి బలహీన వర్గాలకు న్యాయం జరగడానికి మా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం జీవితంలో నాకు గొప్ప కార్యక్రమం,మా నాయకుడు రాహుల్ గాంధీ , ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి కమిటీ చైర్మన్ గా మార్గదర్శకత్వం చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి ,సహచర మంత్రులు రాజకీయ పార్టీల నాయకులకు బలహీన వర్గాల శాఖ మంత్రిగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లుగా పొన్నం ప్రభాకర్ తెలిపారు,ఇప్పటి వరకు లెక్కలే లేవు.లెక్కలు తక్కువ ఎలా వస్తాయి.ఇప్పుడు జరిగిన లెక్కల్ కొలమానం భవిష్యత్ లో మరోసారి సర్వే జరిగినప్పుడు మార్పు కనిపిస్తుందన్నారు,ప్రతి ఇంటికి వెళ్లి సహకరించిన సహకరించకపోయిన వారు ఇంటికి వెళ్లి స్వచ్ఛందంగా సమాచారాన్ని సేకరించాం. నివేదిక సబ్ కమిటీకి సమర్పించారు ,సబ్ కమిటీ లో చర్చించి కేబినెట్ లో పెట్టింది.బలహీన వర్గాలకు న్యాయం జరగడానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి తో పనిచేస్తుందని మంత్రి ప్రభాకర్ అన్నారు,2011 జనాభా లెక్కల్లో ఆనాడు తెలంగాణ లో 3 కోట్ల 50 లక్షలు ఉండేది.ఇప్పుడు 3 కోట్ల 70 లక్షల మంది ఉన్నారు.కేంద్రం నుండి జనాభా ప్రాతిపదికన దక్షిణ ,ఉత్తర భారతదేశానికి నిధులు జనాభా ప్రాతిపదికన ఇస్తున్నారు. దక్షిణ భారతదేశంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు పాటించడం జనాభా తగ్గింది 160 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి లక్ష మంది ఉద్యుగులతో ఈ ప్రక్రియ చేపట్టిందన్నారు,సలహాలు సూచనలు ఇవ్వండి.సున్నితమైన అంశం.చాలా కాలంగా ఎంతో మంది మేదావులు, సంఘాలు , ఉద్యమకారులు ఈ సర్వే కోసం ఉద్యమిస్తే రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా ఎవరెంతో వారంతా తెలవాల్సిందే అని ఈ సర్వే జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు,బలహీన వర్గాలకు న్యాయం జరగాలి.రోడ్డు మ్యాప్ రావాలి.వారికి అందే కార్యక్రమాలపై ఆలోచన చేయాలన్నారు,బలహీన వర్గాలకు న్యాయజరుగుతున్నప్పుడు దానికి మించిన సంతోషం లేదన్నారు అందరూ కార్యక్రమాన్ని పార్టీలకు అతీతంగా బలహీన వర్గాల బిడ్డలు స్వాగతిస్తూ సలహాలు సూచనలు ఇవ్వండి.బలహీన వర్గాలకు న్యాయం జరగలేనే దానికన్నా మించిన సంతోషం ఇంకోటి ఉండదని ప్రభాకర్ తెలిపారు, బలహీన వర్గాల మార్పుకు శ్రీకారం చుడుతున్న రోజు ,10సంవత్సరాలుగా కావాలనే ఉద్యమకారులు స్వాగతించాలన్నారు,గొప్ప చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న బలహీన వర్గాల బిడ్డగా ,సబ్ కమిటీ సభ్యుడిగా , డిక్లరేషన్ చైర్మన్ గా, బలహీన వర్గాల మంత్రిగా కుల సర్వే తీర్మానం ప్రవేశ పెట్టే అదృష్టం కలిగిందని మంత్రి ప్రభాకర్ తెలిపారు,మన వర్గాలకు అన్నిటికీ న్యాయం జరిగే కార్యక్రమం.అంద రు సలహాలు సూచనలు ఇవ్వండి అని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు,

## ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాల్లో తప్పుడు సమాచారాన్ని ఇవ్వడంపై పోరాడటానికి కృత్రిమ మేధ (ఏఐ) సాయంతో పరిష్కారాల్ని ఆవిష్కరించనున్న వేవ్స్ 2025




**వెలుతురు 04 ఫిబ్రవరి 2025**
**పిఐబీ హైదరాబాద్:**
ఇండియా సెల్యులర్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసీఈఏ) సహకారంతో సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ 'ట్రూత్‌టెల్ హ్యాకథాన్ చాలెంజ్'ను నిర్వహించనున్నట్లు ప్రకటించింది. వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (డబ్ల్యూఏవీఈఎస్.. 'వేవ్స్') 2025లోని క్రియేట్ ఇన్ ఇండియా చాలెంజ్ (సీఐసీ)కి చెందిన ఒకటో సీజనులో ఈ హ్యాకథాన్ ఓ భాగంగా ఉంది. ఈ చాలెంజ్.. ప్రత్యక్ష ప్రసారంలో తప్పుడు సమాచారాన్ని ఇస్తున్న ధోరణులను పరిష్కరించడానికి కృత్రిమ మేధ (ఆర్టిఫిశల్ ఇంటెలిజెన్స్- ఏఐ) చోదక శక్తిగా నిలిచే పరిష్కారాలను అభివృద్ధిపరచాలన్న ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఒక ప్రధాన కార్యక్రమం. నకిలీ సమాచారంపై పోరు ప్రస్తుతం ప్రసార మాధ్యమాలు చాలా వేగంగా విధులను నిర్వహిస్తున్నాయి. అంతే వేగంగా తప్పుడు సమాచారం చలామణీ అవుతోంది. వాస్తవాల ప్రాతిపదికన తప్పుడు సమాచారాన్ని గమనించే సవాలు ప్రసార సంస్థలకు, జర్నలిస్టులతోపాటు ప్రేక్షకులకు కూడా క్లిష్టంగా ఉంటోంది. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి లోకి తెస్తున్న వర్గాల ఆచూకీని కనిపెట్టి, నిజాన్ని నిగ్గుతేల్చేందుకు కృత్రిమ మేధను ఉపయోగించుకొంటూ కొన్ని సాధనాలను రూపొందించాల్సిందిగా డెవలపర్లను, డేటా సైంటిస్టులను, మీడియాలోని వృత్తినిపుణులను ఈ హ్యాకథాన్ కోరుతోంది. దీనికోసం రూ.10 లక్షల విలువైన బహుమతులను ఇవ్వనున్నారు. గెలిచే జట్లకు నగదు బహుమతులను ఇవ్వడం, మార్గదర్శకత్వాన్ని అందించే అవకాశాలను కల్పించడంతోపాటు ప్రాథమిక దశలో ప్రముఖ సాంకేతిక నిపుణుల వద్ద నుంచి సహాయసహకారాలను కూడా అందజేయనున్నారు. ఇప్పటి వరకు, హ్యాకథాన్ లో పాల్గొనదలచిన వారి వద్ద నుంచి చక్కని ప్రతిస్పందన వచ్చింది. ప్రపంచంలో వివిధ దేశాల నుంచి 5,600కు పైగా ఈ హ్యాకథాన్‌లో పాల్గొనేందుకు ముందుకువచ్చి రిజిస్ట్రేషన్లను పూర్తి చేయించుకొన్నారు. ఈ హ్యాకథాన్‌లో పాల్గొనదలుస్తున్న వారిలో 36 శాతం మంది మహిళలున్నారు.

## కాలేజీ ని ఇక్కడ నుంచి తరలించాలి

- నారాయణ కాలేజీ వద్ద కాలనీ వాసుల ఆందోళన- ఉద్రిక్తత
- వనస్థలి పురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 4:**
రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్, సామనగర్ లోని నారాయణ కాలేజీ హాస్టల్ విద్యార్థుల వింత చేష్టలతో కాలేజీ పరిసర ప్రాంతాల కాలనీ వాసులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని ఆరోపిస్తూ మంగళ వారం నాడు కాలనీల వాసులు. స్థానికులు కలిసి కాలేజీ ముందు ధర్నా నిర్వహించారు, అంతే కాకుండా కాలేజీ యాజమాన్యం తీరుపై ఆగ్రహం వ్యక్తంచేసి వనస్థలి పురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి నారాయణ కాలేజ్ యాజమాన్యం, విద్యార్థుల ప్రవర్తన పై పోలీసులు ఆగ్రహం వ్యక్తంచేశారు, అంతే కాకుండా కాలేజ్ లో ఉన్న విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కాలేజ్ యాజమాన్యాన్ని ఆదేశించారు, అయితే బాధ్యత లేని 'నారాయణ' కాలేజీ యాజమాన్యంపై




కేసు నమోదు చేయాలని కాలనీ వాసులు డిమాండ్ చేశారు,సామనగర్? కాలనీ బ్రాంచ్? హాస్టల్? విద్యార్థుల వికృత చేష్టల తో తమకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు, కాలనీలోని మహిళలు, యువతులకు అభ్యంతరకర సంజ్ఞలు చేస్తూ విద్యార్థుల చేష్టలు మితిమీరిపోతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు, ఇప్పటికైనా పోలీసులు స్పందించి నారాయణ కాలేజీ హాస్టల్? పై కేసు నమోదుచేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కాలేజీ ముందు కాలనీవాసుల ఆందోళన చేపట్టారు అంతే కాకుండా కాలనీ నుంచి హాస్టల్?ను వెంటనే తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు,

## ఎస్సీ వర్గీకరణ పై కోర్టు తీర్పును అమలు చేయాలి: సీఎం రేవంత్

(రాపర్తి భాస్కర్ గౌడ్)
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 4:**



ఎస్సీ కులాల ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు భారత రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పును అమలు చేసేందుకు దేశంలోనే మిగతా రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.షెడ్యూల్డ్ కులాల(ఎస్సీ)లోని 59 కులాలను I, II, III మూడు గ్రూపులుగా విభజించి, గ్రూప్ - 1 కింద 15 ఉప కులాలకు 1 శాతం, గ్రూప్ 2 కింద 18 ఉప కులాలకు 9 శాతం, గ్రూప్ - 3 కింద 26 ఉప కులాలకు 5 శాతం మేరకు రిజర్వేషన్లు కల్పించాలన్న ఏకసభ్య కమిషన్ సిఫారసులను మంత్రి మండలి ఆమోదించినట్లు శాసనసభలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రకటించారు.





***హైదరాబాద్ జిల్లా టీజీవో డైరీ 2025 నీ నిరంజన్ బిసి కమిషన్ ఛైర్మన్ మరియు బీసీ కమిషన్ మెంబర్స్ గార్లకు బహుకరించిన టీజీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ, టీజీవో హైదరాబాద్ అధ్యక్షులు ఎంబీ క్రిష్ణా యాదవ్, టీజీవో నాయకులు తదితరులు పాల్గొన్నారు.***

హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 04:

# సంపాదకీయం..

## అవినీతి వ్యతిరేక పోరాటం పేరుతో వంచించిన కేజ్రీవాల్ !

అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరి..ఆయనకు తానే ఏకలవ్య శిష్యుడిగా ప్రచారం చేసుకుని.. రాజకీయాల్లోకి వచ్చిన ఓ ఐఆర్ఎస్ అధికారి అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ పుట్టుకకు దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు ఆప్ సంచలనంగా మారింది. ఆప్ టోపీలు ధరించి హమ్ ఆమ్ ఆద్మీ హూం.. అనేవారు. అవినీతిపై పోరాటాలు చేశారు. సామాజిక సమస్యలపై నృత్య రూపకాలు ప్రదర్శిస్తూ ప్రజలను ఆకట్టుకునేవారు. సామాన్య ప్రజలకోసం ఇంతగా ఆలోచించిన పార్టీ లేదని, అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యమంత్రి అయిన కొత్తలో కేజీవ్రాల్ ప్రజా సమస్యలపై కేంద్రంపై పోరాడేందుకు నిరసన ప్రదర్శనలు నిర్వహించేవారు. దేశ వ్యాప్తంగా ఒకప్పుడు మాయావతి నేతృత్వంలోని బహుజన సమాజ్ పార్టీ సృష్టించిన సంచలనమే ఆప్ కూడా సృష్టించింది. కేజీవ్రాల్‌తో చేతులు కలిపేందుకు ఎందరో మేధావులు అనేక రాష్ట్రాల్లో ముందుకు వచ్చారు. వారిలో లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ్ వంటి వారు ఉన్నారు. అలాంటి ఆప్ పూర్తిగా కనుమరుగు అయ్యే ప్రమాదం ఏర్పడింది. ఈ క్రమంలో తాజాగా ఢిల్లీ ఎన్నికల్లో గెలిస్తేనే.. కేజ్రీవాల్‌కు రాజకీయ భవితవ్యం ఉన్నట్లు. లేకుంటే ఆయనకు రాజకీయ సమాధి తప్పదు. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు నడిచాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా..అంటే బిజెపి మాటల్లో శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను బాగా దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్... కాంగ్రెస్ పంచనే చేరారు. ఇప్పుడు ఢిల్లీలో మాత్రం ఆయనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడు తోంది. ఆయన మంత్రులు అంతా అవినీతిలో పట్టుబడ్డారు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా..అవినీతి లేనిదే ఇవి నిలవవు. లిక్కర్ కేసులో బిఆర్ఎస్ అధినేత కవిత దూరిందం టేనే అవినీతి ఉందని స్పష్టం అయ్యింది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలు మొదలు పెట్టారు. అందుకే పదేళ్లుగా ఢిల్లీ పీఠం పట్టుకుని గట్టిగా అతుక్కు పోయిన కేజ్రీవాల్‌కు ఈ ఎన్నికలు అంతు సులువు కాదు. ఆయన పక్కన ఉన్న ఎమ్మెల్యేలు అంతా పార్టీని వీడుతున్నారు. కేజ్రీవాల్నిజస్వరూప తెలిసిన వారు బయట పడుతున్నారు. అందుకే ఢిల్లీలో 2013 నుంచీ ముఖ్యమంత్రిగా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజీవ్రాల్ భవిష్యత్ ఏమిటి అన్న విషయం గతంలో ఏనాడు లేని విధంగా చర్చ జరుగుతోంది. ఎందుకంటే అవినీతి అన్న వ్యవహారం నుంచి కేజ్రీవాల్ వైదొలిగారు. బిజెపిని ఢీకొంటాడన్న భ్రమలు తొలగిపోయాయి. పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ రాజకయాంగా బీజేపీని ఒంటరిగా ఢీకొంటున్నారు. ఆ తరవాత అంతటి తెగువుతొ అరవింద్ కేజీవ్రాల్ రాజకీయంగా బిజెపికి ఎదురొడ్డి నిలిచాలిచారు.. 2019లో జరిగిన సార్వత్రక ఎన్నికల్లో ఢిల్లీలో బీజేపీ మొత్తం ఏడు లోక్‌సభ సీట్లు దక్కించుకున్నా, ఆరునెలల తర్వాత 2020లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీకి పూర్తి మెజారిటీ తెచ్చిపెట్టిందటే అది కేజ్రీవాల్ పట్ల ప్రజలకున్న విశ్వాసంగా చూడాలి. తన పథకాల్లో ప్రజల్లో ఆదరణ లభించడంతో తనకు తిరుగులేదని భావించి ఒక దశలో ప్రధానమంత్రి పదవి కోసం కూడా కలలు కన్న కేజీవ్రాల్, ఆ దిశగా రాజకీయాలు నడిపారు. అదే కేజ్రీవాల్ ఇప్పుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటున్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, అధునాతనంగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలలు, మహిళలు బస్సెక్కితే ఉచితంగా ప్రయాణించేందుకు గులాబీ రంగు టికెట్, మొహల్లా వైద్యశాలలు.. వీటన్నిటితో ఢిల్లీ ప్రజలు కేజీవ్రాల్ వైపే మొగ్గు చూపారు. ఈ క్రమంలో పథకాలతో ప్రజలను బురిడీ కొట్టించవచ్చని కేజ్రీవాల్‌కు అర్థం అయిపోయింది. అందుకే అవినీతి వ్యతిరేక ఉద్యమకాడిని వదిలేశారు. తానే అవినీతికి కేంద్రంగా మారారు. తన పార్టీవారు, మంత్రులు పలువురు ఇందులో కూరుకుపోయారు. చివరకు లిక్కర్ కేసులో కేజ్రీవాల్ జైలుకు వెళ్లి వచ్చారు. ఈ క్రమంలో 2020లో వచ్చిన ఫలితాలు ఇప్పుడు పునరావృత మవుతాయని చెప్పలేని పరిస్థితి ఢిల్లీలో నెలకొంది. 2019లో మాదిరి 2024లో కూడా బీజేపీ మరోసారి మొత్తం ఏడు లోక్‌సభ సీట్లు సాధించింది. దీన్ని బట్టి ఢిల్లీ ప్రజలు జాతీయ స్థాయిలో నరేంద్రమోదీనే ప్రధాని కావాలని ఆకాంక్షిస్తున్నారని రెండోసారి రుజువైంది. కాని అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి కేజీవ్రాల్‌ను ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని ఖచ్చితంగా చెప్పేందుకు తగిన కారణాలు కానరావడం లేదు. ఎందుకంటే అవినీతి వ్యవహారంతో కేజ్రీవాల్ ప్రతిభ మసకబారింది. ఆమ్ ఆద్మీ పార్టీ కూడా స్వయంగా తన ప్రతిష్ఠ దిగజారిపోయేలా చేసుకుంది. ఏ అవినీతి పునాదిగా ఆయన పార్టీ అవతరించిందో ఆ అవినీతే కాలనాగులా ఆయననే చుట్టుముట్టుకుంది. తనకంటూ విలాసవంతమైన భవంతిని నిర్మించుకోవడమే కాదు, ప్రభుత్వ పథకాల్లో కూడా వాటా కొట్టేయడం గురించి విజిలెన్స్ నివేదికల్లో బయటపడింది. మొహల్లా క్లినిక్‌లలో నకిలీ పేషంట్లను సృష్టించారని, జరగని వైద్య పరీక్షలను జరిగినట్లు చూపించారని, నాణ్యత లేని మందులు సరఫరా చేశారని ఈ నివేదికలు వెల్లడించాయి. ఒకప్పుడు ఎలాంటి మచ్చాలేని ఆమ్ ఆద్మీ పార్టీ అవినీతి పాఠాలు వంటబట్టించుకుంది. అణగారిన వర్గాల నుంచి అవతరించిన పార్టీలకు కూడా అవినీతి చెదలు పట్టడం రాజకీయంగా దురదృష్టం. తెలంగాణ సాధనలో కెసిఆర్ ఎంతగానో పోరాడినా అవినీతి ఇప్పుడు ఆయన పార్టీని కూడా మింగేసింది. జగన్ అవినీతి రాజకీయాలు కూడా ఎపిలో వైసిపిని ముంచాయి. అవినీతికి సంబంధించి మాట్లాడితే ప్రజలు ఛీత్కరించే పరిస్థితి వచ్చింది. దీంతో ఇప్పుడు కేజ్రీవాల్ పతనం కూడా ఆశ్చర్యానికి గురిచేయదనే చెప్పాలి.

# సుంకాలపై కొరడా ఝుళిపిస్తున్న ట్రంప్

- ట్రంప్ చర్యలతో వచ్చే నష్టమేమీ లేదు
- ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ భరోసా

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి4( వెలుతురు):**

సుంకాలపై అమెనికా అధ్యక్షుడు ట్రంప్ కొరడా ఝుళిపిస్తున్నారు. ట్రంప్ చర్యలతో వచ్చే నష్టమేమీ లేదని, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ భరోసాగా ఉన్నారు. ముందునుంచి హెచ్చరిస్తున్నట్టుగానే.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మెక్సికో, కెనడా, చైనా పైనా సుంకాల కొరడా ఝుళిపించారు. అలాగే ఇప్పటికే పలుమార్లు భారత్‌ను టారిఫ్ కింగ్ అని విమర్శించిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో భారత్ ఆందోళన చెందుతుందా..? అని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ కు ప్రశ్న ఎదురైంది. దీనికి ఆమె బదులిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. 'దీనిపై ఎలాంటి ఆందోళన చెందడం లేదు. భారత్ తయారీ కేంద్రంగా ఉండాలని మేం కోరుకుంటున్నాం. మా సేవల రంగంలో బలంగా ఉన్నాం. సాఫ్ట్‌వేర్, ఏఐ, స్టెమ్ ఆధారిత పరిశోధనల పరంగా భారత్ స్వదేశీ సామర్థ్యం కలిగిఉంది. మన బలాలేంటో మనకు తెలుసు. సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం ఉంది. భారత్‌లో అందుబాటులో లేని కొన్ని ఉత్పత్తులను మనం దిగుమతి చేసుకోవాలి. అలాంటి వాటిపై అధిక సుంకం విధించి, భారత్‌లోకి రాకుండా ఆపడం వల్ల ఏ ప్రయోజనం లేదు. ఉత్పత్తి, తయారీ, ఎంఎస్ఎంఈలకు సంబంధించి భారత్ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉంది' అని మంత్రి వెల్లడించారు. ట్రంప్ వాణిజ్య యుద్ధ ప్రభావం భారత్‌పై ఎలా ఉండనుంది..? అనే ప్రశ్నకు మంత్రి బదులిచ్చారు. 'ఆ టారిఫ్‌ల ప్రభావం పరోక్షంగా మనపైనా ఉండొచ్చు. అయితే అది ఏ స్థాయిలో ఉండనుందనేది ప్రస్తుతానికి అంచనా వేయలేం. మేం మాత్రం అత్యంత అప్రమత్తతతో పరిస్థితులను గమనిస్తున్నాం' అని తెలిపారు.



దీర్ఘకాలిక మిత్రదేశాలైన కెనడా, మెక్సికోల నుంచి తాము దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25? చొప్పున, చైనా నుంచి వచ్చే అన్ని ఉత్పత్తులపై 10? సుంకం విధిస్తూ తాజాగా కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. తాము చేసిన సాయానికి ప్రతిఫలం ఇదా అని కెనడా వాపోగా, తాజా పరిణామాల వేళ తాము తలవంచబోమని మెక్సికో తేల్చిచెప్పింది. ట్రంప్ చర్యలపై మండిపడిన చైనా.. డబ్ల్యూటీవోలో సవాలు చేస్తామని ప్రకటించింది. ఇతర దేశాలను సుంకాలతో ప్రతిసారీ బెదిరించకుండా, ఫెంటానిల్ లాంటి సమస్యలను సొంతంగా పరిష్కరించుకోవాలని అమెరికాకు చైనా హితవు పలికింది.

# దూకుడు పెంచిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

- పనామా కాలువను స్వాధీనం చేసుకుంటామని ప్రకటన
- కీలక పరిణామాలు ఉంటాయిన హెచ్చరికలు

**వాషింగ్టన్,ఫిబ్రవరి4( వెలుతురు):**

బాధ్యతలు చేపట్టకముందు నుంచే పొరుగుదేశాలపై హెచ్చరికలతో కయ్యానికి కాలు దువ్విన అమెరికా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇప్పుడు అన్నంత పనీ చేసేలాగే కన్పిస్తున్నారు. ఇప్పటికే కెనడా, మెక్సికో, చైనాలపై సుంకాలతో విరుచుకుపడిన ఆయన.. తాజాగా 'పనామా కాలువ 'పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కాలువను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఎప్పటినుంచో హెచ్చరిస్తున్న ట్రంప్ త్వరలోనే ఇందుకు సంబంధించి కీలక పరిణామాలు ఉంటాయన్నారు. బలవంతపు చర్యలు ఉండొచ్చనే సంకేతాలివ్వడం గమనార్హం. 'పనామా కాలువను చైనా పరోక్షంగా నిర్వహిస్తోంది. మేం దాన్ని చైనాకు ఇవ్వలేదు. కానీ, ఒప్పందాన్ని పనామా ఉల్లంఘిస్తోంది. అందుకే కాలువను తిరిగి తీసుకోవాలనుకుంటున్నాం. లేదా త్వరలోనే దీనికి సంబంధించి శక్తిమంతమైన చర్య ఉండబోతోంది' అని ట్రంప్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అయితే, దీనికి బలగాల అవసరం ఉండకపోవచ్చని అన్నారు. ఇదిలాఉండగా.. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో ఆదివారం పనామా అధ్యక్షుడు జోస్‌రౌల్ ములినోతో భేటీ అయిన సంగతి తెలిసిందే. 'పనామా కాలువ విషయంలో చైనా జోక్యాన్ని, నియంత్రణను అడ్డుకోవాలి. లేదంటే వాషింగ్టన్ తగిన చర్యలు తీసుకుంటుంది' అని ములినోతో అగ్రరాజ్య విదేశాంగ మంత్రి గట్టిగా చెప్పారు. ఈ భేటీ అనంతరం పనామా అధ్యక్షుడు మాట్లాడుతూ.. 'అమెరికా దురాక్రమణకు మేం భయపడబోం' అని తెలిపారు. చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. మరోవైపు చైనా బెల్ట్ అండ్ రోడ్ ప్రాజెక్ట్ నుంచి తాము వైదొలుగుతున్నట్లు పనామా అధ్యక్షుడు ప్రకటించారు. ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో ములినో నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌లో చేరేందుకు 2017లో చైనాతో చేసుకున్న ఒప్పందాన్ని తాము పునరుద్ధరించబోమని ఆయన వెల్లడించారు. పనామా కాలువను 1914లో అమెరికా నిర్మించింది. ఆ తర్వాత ఇరుదేశాల మధ్య జరిగిన ఒప్పందం మేరకు 1999 డిసెంబరులో దీన్ని పనామాకు ఇచ్చేసింది. అయితే, అమెరికా వాణిజ్య, నావికాదళ నౌకల నుంచి పనామా దేశం భారీగా ఫీజులు వసూలు చేస్తోందని.. వీటిని తగ్గించాలని ట్రంప్ డిమాండ్ చేశారు. లేదంటే ఆ కాలువను తిరిగి వెనక్కి తీసుకుంటామని హెచ్చరించారు. దీంతో ఇరుదేశాల మధ్య వివాదం రాజుకుంది.




## పెద్దగట్టులో జాతర సందడి

- దురాజ్‌పల్లి ఆలయానికి దేవెరపెట్ట రాక

**సూర్యాపేట,ఫిబ్రవరి4(వెలుతురు):**

రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతర అయిన సూర్యాపేట జిల్లాలోని శ్రీ లింగమంతులస్వామి (గొల్లగట్టు) దేవరపెట్టెను కేసారం నుండి ఆదివారం రాత్రి దురాజ్‌పల్లి ఆలయానికి తరలించారు. ఆదివారం సాయంత్రం కేసారం గ్రామంలో మెంతబోయిన, మున్న వంశస్థులు, బైకానులు దేవరపె÷–టటెలోని దేవతామూర్తులైన లింగమంతులస్వామి, గంగమ్మ, ఆకుమంచమ్మ, యలమంచమ్మ, చౌడమ్మల బొమ్మలను గుడ్డలతో తుడిచి పలుసు, కుంకుమతో బొట్టు పెట్టి బంతి పూలదండలతో అలంకరించారు. కుల పెద్దలు దూప, దీపారాధన చేసి కొబ్బరికాయలు కొట్టి పరమాన్నం నైవేద్యంగా పెట్టి, మొక్కి దేవరపె÷–టటెను ఓ లింగా?ఓ లింగా అంటూ కదిలించారు. ఆదివారం రాత్రి కేసారం గ్రామం నుండి ప్రారంభమైన దేవరపె÷–టటె తరలింపు అర్ధరాత్రి వరకు దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి ఆలయానికి చేరుకుంది. దేవరపె÷–టటెను శనివారం మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలం, చీకటాయపాలెం గ్రామం నుండి ఊరేగింపుగా కేసారానికి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ పోలెబోయిన నరసయ్య యాదవ్, డైరెక్టర్లు మెంతబోయిన లింగస్వామి, మెంతబోయిన మల్లయ్య, కుల పెద్దలు మెంతబోయిన పెద్ద నాగయ్య, మెంతబోయిన వెంకన్న, మెంతబోయిన బుచ్చయ్య, మెంతబోయిన సందయ్య, మెంతబోయిన గంగయ్య, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ వలసదారులపై ఉక్కుపాదం

- వెతికి పట్టుకుని మరీ దేశందాటిస్తున్న ట్రంప్
- మిలిటరీ విమానంలో పలువురు భారతీయుల తరలింపు

**వాషింగ్టన్,ఫిబ్రవరి4( వెలుతురు):**

అమెరికాలో అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారిని గెంటేసిన ట్రంప్.. తాజాగా భారత్ వంతు వచ్చేసింది. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు. అమెరికా మిలటరీకి చెందిన సి –17 ప్రత్యేక విమానం బయలుదేరింది. అమెరికన్ అధికారి ఒకరు ఈ సమాచారం ఇచ్చారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఇమ్మిగ్రేషన్ ఎజెండాను నెరవేర్చడానికి సైన్యం సహాయం తీసుకుంటున్నారు. దీని కింద సైనిక విమానాల సహాయంతో ప్రజలను బహిష్కరించే పని ప్రారంభించారు. అమెరికాలో భారత్‌కు చెందిన దాదాపు 7లక్షల 25వేలకుపైగా మంది సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉంటున్నట్టు సమాచారం. వీరిలో 18 వేల మందిని భారత్‌కు తరలించేందుకు జాబితా రూపొందించింది. ఈ విషయంలో భారత్ కూడా తమ స్పందనను తెలియజేసింది. అక్రమ వలసలకు తాము కూడా వ్యతిరేకమని స్పష్టం చేసింది. వీసా గడువు ముగిసినా సరైన పత్రాలు లేకుండా అమెరికా సహా ఎక్కడ ఉన్నా భారతీయులను వెనక్కి తీసుకొస్తామని తెలిపింది. కాగా, మెక్సికో, సాల్వెడార్ తర్వాత అమెరికాలో ఎక్కువగా ఉంటున్నది భారతీయులే అని లెక్కలు చెబుతున్నాయి. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తిస్తున్న అధికారులు వారిని ఆయా దేశాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌కు ఓ విమానం బయలుదేరింది. సీ17 విమానంలో వీరిని తరలిస్తున్నారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇప్పటివరకు 8వేల మంది వరకు అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం. అక్రమ వలసదారులను ఆయా దేశాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశారు. అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు ఒక్కో వ్యక్తిపై అమెరికా దాదాపు 4వేల 675 డాలర్లు ఖర్చు చేస్తోంది. ట్రంప్ ఆదేశాల మేరకు, అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దేశం నుండి బహిష్కరించాల్సిన 1.5 మిలియన్ల మంది వ్యక్తుల జాబితాను సిద్ధం చేసింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా, భారతీయ అక్రమ వలసదారులను భారతదేశానికి తిప్పి పంపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌లతో జరిగిన చర్చల సందర్భంగా ట్రంప్, విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయుల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. ఏ దేశంలోనైనా చట్టవిరుద్ధంగా నివసించడాన్ని భారత్ వ్యతిరేకిస్తుందని అన్నారు. మన పౌరుల్లో ఎవరైనా అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్నట్లయితే, వారు భారతీయ పౌరులు అయితే, స్వదేశానికి చట్టబద్ధంగా తిరిగి రావడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు.



## ఏబీవీపీ పూర్వ జాతీయ అధ్యక్షుడు మురళీ మనోహర్ మాతృమూర్తిమృతి



**వెలుతురు ,ఎల్బీనగర్ , ఫిబ్రవరి 4:**
ఏబీవీపీ జాతీయ పూర్వ అధ్యక్షులు, విద్యభారతి ఉపాధ్యక్షుడు మురళి మనోహర్ తల్లి మరణించగా ఆమె పార్థివదేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ప్రగాఢ సాను భూతి ,తెలియజేసి సంతాపం తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు రాజకీయాల్లో రాణించేందుకు కృషి చేస్తా

### - కేఎల్ ఆర్

● కాంగ్రెస్ లోకి మీర్ పేట్ నాయి బ్రహ్మణ సేవా సంఘం ప్రతినిధులు



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 4:**
బీసీలు రాజకీయాల్లో రాణించేందుకు ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. మంగళ వారం మీర్ పేట్ కార్పొరేషన్ లెనిన్ నగర్ కమ్యూనిటీ హాల్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మీర్ పేట నాయి బ్రహ్మణ సేవా సంఘం అధ్యక్షులు కామోజీ తిరుపతయ్య ఆధ్వర్యంలో పలువురు సంఘ ప్రతినిధులు, నాయకులు లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ వచ్చే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించే బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులకు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఆలస్యంగా రావటం వల్ల మేజార్టీ తగ్గినా భవిష్యత్ లో జరిగే ప్రతీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ సేనలు గెలిచేలా ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని కిచ్చెన్నగారి లక్ష్మా రెడ్డి పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన నాయి బ్రహ్మణ సంఘం నాయకులు, కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. మీర్పేట్, బడంగ్ పేట కార్పొరేషన్లను జిహెచ్ఎంసిలో విలీనం చేసేందుకు రాజకీయ ప్రతిపాదన, చర్చ నడుస్తోందని కేఎల్ఆర్ అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, నాయి బ్రహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ నాయి, జంపాల ప్రశాంత్, హన్మంత్, చంద్రశేఖర్, మధు, శేషు, జగదీష్ సహా మీర్పేట్, బడంగ్ పేట కార్పొరేషన్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## హయత్ నగర్ డివిజన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### - కార్పొరేటర్ కళ్లెం



**వెలుతురు, హయత్ నగర్, ఫిబ్రవరి 4:**
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మంగళ వారం డివిజన్ లోని సూర్య కాలనీలో జరుగుతున్న సిసి రోడ్ నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు,ఈ సందర్భంగా నవ జీవన్ రెడ్డి మాట్లాడుతూ సూర్య నగర్ కాలనీ ప్రధాన రోడ్డు మార్గం నిర్మాణం వల్ల కేవలం సూర్య నగర్ కాలనీవాసులకు మాత్రమే కాకుండా పరిసరాల్లో ఉన్నపద్మాలయ కాలనీ. పరమేశ్వర కాలనీ.గాయత్రి నగర్ కాలనీ.బ్లడ్ బ్యాంక్ కాలనీ. సూర్య నగర్ కాలనీ -1 సూర్య నగర్ కాలనీ -2 సూర్య నగర్ కాలనీ -3 మరియు వివిధ కాలనీవాసులకు రోడ్డు సమస్య నుండి విముక్తి లభిస్తుందని, వివిధ కాలనీలకు వెళ్ళు ప్రధాన రోడ్డు మార్గం కావడంతో వర్షాకాలంలో కాలనీ వాసులు రోడ్డు అంత బుదదగా మారి చాలా ఇబ్బందులు ఎదుర్కొనే వారని వారు తెలిపారు. రానున్న రోజుల్లో హయత్ నగర్ డివిజన్ ను మరింత అభివృద్ధి పరిచేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ పరిశీలనలో డీఈ దామోదర్, ఏఈ హేము నాయక్ ,బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ ,బిజెపి డివిజన్ అధ్యక్షులు గంగాని శీను,జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు పారంద మహేష్ ,నాయకులు శ్రీకాంత్ , మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీలో 1.55 కోట్ల మంది కార్మికుల తొలగింపు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి4( వెలుతురు):**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉన్న వారిలో 2022-24 మధ్యకాలంలో 1.55 కోట్ల మంది కార్మికుల పేర్లను తొలగించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయమంత్రి కమలేశ్ పాసవాన్ లోక్సభలో ఈ విషయాన్ని వెల్లడించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 86,17,887 మంది, 2023-24లో 68,86,532 మంది కార్మికుల పేర్లను తొలగించినట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. రెండేళ్లలో మొత్తంగా 1,55,04,419 మంది కార్మికుల పేర్లను తొలగించామన్నారు. నకిలీ, తప్పుడు జాబ్ కార్డులు, గ్రామాల నుంచి కార్మికుల కుటుంబాలు తరలిపోవడం లేదా సంబంధిత గ్రామాలను పట్టణాలుగా వర్గీకరించడం తదితర అంశాలు ఇందుకు కారణంగా చెప్పారు.

## మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం : డి ఎం హెచ్ ఓ













**వెలుతురు,మేడ్చల్ మల్కాజిగిరి, ఫిబ్రవరి 4:**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో, డీఎన్ఏ ఫింగర్ప్రింటింగ్ & డయాగ్నోస్టిక్స్ సెంటర్ (CDFD) సమావేశ మందిరంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి స్వస్తవ క్యాన్సర్ కేర్ మద్దతు అందించింది.కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ టి. రఘునాథస్వామి మాట్లాడుతూ, క్యాన్సర్ నివారణ, నియంత్రణ కోసం జాతీయ ఆరోగ్య మిషన్ (NHM) ద్వారా NPCDCS (National Programme for Prevention and Control of Cancer, Diabetes, Cardiovascular Diseases & Stroke) అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నోటి(oral), రొమ్ము (breast), గర్భాశయ ముఖం (cervical) క్యాన్సర్ల స్క్రీనింగ్ NPCDCS లో కీలక భాగమని తెలిపారు. క్యాన్సర్ నియంత్రణలో స్క్రీనింగ్, ముందస్తు గుర్తింపు, నిర్వహణ, తగిన ఆరోగ్య సంస్థలకు రెఫరల్ కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టితో NPCDCS & ఆరోగ్య మహిళా కార్యక్రమాలు ప్రతి మంగళవారం నాడు జిల్లా వ్యాప్తంగాం12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (PHCs)38 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (UPHCs)117 బస్తీ దవాఖానాలు70 పల్లె దవాఖానాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. క్యాన్సర్ పరిశోధన, నివారణ మార్గాలు, టీకాలపై పలువురు నిపుణులు విలువైన సూచనలు ఇచ్చారు. క్యాన్సర్ నుండి కోలుకున్న సర్వైవర్లు తమ అనుభవాలను పంచుకుంటూ, సాధారణ ప్రజల్లో క్యాన్సర్ పై అవగాహన పెంపొందించడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రోత్సాహించాలన్నది అత్యవసరం అని అన్నారు.ఈ లక్ష్యాన్ని గ్రామ స్థాయిలో ANMs/Asha కార్యకర్తలు సమర్థవంతంగా అమలు చేయగలరని తెలిపారు తదుపరి సీడీఎఫ్డీ కార్యాలయం నుండి ఉప్పల్ ఎక్స్ రోడ్ వరకు క్యాన్సర్ అవేర్నెస్ వాక్ నిర్వహించి మానవహారం చేసి ప్రజలకు అవగాహన కలిగేలా చేశారు. ప్రొఫెసర్ ఉల్లాస్ కోల్తూర్ సీతారాం, డైరెక్టర్, BRIC-CDFD డాక్టర్ వి. చతుర్వేది, వ్యవస్థాపకుడు,దస్వస్తవ క్యాన్సర్ కేర్ డాక్టర్ రామచంద్ర మూర్తి, వైస్ ప్రెసిడెంట్, స్వస్తవ క్యాన్సర్ కేర్ డాక్టర్ సత్యవతి, డిప్యూటీ డీఎమ్హెచ్ఓ, కీసర డివిజన్ డాక్టర్ శోభా రాణి, డిప్యూటీ డీఎమ్హెచ్ఓ, మల్కాజిగిరి డివిజన్ డాక్టర్ మల్లిశ్వరి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, NCD డాక్టర్ శ్రీదేవి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, NVBDCP డాక్టర్ గీత, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, NUHM డాక్టర్ చంద్రకళ, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, MCH డాక్టర్ శౌషీల్య, వైద్య అధికారి, PHC ఉప్పల్ డాక్టర్ రఘునాధరావు దిగుమర్తి, ప్రొఫెసర్ ఆఫ్ మెడికల్ ఆంకాలజీ, MNJ క్యాన్సర్ హాస్పిటల్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ & RCC డాక్టర్ లీలా దిగుమర్తి, గైనకాలజిస్టు & గైనకాలజికల్ ఆంకాలజిస్టు, సెయింట్ థెరిసా మల్టీ-స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ రమేశ్ యేలగండుల, స్టాఫ్ సైంటిస్ట్, సీడీఎఫ్డీ శ్రీమతి లలిత ధార, క్యాన్సర్ సర్వైవర్భోగి ప్రకాష్ , సూపర్వైజర్ జిల్లా ఎన్సీడీ కోఆర్డినేటర్ ఉమాపతి రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉప్పల్ సిబ్బంది పాల్గొన్నారు,



## మార్కండేశ్వర జాతరలో ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ నేత ఉప్పల లింగస్వామి



**వెలుతురు, సమస్థాన్ నారాయణ పూర్, ఫిబ్రవరి 4:** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లో కొనసాగుతున్న శ్రీ మార్కండేశ్వర దేవస్థానం జాతరలో భాగంగా మంగళ వారం నాడు శ్రీ మార్కండేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో చిమిర్యాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి ,మందుగుల బాలకృష్ణ,ఏపూరి సతీష్, చిలుకూరి శ్రీనివాసులు,సింగం కృష్ణ,ఏలే నరసింహ్మా, మిరియాల రాజరత్నం, కర్నాటి నవీన్ కుమార్,బద్దుల యాదగిరి, గంజి రాములు, దోర్నాల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సంస్థాన్ లో ఘనంగా భక్త మార్కండేయ ఉత్సవాలు



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు ఫిబ్రవరి 04:** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ మార్కండేయ దేవాలయ 26వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గత రెండు రోజులుగా యజ్ఞాలు, కుంకుమార్చన, బిల్వార్చన వివిధ దైవ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మూడవ రోజు అనగా రథసప్తమి రోజున భావన రుషి బద్రావతి కల్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో దేవాలయ కమిటీ చైర్మన్ సురపల్లి కుచేల్, ఉపాధ్యక్షులు చెరుపల్లి లక్ష్మయ్య,మిరియాల రాజారత్నం, ప్రధాన కార్యదర్శి గుర్రం వెంకటేష్, కోశాధికారి ఏలే నరసింహ, సహాయ కార్యదర్శి చిలుకూరి శ్రీనివాస్, మాకం శీను, కర్నాటి నవీన్, మాకం యాదగిరి, దోర్నాల అంజయ్య, గంజి రాములు, మాకం రామకృష్ణ, సురపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్ పై అసత్య ప్రచారాలు నమ్మొద్దు..

**మేడిపల్లి, వెలుతురు:-**



ఈటెల రాజేందర్ పై అసత్యాలు నమ్మద్దని వైయస్ఆర్ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకోసం అన్ని సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్నారని పేర్కొన్నారు... మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పై చేస్తున్న కుతంత్ర రాజకీయ ప్రచారాలు చేస్తున్న వారికి హెచ్చరికలు జారీ చేసారు... బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇలాంటి కుట్రలు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..

## కూకట్ పల్లి అట్టగుట్ట సొసైటీలో రస ఫుడ్ కోర్టు ఏర్పాటు...

- ప్రముఖ సినీ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి మారుతి సాగర్ లచే ప్రారంభం...

**కూకట్ పల్లి ఫిబ్రవరి 4 వెలుతురు:**



కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల అడ్డగుట్ట సొసైటీలో నూతనంగా ఏర్పాటు చేసిన రస ఫుడ్ కోర్ట్ ను సినీ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, టి యూ డబ్లూ జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతీ సాగర్ లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల అభిరుచులకు అనుగుణంగా రుచికరమైన వంటకాలను అందించే దిశగా ఫుడ్ కోర్ట్ లు వెలియడం, వాటిని ప్రస్తుతం యువత ఉపాధి మార్గంగా ఎంచుకొని ప్రారంభించడం గొప్ప విషయం అన్నారు. మంచి వంటకాలను అందించే ఏ హోటల్ కైనా ఆదరణ ఉంటుందని, శుచి శుభ్రత పాటించే విషయంలో నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కోర్టు యజమాని ఫిరోజ్ ఖాన్, అహ్మదుల్లా ఖాన్, మధు కోక తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- ఎంజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు జీడిమెట్ల రవీందర్
- ఎస్సీ వర్గీకరణ పోరాటంలో మందకృష్ణకు అండగా ప్రతి మాదిగ బిడ్డ నిలబడాలి

**సంస్థాన్ నారాయణపూరం మండలం వెలుతురు ఫిబ్రవరి 04:**



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7వ తేదీన తలపెట్టిన లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో గోడపత్రికలను ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎంజెఎఫ్ నాయకులు ఆవిష్కరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు జీడిమెట్ల రవీందర్ మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వర్గీకరణ లక్ష్యసాధన కోసం జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ప్రతి మాదిగ బిడ్డ గొంతెత్తి డప్పు మోగిస్తూ ముందు ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎస్సి వర్గీకరణ తోనే మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుంది.ఎస్సి లోని కొన్ని కులాలు వర్గీకరణను అడ్డుకుంటున్నాయి. ప్రధాని రాజకీయ పార్టీల్లో కొంతమంది శాసిస్తూ వర్గీకరణకు అడ్డు తగులుతున్న.ప్రతి మాదిగ బిడ్డ జాగృతం కావాలి. మందకృష్ణ కు అండగా నిలవాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ మండల అధ్యక్షుడు చింతకింది సుధాకర్, ప్రధాన కార్యదర్శి సిరిపంగి బాలరాజు, ఎంజెఎఫ్ జిల్లా నాయకులు కలకొండ సంజీవ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ముత్యాల చంద్రకాంత్, వలిగొండ యాదయ్య, సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ రేవనపల్లి బుగ్గ రాములు, వడ్డేపల్లి వంశీ, చెరుకుపల్లి కృష్ణ, జనగాం కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## లక్షల డప్పులు, వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 4**

పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ ఫిబ్రవరి ఏడవ తారీఖు ఎల్బీ స్టేడియం హైదరాబాదులో జరగబోయే మాదిగల వర్గీకరణ లో లక్షల డప్పులు,వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, MRPS గ్రామ శాఖ అధ్యక్షులు మేడిరాజు ఆధ్వర్యంలో Dr BR అంబేద్కర్ సర్కిల్ ఆవరణలో పోస్టర్ ఆవిష్కరించినాము. ఈ కార్యక్రమంలో మా గ్రామానికి చెందిన యాదవ సంఘం నాయకులు జెట్టి సత్యనారాయణ, జెట్టి సైదులు జంగిలి అంజయ్య.కుందారపు దానేష, ఉప్పునూతల సైదులు.గౌడ సంఘం నాయకులు చెరుకు సైదులు.. గడ్డమీది రాంబాబు.మునుకుంట్ల స్వామి, శాలివహన సంఘం నాయకులు. బొడ్డుపల్లి సైదులు. అదే విధంగా వెలమ సంఘం నాయకులు పోనుగోటి శ్రీనివాసరావు పాల్గొన్నారు. మీ న్యాయమైన వర్గీకరణ పోరాటానికి మా మద్దతు పూర్తిస్థాయిలో ఉంటుందని వర్గీకరణ అమలు కావాల్సిందే అని చెప్పి నాయకులు మాట్లాడడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు సీనియర్ నాయకులు మేడి శ్రీనివాసులు, మాదిగ కోళ్ల కిషన్ మాదిగ మేడి నరసింహ, మాదిగ కోళ్ల రామకృష్ణ ,మాదిగ మేడి రవి, మాదిగ మేడి నరసింహ, మాదిగ మేడి విగ్నేష్ మాదిగ కొత్త సిద్దార్థ్ మాదిగ జోగు ముత్తయ్య, మాదిగ వంగాల అనిల్, మాదిగ వడ్డేపల్లి స్వామి, మాదిగ మేడి లింగయ్య, మాదిగ మేడి గోపాల్, మాదిగ మేడి పరమేష్, మాదిగ మేడి నరసింహ, మాదిగ ఉపేందర్, నితిన్, మనీ, శివ తదితరులు పాల్గొని ఏడవ తారీఖు జరగబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరినాము.

## అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా కేంద్ర బడ్జెట్...

### బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్..

**కూకట్ పల్లి ఫిబ్రవరి 4 వెలుతురు:**



ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ దిశగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో ఈ కేంద్ర బడ్జెట్ నిదర్శనం అని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్, జలకన్య సర్కిల్ లో బిజెపి డివిజన్ అధ్యక్షులు ఎత్తిరి రమేష్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు నరసింహ చారి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ భారత పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఉన్న అన్ని రంగాలకు పెద్దపీట వేస్తూ సాహసోపేతమైన బడ్జెట్ ని ప్రవేశపెట్టి నరేంద్ర మోడీ నాయకత్వంలో 12 లక్షల వరకు పన్ను మినహాయింపు చేయడం విప్లవాత్మకమైన నిర్ణయం అన్నారు. పేద, మధ్యతరగతి, రైతులు, మహిళలు, యువత, వృద్ధులు, వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు ప్రతి ఒక్కరికి కూడా అనుకూలమైన బడ్జెట్ అన్నారు. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలకు సమున్నత స్థానాన్ని బడ్జెట్ లో కల్పించారు అన్నారు. దేశ ప్రగతియే బిజెపి లక్ష్యంగా ఈ బడ్జెట్ ఉంది అన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు, దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కేశవరావు, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ మనీ భూషణ్, బిజెపి నాయకులు కమలాకర్ రెడ్డి, రాజు, ఆర్కే చారి, విష్ణు, ఆంజనేయులు యాదవ్, జ్యోతి వెంకటస్వామి రెడ్డి, శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవు దూడ గుర్తుపై ఓటేసి అత్యధికమైనతో గెలిపించండి

- అధ్యక్షుని అభ్యర్థి చంద్రారెడ్డి

**కూకట్ పల్లి ఫిబ్రవరి 4 వెలుతురు:**

కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో ఈ నెల 7న జరిగే ఎన్నికల్లో ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అధ్యక్ష అభ్యర్థి ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం నిర్వహించి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటి యజమానులను కలిసి ఆవు దూడ గుర్తుపై ఓటు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొని తమ సంపూర్ణ మద్దతును తెలియజేశారు. బస్తీ కోసం అహర్నిశలు శ్రమించే వ్యక్తులకు కచ్చితంగా ఓటేస్తామని స్పష్టం చేశారు. అనంతరం చంద్రారెడ్డి మాట్లాడుతూ బస్తీలో ప్రధాన



సమస్యగా మారిన వాటర్ ప్లాంట్ తొలగించేందుకు నిరంతరం బస్తి వాసులకు అండగా ఉంటానని హామీనిచ్చారు. అక్రమ వాటర్ ప్లాంట్ల ద్వారా వ్యాపారాలు చేస్తూ భూగర్భజలాలు తోడేస్తున్న నిర్వాహకులకు సహకరించే అభ్యర్థికి ఓటు వేస్తే బస్తీలో నీటి శోఖం తప్పదు అన్నారు. ఇంటి యజమాను అందరూ ఆలోచించి బస్తీ కోసం అహర్నిశలు శ్రమించే అభ్యర్థికి ఓటు వేయాలని చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఇంటి యజమానులు, నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యా ప్రమాణాలు మెరుగుకై ఉన్నత విద్యా మండలి ప్రత్యేక చొరవ తీసుకోవాలి.

- బీసీ ఉద్యమ నేత లింగంగౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 04:** ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతి సంవత్సరం విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని వాటిని మెరుగుపరచడానికి ఉన్నత విద్యా మండలి ప్రత్యేక చొరవ తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా ప్రొఫెసర్లు అందుబాటులో ఉండడం లేదని,ల్యాబ్ లో పరికరాలు కూడా నాసిరకమైనవి ఉంటున్నాయని,అరకొర వసతులతో నడిపిస్తున్న ఇంజనీరింగ్ కళాశాల బండారం బయటపడాలంటే ఉన్నత విద్యా మండలి,విద్యాశాఖ,విజిలెన్స్ ఆకస్మిక తనిఖీ చేయాల్సిన అవసరం ఉందన్నారు.లక్షలకు లక్షల రూపాయల ఫీజులు తీసుకుంటూ విద్యార్థుల జీవితాలతో చెలగాడమాడితే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా జాజుల హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు ఊర శ్రీనివాస్ బీసీ విద్యార్థి సంఘం నాయకులు గోదా రవీందర్ పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యని కి ఆర్థిక భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి

- మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు ఫిబ్రవరి 04:** సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామానికి చెంధిన కొల్లూరి పద్మ కు మునుగోడు నియోజకవర్గ శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 31000రూపాయల చెక్కును మాజీ సర్పంచ్ దొనూరు జైపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేసారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీనవర్గాలవారి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ప్రాణాపాయస్థితిలో ఉన్న నీరుపేదలకు వైద్యానికి ఐన ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహా నిధి ద్వార రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందజేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు సుర్వి ముత్యాలు, ఐ.ఎన్.టి.యు.సి మండల అధ్యక్షులు దౌల గణేష్ , గ్రామశాఖ అధ్యక్షులు కేసాని రాజు, సుర్వి నరేష్ , దౌల నవీన్, మేకల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## శ్రీ భక్త మార్కండేయ కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 4**

మండలం సిరిపురం గ్రామంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి కళ్యాణోత్సవం ప్రథమ వార్షికోత్సవంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని పూజలు చేసి గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఉండాలని పద్మశాలి ఆరాధ్య దైవమైన శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని తెలియజేయడం జరిగింది. అనంతరం పద్మశాలి సంఘం వారు పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతూ శాలువతో సత్కరించి స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం. మాజీ ఎంపీపీ నీల దయాకర్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, పున్న వెంకటేశం, జిల్లా నాయకులు ఎస్కే చాంద్, గ్రామ శాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాసరెడ్డి, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు మిరియాల మల్లేశం, అప్పం శ్రీరాములు, కడారి శివ, నల్ల సైదులు, కూనూరు మహేష్ ,శ్రవణ్, చిరు, మధు గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా ఎన్నుకోబడిన వనం అంజయ్య సన్మానం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 4 పట్టణ** కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నకిరేకల్ ఇంచార్జ్ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య. జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ. బిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి. బిజెపి సీనియర్ నాయకులు బట్టే రమేష్ మల్లికార్జున చారి, గట్కు శీను, బెల్లి లింగస్వామి, దావనూరి అజయ్, సంతోష్, బెజ్జంకి శివకుమార్, ఏ నొత్తుల సురేష్, వీరమల్ల నరసింహ, బతుక్క నరేష్, బొడ్డుపల్లి సైదులు, నరేష్, నల్లబోతు మధు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల మధ్యలో సెల్ టవర్ వద్దు



**తూర్కయంజాల్ వెలుతురు ఫిబ్రవరి 04:**
రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ గ్రామం 24 వ వార్డు పరిధిలోని శ్రీరంగాపురం కాలనీలో ఇండ్ల మధ్యలో సెల్ టవర్ నిర్మించడాన్ని చుట్టుపక్కల ఏడు కాలనీల వాసులు సెల్ టవర్ ను నిర్మించోద్దని తీర్మానం చేయడం జరిగింది ఈ యొక్క తీర్మానాన్ని లెక్కచేయకుండా నాగుల కృష్ణమ్మ గారి ఇంటి పైన సెల్ టవర్ ను నిర్మిస్తున్నారు కావున ప్రజలకు ఆరోగ్య సమస్యల విషయంలో ఆందోళన చెందుతూ కాలనీవాసులంతా అధికారులను ప్రజాప్రతినిధులను కలిసి సెల్ టవర్ నిర్మించకుండా ఇచ్చిన పర్మిషన్ను రద్దు చేయించాలని కమిషనర్ గారిని కలవడంతో సెల్ టవర్ వాళ్లకు నోటీసులు ఇప్పించడం జరిగింది.

# భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) నల్లగొండ జిల్లా నూతన కమిటీ



**నల్లగొండ వెలుతురు ఫిబ్రవరి 04:**
భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) నల్లగొండ జిల్లా నూతన కార్యవర్గాన్ని బుధవారం ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా కుర్మిళ్ల యాదగిరి, కార్యదర్శిగా అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ప్రభాకర్, హరీష్, వెంకటేశ్వర్లు, రాజీవ్, సంయుక్త కార్యదర్శులుగా వెంకటేష్ నాయక్, లింగాల వెంకన్న, మురళీ ధర్ రెడ్డి, మండల మహేష్, యాదయ్య, కోశాధికారిగా వెంకట్ ను నియమించారు. ఈ సందర్భంగా బిఎంఎస్ తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రి రామ్మోహన్ జీ మాట్లాడుతూ జాతీయత భావం కలిగిన దేశంలో అతిపెద్ద ట్రేడ్ యూనియన్ భారతీయ మజ్దూర్ సంఘ్ అని తెలిపారు. కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం బిఎంఎస్ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో బిఎంఎస్ అనుబంధ సంస్థలు డిఎంఆర్కెఎస్, మెడికల్ ,సేల్స్ రిప్రెజెంటేటీవ్ అసోసియేషన్, పోస్టల్, ఆటో యూనియన్, ప్రైవేట్ పాఠశాలల డ్రైవర్స్ అసోసియేషన్, మెడికల్ కాలేజ్ ఒప్పంద ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# మంచానికే పరిమితమైన పేదింటి యువకునికి హైదరాబాద్ లో కార్పొరేట్ వైద్యం

- ఇచ్చిన మాటప్రకారం మరోసారి మానవత్వం చాటుకున్న కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**చౌటుప్పల్ వెలుతురు ఫిబ్రవరి 04:**
యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో సంవత్సరం క్రితం గ్రామపంచాయతీ ట్రాక్టర్ వెనుక నుండి ఢీ కొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడి మంచానికే పరిమితమైన తెగుళ్ల భాను అనే యువకుడిని జనవరి 26 న ఇంటికి వెళ్లి పరామర్శించారు గౌరవ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి భాను కోలుకోవడానికి ఆర్థిక సాయంతో పాటు హైదరాబాదులో మెరుగైన చికిత్స అందిస్తానని ఆరోజు కుటుంబానికి హామి ఇచ్చారు గౌరవ ఎమ్మెల్యే వెంటనే తన సిబ్బంది ద్వారా బాను వైద్య రిపోర్టులు తెప్పించి హైదరాబాద్ జూబ్లీహిల్స్ అపోలో డాక్టర్ల ను కన్సల్ట్ అయ్యారు మంగళవారం రోజున ఉదయం తన సొంత ఖర్చులతో చిన కొండూరు గ్రామానికి ప్రత్యేక అంబులెన్సు పంపించి భాను ను అపోలో ఆసుపత్రికి తీసుకొచ్చి మెరుగైన వైద్యం చేయిస్తున్నారు వైద్యం ఎలా అందుతని స్వయంగా ఆసుపత్రికి వెళ్లి డాక్టర్స్ తో మాట్లాడి మెరుగైన చికిత్స అందిచాలని డాక్టర్లను కోరారు పేదలమైన మాకు దగ్గరుండి చికిత్స చేయిస్తున్న కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారిని హత్తుకుని కన్నీటి పర్యంత మయ్యారు బాను కుటుంబ సభ్యులు..భాను కోలుకునేల చేస్తానని కుటుంబ సభ్యులకు మరోసారి హామీ ఇచ్చారు రాజ్ గోపాల్ రెడ్డి గారు.

# గాంధీ భవన్ లో సంబరాలు పాల్గొన్న మాజీ మంత్రి కాంగ్రెస్ నేత చంద్రశేఖర్

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 04:**



ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టడం తో గాంధీ భవన్ లో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకుంటున్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ మాట్లాడుతూ నాటి పిసిసి అధ్యక్షుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేవెళ్ల సభలో ఎస్సీ డిక్లరేషన్ హామీ ఇచ్చి నేడు ముఖ్యమంత్రి గా అసేంబ్లీ లో బిల్లు ప్రవేశపెట్టి,అమలు పర్చేందుకు తీసుకుంటున్న చర్యలు శుభ పరిణామం అని అన్నారు. 30,40 ఏళ్ళ కల సాకారం కాబోతుంది అని సంతోషం వ్యక్తం చేశారు . గతంలో ఎవరు చేయలేక పోయారు అని అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన వెంటనే దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసేంబ్లీ లో ప్రకటన చేశారు అని , మాదిగల గురించి ఆలోచించే వ్యక్తి, మాదిగల సమస్యలపై అవగాహన ఉన్నా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. మాదిగలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అయన తెలిపారు. ఏస్సీ వర్గీకరణ, బిసి కులగణన వంటి చారిత్రాత్మక ఘట్టాలు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అధ్వర్యంలో చేపట్టడం సంతోషకరమైన విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు







# పలు బస్తీలలో సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ గారి పుట్టినరోజు జరుపుకున్న అభిమానులు, కార్యకర్తలు

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 04:**
మంగళవారం రోజున కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ గారి జన్మదిన సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్లోని పలు బస్తీలలో వారికి అభిమానులు కేక్ కట్ చేసి పుట్టినరోజు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ పాల్గొని అంగన్వాడీ పిల్లలకు కూల్ క్యాన్స్ చైర్స్ మరియు ఇతర ఆడుకునే వస్తువులు నిచ్చి వారి మధ్యలో వారు పుట్టిన రోజు జరుపుకోవడం జరిగింది

# బీమా-రంగంలో విదేశీ పెట్టుబడులకు వ్యతిరేకంగా ఎల్ఐసి ఉద్యోగుల నిరసన

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 04:**




ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ( ఏఎల్ఐఏ ) ఇచ్చిన పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లోని ఎల్ఐసి శాఖ ఉద్యోగులు బీమా-రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 74% నుండి 100% శాతానికి పెంచడానికి వ్యతిరేకంగా, బీమా చట్ట సవరణ బిల్లు 2024 కు వ్యతిరేకంగా మధ్యాహ్నం ఐసిఈయూ యూనియన్ సెక్రెటరీ అశోక్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ భీమారంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (FD1) లను ఆపాలని, బీమాచట్ట సవరణ 2024 బిల్లును రద్దుచేయాలని ,కాంపోజిట్ లైసెన్సులను చీమా కంపెనీలు జాతీ చేయాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను మానుకోవాలి ఎల్ఐసి ప్రీమియంపై విధిస్తున్న జిఎస్టీ ని రద్దుచేయాలని అన్నారు. అలాగే ఎల్ఐసి లో క్లాస్ 3, క్లాస్ 4 ఉద్యోగుల నియామకాలు చేపట్టాలన్నారు, 1996 సంవత్సరంలో నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అద్యక్షులు టి. శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ బి. అశోక్,ఉపాద్యక్షులు మాణయ్య, అశోక్, చంటి, రాజశేఖర్, మధు సూధన్, బి. నర్సింహులు, రామకృష్ణ, మోహన్క్రిష్ంగ్, విష్ణు, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ముట్టడికి బయలు దేరుతున్న బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్...







**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 04:**
తమ పదవి కాలంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగులో ఉన్న బిల్లులు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర సర్పంచుల జెఏసి ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం ఉదయం జహీరాబాద్ నుండి హైదరాబాద్ తరలి వెళ్తున్న జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, తాజా మాజీ సర్పంచులు చిన్న రెడ్డి (శేఖపూర్) విజయ్ ( రాయిపల్లి డి) లను పట్టణంలోని అతిథి హోటల్ వద్ద జహీరాబాద్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. తమ పదవి కాలం ముగిసి ఒక సంవత్సరం గడిచిపోయినా ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో ఈ రోజు రాష్ట్ర సర్పంచుల జెఏసి అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో జాహీరాబాద్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఉదయమే హైదరాబాద్ కు తరలి వెళ్ళడానికి సిద్ధం కావడంతో పోలీసులుఅరెస్టు చేశారు. ఈ సందర్భంగా తట్టు నారాయణ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించిన ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఉద్యమానికి సిద్ధమైనట్టు తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పంచాయతీలో నిధులు అందుబాటులో లేకపోయినప్పటికీ సర్పంచులు అప్పులు చేసి మరి అభివృద్ధి పనులు చేశారని ఆ బిల్లులు చెల్లించకపోవడం విచారకరమని ఆవేద వ్యక్తం చేశారు. బిల్లులను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. గ్రామ ప్రథమ పౌరులుగా ఉండి ప్రజలకు సేవలందించిన మాజీ సర్పంచ్ లు తమ బిల్లుల కోసం అడిగే ప్రయత్నం చేస్తే పోలీసులు అరెస్టు చేయడం తగదని వారు ఖండించారు. తదనంతరం పోలీసులు సొంత పూచీకత్తు పై విడుదల చేసారు .

# రైతులకు పేదలకు మధ్యతరగతి వేతన జీవులకు ఊరట కలిగించే బడ్జెట్

- బీజేపీ మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్
- అసెంబ్లీ కన్వీనర్ వరగంతం సాయిబాబా



**వెలుతురు మనోహరాబాద్ ఫిబ్రవరి 04:**
కేంద్ర ప్రభుత్వం ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ గారు ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా ఉన్నదని,ఈ బడ్జెట్ రైతులకు,పేదలకు, మధ్యతరగతి వేతన జీవులకు ఊరట కలిగించే బడ్జెట్ జనరంజక బడ్జెట్ అని ప్రశంసించారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ గారి ,ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ గారి చిత్ర పటానికి మనోహరాబాద్ మండల కేంద్రం లో పాలాభిషేకం నిర్వహించారు. ముఖ్యంగా మధ్యతరగతి వేతన జీవులకు దేశ చరిత్రలో ఎన్నడు లేని విధంగా ఒకే సారి 7లక్షల నుంచి 12 లక్షల వరకు మరియు ఇంటి అద్దెలపై వచ్చే ఆదాయం 2.40లక్షల నుంచి 6లక్షల వరకు పన్ను మినహాయింపు ఇచ్చి పెద్ద ఊరట ఇచ్చారని కోనియాడారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర సర్పంచ్ల పౌరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ గారు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కుమ్మరి నరేంద్ర చారి, మాజీ సర్పంచ్ సందా ఐలయ్య గారు, ఆంజనేయులు గారు, నాయకులు కొల్తూరి నరేష్ గౌడ్,కొత్తూరు మల్లేష్, బాలకృష్ణ, రాజు,ఎర్రోళ్ల కృష్ణ, నాగేందర్, తలారి రమేష్,ఏమ నాగరాజు, రఘురాం రెడ్డి, కిరణ్ కుమార్, రాజేష్ గౌడ్, దుర్గేష్, రీతిష్,నారం రాజు, సత్యనారాయణ, ప్రవీణ్ యాదవ్, వెంకటేష్ చల్ల నరేందర్, కళ్లెం యాదగిరి,వెంకటేష్,పరుం నరేష్ పాల్గొన్నారు.



# రామేశ్వరంబండ గ్రామంలో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర

- ఆ తల్లి దీవెనలు ప్రజలపై ఉండాలి
  - కాట సుధా శ్రీనివాస్ గౌడ్





**పటాన్ చెరు వెలుతురు ఫిబ్రవరి 04:**
పటాన్ చెరు మండలం రామేశ్వరంబండ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతర వేడుకలు ఘనంగా సాగాయి. ఈ ఉత్సవంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు.

# రోడ్డు ప్రమాదంలో ఎస్ ఐ శ్వేత దుర్మరణం



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 4:**
జగిత్యాల పోలీస్ హెడ్ క్వార్టర్ లో ఎస్ ఐ గా పనిచేస్తున్న శ్వేత రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు, ఆమె బైక్ పై వెళు తుండగా చిల్వా కోడూరు వద్ద ఎస్ ఐ శ్వేత బైక్ ను కారు ఢీకొట్టడంతో ఆమె బైక్ మళ్ళీ చెట్టు ను బలం గా ఢీకొట్టడంతో ఆమె అక్కడికక్కడే దుర్మరణం పాలైంది, ఈ సంఘటన లో ఆమె తో పాటు మరో వ్యక్తి కూడా మృతి చెందారని స్థానికులు చెబుతున్నారు, ఈ సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు, సంఘటన జరిగిన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు , ఈ సంఘటన లో మహిళా ఎస్ ఐ శ్వేత మృతి చెందడంపట్లపోలీస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు,

# ఫారెస్ట్ అధికారులను ముప్పుతిప్పులు పెడుతున్న పెద్దపులి

- ఆరు రోజులుగా పులిని చేదించని ఫారెస్ట్ అధికారులు

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04:**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని కాజీపేట, తాండూర్, బెల్లంపల్లి అడవి ప్రాంతంలో గత ఆరు రోజుల నుండి పెద్దపులి సంచరిస్తూ స్థానిక ప్రజలను, మేకల కాపరులను భయభ్రాంతులకు గురిచేస్తుంది. ఫారెస్ట్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు పెద్దపులిని చేదించే విషయం మరిచిపోయినట్లున్నారు. గత ఆరు రోజులుగా మూడు మండలాల ప్రజలు పెద్దపల్లి భయంతో ఇండ్లలో నుండి బయటికి రావడానికి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటు కాలం వెళ్లదీస్తున్నారు. ఇప్పటికైనా బి1 పెద్దపులిని బోనులో బంధించి తమ ప్రాణాలు కాపాడాలంటూ ఫారెస్ట్ అధికారులు వేడుకుంటున్నారు



# ఉపాధిహామీ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 04:**



గత మూడు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న ఉపాధిహామీ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వివిధ స్థాయిల్లో పని చేస్తున్న ఉద్యోగుల పట్ల పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా ప్రజలకు చేరవేయడంతో పాటు ఈ మధ్య వ్యవసాయ కూలీల కోసం ప్రారంభించిన ఇందిరమ్మ భరోసా పథకం లబ్ధిదారులను ఎంపిక చేయడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న సిబ్బంది యొక్క మూడు నెలల వేతనాలు విడుదల చేయాలని అన్నారు.ఇవ్వకపోవడం వల్ల వారి కుటుంబాల పోషణ భారంగా మారి, పిల్లలకు ఫీజులు కట్టలేక,నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధిహామీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం గతంలో సమ్మె చేసిన సందర్భంగా ఇచ్చిన హామీలను అన్నింటిని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన పే స్కెల్ నుఅమలు చేయాలని అన్నారు.లేని పక్షంలో సమ్మెకు పోవడానికి సిద్ధంగా ఉన్నటువంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం చొరవ చూపి వెంటనే ఉపాధిహామీ సిబ్బంది సమస్యలనుపరిష్కరించాలనిపెండింగ్ వేతనాలను విడుదల చేయాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.

# పి.ఓ.ఎస్. పరికరాలతో స్త్రీ నిధి రుణాల వసూలు సులభతరం

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04:**
పి.ఓ.ఎస్. పరికరాలతో స్త్రీ నిధి పథకం క్రింద రుణాల మంజూరు, వసూలు ప్రక్రియ సులభతరంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శివాజీ, లక్షెట్టిపేట మున్సిపల్ కమీషనర్, మెప్మా పి.డి. మారుతి ప్రసాద్ లతో కలిసి వి.ఓ.ఎ. / ఆర్.పి., గ్రామసంఘాలకు పి.ఓ.ఎస్. పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి.ఓ.ఎస్. పరికరాల ద్వారా ఎలాంటి పొరపాట్లు లేకుండా స్త్రీ నిధి పథకం క్రింద అర్హులైన లబ్ధిదారులకు రుణాల మంజూరుతో పాటు వసూలు ప్రక్రియ సులభంగా నిర్వహించవచ్చని తెలిపారు. ఈ నేపథ్యంలో భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వి.ఓ.ఎ. / ఆర్.పి., గ్రామసంఘాల అధ్యక్షురాళ్ళకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 70 శాతం పైన రికవరీ కలిగి ఉండి, ఈ ఆర్థిక సంవత్సరంలో 20 లక్షల రూపాయల వసూలు అయిన 153 గ్రామ సంఘాలను గుర్తించడం జరిగిందని, ఈ గ్రామ సంఘాలలో రికవరీ ఎక్కువ ఉండటంతో పి.ఓ.ఎస్. పరికరం ద్వారా స్త్రీ నిధికి లావాదేవీలు చేయడంపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి కిషన్, స్త్రీ నిధి జోనల్ మేనేజర్ రవికుమార్, రీజనల్ మేనేజర్ వెంకట రమణ, టి.ఎం.సి.లు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత గల వారికి పరిహారం అందేలా చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04:**
మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన బాధితుల వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని నిర్దేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొప్పులపల్లిలో భక్తజన సందోహం మధ్య అంగరంగ వైభవంగా రేణుకా ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణం

- భక్తులతో కిటకిటలాడిన రేణుకా ఎల్లమ్మ దేవాలయం

**వెలుతుఃరు కొప్పులపల్లి, మాసాయిపేట, తూప్రాన్ ఫిబ్రవరి 04:**

కొప్పులపల్లిలో మంగళవారం భక్తజన సందోహం మధ్య అంగరంగ వైభవంగా రేణుకా ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణం కొప్పులపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో కన్నులపండువగా జరిగింది. కొప్పులపల్లి చెరువుకట్ట పై ఎటు చూసినా భక్తులతో కిటకిటలాడింది. రేణుకా ఎల్లమ్మ దేవాలయం వద్ద ఒగ్గు కళాకారులచే ఎల్లమ్మ చరిత్ర కథ రూపంలో వినిపిస్తూ .. రేణుకాదేవి భర్త జమదగ్ని మహర్షి కోపానికి గురయింది. నీటికని వెళ్ళిన ఆమె స్నానం చేస్తున్న చిత్రరథుని చూస్తూ ఉండినందుకు కొద్దిగా ఆలస్యమయింది. అలా ఆలస్యంగా రావటంతో, యజ్ఞ జలం కోసం ఎదురుచూస్తున్న జమదగ్ని ఋషీశ్వరుడు కోపంతో అపార్థం చేసుకుని, శాపం ఇస్తాడు. ఆమె అడవిలో గుర్తుపట్టలేని వికృత ఆకారం దాల్చి కష్టాలను అనుభవించి, చివరకు ముని ఉపదేశంతో కైలాస గంగా జలంలో మునిగి శాప విముక్తురాలు అవుతుంది. తన కూతురు జాడ తెలుపమని రేణుకా దేవి తండ్రి జమదగ్ని ని నిలదీస్తున్న సమయంలో వచ్చిన శాప విముక్తురాలైన రేణుకా ఎల్లమ్మ ను చూసి జమదగ్ని కోపంతో ఆశ్రమ ప్రవేశం లేదని చెప్పినా మళ్ళీ ఎందుకు వచ్చావని అంటున్నా, అతని మాట వినకుండా నా భర్త పాదాల దగ్గరే నేను ఉంటాను అని పట్టు బట్టిన రేణుకా ఎల్లమ్మ ను భస్మం చేయ తీర్థ జలం ప్రయోగించ బోతుంటే, మీ చేతుల్లో భస్మం కావడం నాకు వరమే అని నిలుచున్న ఎల్లమ్మని చూసి, నీకు ఈ పవిత్ర జలాన్ని తాకే అర్హత కూడా లేదు అని కుమారులను పిలిచి , భర్త ఆజ్ఞ మీరిన భార్య మీ తల్లి శిరచ్ఛేదం చేయమని కొడుకులను ఆజ్ఞాపించినాడు. కానీ వారిలో కొందరు తిరస్కరించినారు. పరశు రాముడు మాత్రం పితృవాక్యం ఆదేశంగా భావించి తల్లి తలను నరుకపతాడు. మళ్ళీ వెంటనే తల్లిని బ్రతికించమని తండ్రిని వేడుకుంటాడు. పరశురాముడు శిరచ్ఛేదం చేసినప్పుడామె తల వెళ్ళి మాదిగల వీధిలో పడినందున ఆమె గ్రామ దేవతయిందని అంటారు. అయితే గ్రామస్థులు శ్రీ రేణుకా




ఎల్లమ్మ ను ఒక పతివ్రతా మహిమాన్విత తల్లిగా, వరాలిచ్చే దేవతగానే కొలుస్తారు. రేణుకా ఎల్లమ్మ తల్లి గౌడ కులస్తులు కుల దైవంగా ఆరాధిస్తూ ప్రతి నిత్యం ధూప దీప నైవేద్యాలతో, కల్లు సాక పెట్టీ అమ్మవారిని పూజిస్తుంటారు. అంతే గాకుండా ప్రతి ఊరి లో రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయం నిర్మించుకొని పూజలు చేస్తుంటారు. ప్రతి ఇంట్లో రేణుకా ఎల్లమ్మ తల్లి చిత్ర పఠాన్ని పెట్టుకొని ఎక్కడి వెళ్ళిన ఏ పని చేసినా కుల దైవం అయిన రేణుకా ఎల్లమ్మ అమ్మవారికి మొక్కుకొని వెళ్ళడం వల్ల కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా కొలుస్తారని తెలిపారు. ఫిబ్రవరి 1వ తేదీ నుండి 4వ తేదీ వరకు వేధ బ్రాహ్మణుల మంత్రోచ్చారణ మధ్య యంత్ర ప్రతిష్ఠ, యజ్ఞం, రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ, బలిపూజ, పూర్ణాహుతి నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొప్పులపల్లి గౌడ సంఘం సభ్యులు, వారి వారి బంధువర్గం ను ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేసి పండుగ వాతావరణంలో జాతర చేశారు. శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ దేవి నామస్మరణతో మారుమ్రోగింది. కొప్పులపల్లి చెరువు కట్ట పై భక్తులతో కిటకిటలాడాయి. మాతమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ కు ఎల్లమ్మ కు బోనాలు సమర్పించారు.

# ప్రధాని మోదీ , కేంద్ర మంత్రులు నిర్మల సీతారామన్, బండి సంజయ్ చిత్రపటానికి పాలభిషేకం..

- దేశాన్ని అభివృద్ధి దిశలో పరుగులు పెట్టించే బడ్జెట్ ... చారిత్రక బడ్జెట్....
- 12 లక్షల వరకు ఆదాయపన్ను మినహాయింపు గొప్ప శుభవార్త
- కోట్లాదిమందికి ఊరట నిచ్చే విషయం
- బిజెపి కరీంనగర్ సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారి గాయత్రీ దేవి ..

**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 04:**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కరీంనగర్ సౌత్ జోన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ప్రధాని మోదీ , కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారు గాయత్రి దేవి మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని



వర్గాలకు మేలు చేసే విధంగా ఉందని, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని, దేశాన్ని అభివృద్ధి పథం వైపు పరుగులు పెట్టించే చారిత్రక బడ్జెట్ అని బిజెపి కరీంనగర్ సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారి గాయత్రి దేవి అన్నారు. ముఖ్యంగా రూ. 12లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు గొప్ప శుభవార్త లాంటిదని, కోట్లాదిమంది వేతన జీవులకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఉపశమనం కలిగించే శుభవార్త చెప్పారన్నారు. క్యాన్సర్ వంటి ఇతర తీవ్రమైన వ్యాధులకు సంబంధించిన 36 రకాల మందులను ప్రాథమిక కస్టం డ్యూటీనుంచిమినహాయించడంతోపాటు ఆరు లైఫ్ సేవింగ్ మెడిసిన్స్ పై కష్టం డ్యూటీ ని ఐదు శాతానికి తగ్గించడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం అందుకు అవసరమైన మందులు చౌకగా ఉండేలా బడ్జెట్లో కేటాయింపులు చేయడం సంతోషకరమైన విషయమన్నారు. బడ్జెట్ కేటాయింపులు అన్ని వర్గాలను సంతృప్తిపరిచే విధంగా ఉన్నాయని, అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు ధన్యవాదాలు తెలియజేసుకున్నట్టు చెప్పారు. ఇట్టి



కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, బాధ్యులు జోన్ బాధ్యులు నాంపల్లి శ్రీనివాస్, గాజే రమేష్, అడిచర్ల రాజు, నాగసముద్రం ప్రవీణ్ , పురం హరి, పొన్నం మొండన్న , సంతోష్, భాస్కర్, మహేష్, వంశీ, మల్లికార్జున్, కన్నంబ, సతీష్, శ్రవణ్, రవి, వెంకటేష్, విజయ్ , సుమంత్, సాయి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# గుండె కు క్యాథ్ ల్యాబ్ పరికరం ద్వారా చికిత్స

- గుండె నొప్పి తో ప్రాణాపాయ స్థితిలో వచ్చిన వ్యక్తి ప్రాణాలు కాపాడిన టచ్ ఆస్పత్రి వైద్యులు.

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని టచ్ ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాథ్ ల్యాబ్ లో వైద్యులు గుండె నొప్పి తో ప్రాణాపాయ స్థితిలో వచ్చిన వ్యక్తి కి వెంటనే అధునాతన వైద్య పరికరాలతో అనుభవజ్ఞులైన కార్డియోలాజిస్ట్ డాక్టర్ రాజేశ్ ఆధ్వర్యంలో మెరుగైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడమని టచ్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ప్రజలు హార్ట్ ఎటాక్ అనేది అత్యవసర వైద్య పరిస్థితి ఇది సమయానికి సరైన చికిత్స అందించకపోతే ప్రాణాంతకం కావచ్చు అని కార్డియోలాజిస్ట్ డాక్టర్ రాజేష్ ఛుర్కుండే అన్నారు. హార్ట్ ఎటాక్ వచ్చిన వెంటనే ఆసుపత్రికి చేరుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. హార్ట్ ఎటాక్ వచ్చిన రోగులలో 50% మంది ఆసుపత్రికి చేరక ముందే మరణిస్తారు.



ఆసుపత్రికి చేరిన వారిలో కూడా, తీవ్రమైన హార్ట్ ఎటాక్ కు 90% మరణించే ప్రమాదం ఉంది, హార్ట్ ఎటాక్ వచ్చిన వెంటనే బ్లాక్ ఆర్టరీ ని తెరవడం చాలా ముఖ్యమైనది. దీని కోసం అంజియోప్లాస్టీ (ఆంజియోప్లాస్టీ ) బ్లాక్ అయిన రక్తనాళాన్ని తెరవడం స్టెంట్ (స్టెంట్ ) అమరిక ఆర్డరీ బ్లాక్ అవకుండా ఉండటానికి గోల్డెన్ అవర్ చాలా కీలకం అని అన్నారు. ఛాతిలో నొప్పి వచ్చిన తర్వాత 1 గంటలోపే ఆసుపత్రికి చేరితే, ప్రాణాలను రక్షించే అవకాశాలు ఎక్కువగా




ఉంటాయి. కానీ, 2 నుండి 4 గంటలకు పైగా ఆలస్యం అయితే, గుండె కండరాల శాశ్వత నష్టం ఏర్పడుతుంది. 100% బ్లాకేజ్ & బ్రెయిన్ స్ట్రోక్తో తో వచ్చిన రోగి ప్రాణాలను కాపాడామని తెలిపారు. టచ్ హాస్పిటల్లో సమయానికి వచ్చిన 100 మందికి పైగా హార్డ్ ఎటాక్ రోగులను కాపాడామన్నారు. ఇటీవల, తీవ్రమైన హార్ట్ ఎటాక్ & బ్రెయిన్ స్ట్రోక్తో వచ్చిన రోగిని విజయవంతంగా చికిత్స చేసాం. ఈ రోగి ఛాతిలో నొప్పి వచ్చిన 1 గంటలోపే ఆసుపత్రికి చేరడంతో మెరుగైన వైద్యం సేవలు అందించి కాపాడినట్లు తెలిపారు.

# కొమ్ము అశోక్ యాదవ్ కు రెండోవ గౌరవ డాక్టరేట్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04:**
హైదరాబాద్ రాంనగర్ లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర సలహాదారి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో హర్యానా గవర్నర్ బండార్ దత్తాత్రేయ చేతుల మీదుగా గ్లోబల్ అసోసియేషన్ జర్మనీ పీష్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ రెండవసారి డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ కు మెడల్స్ వేస్తూ సర్టిఫికెట్ అందించిన గవర్నర్ దత్తాత్రేయ ఈ సందర్భంగా గవర్నర్



మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవలో నిరుపేదలకు వృద్ధులకు అనాధలకు సేవలు చేస్తున్నటువంటి డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ కరోనా విపత్కర పరిస్థితిల్లో రేకార్డు తే కానీ దొక్కాడని నిరుపేదలకు దాదాపు 10వేల మందికి పైగా నిత్యవసర సరుకులు మాస్టర్స్ హెూమియో సాయి వైకుంఠ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రవికిరణ్ యాదవ్ ఉచిత 15వేల మందికి ఉచిత హెూమియో మందులు పంపిణీ చేశారు దాతల సహాయంతో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ ఐ క్యాంపులు, మెడికల్ క్యాంపులు, అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమాలు లాంటి ఎన్నో సేవలు చేసిన డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ గొప్ప వ్యక్తి అని అన్నారు ఇంకా మరెన్నో సేవలు చేసి సామాజిక సేవలో ముందుకు పోవాలని కోరారని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జాతీయ బిసి కౌన్సిల్ నెంబర్ సంజన వేణి మహేంద్ర ఫోరం సంఘం వ్యవస్థాపకులు సౌధాని భూమా అన్న యాదవ్ బిసి సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షులు అందేలా కుమార్ యాదవ్ బెల్లంపల్లి నియోజకవర్గ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం అధ్యక్షులు బోయిన తిరుపతి యాదవ్ మంచిర్యాల జిల్లా నాయకులు పాయవేణి మల్లేష్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు

# ఉపకార వేతనాల దరఖాస్తు గడువు పొడిగింపు

- జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమాధికారి నీరటి రాజేశ్వరి

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04:**



విద్యా సంవత్సరానికి సంబంధించి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కొరకు దరఖాస్తు గడువును మార్చ్ 31వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమాధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. మైనార్టీ విద్యార్థులు ఈ-పాస్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, అర్హత గల వారు నూతన / రెన్యువల్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మైనార్టీ విద్యార్థినీ, విద్యార్థులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత కళాశాలల యాజమాన్యాలు అర్హత కలిగిన విద్యార్థులచే నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకునేలా పర్యవేక్షించాలని తెలిపారు.

# కేంద్రానికి కులగణన దారి చూపిస్తుంది

● కులగణనతో చరిత్ర సృష్టించాం : సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి4( వెలుతురు):**
తెలంగాణలో కులగణన కేంద్రానికి దారి చూపిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం సందర్భంగా మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. 56 శాతం బీసీలు, 17.5 శాతం ఎస్సీలు మొత్తం 73.5 శాతం ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రధానిపై కూడా ఒత్తిడి పెరుగుతుందని.. కులగణన, ఎస్సీ వర్గీకరణకు రోడ్ మ్యాప్ తెలంగాణ నుంచి ఇస్తున్నామని తెలిపారు. సభలో ప్రవేశపెట్టే డాక్యుమెంట్ భవిష్యత్‌లో ఎపుడైనా రిఫరెన్స్ డాక్యుమెంట్ అవుతుందని రేవంత్ రెడ్డి తెలిపారు. దేశంలోనే మొదటిసారి కులగణన చేసి చరిత్ర సృష్టించామని.. పకడ్బందీగా సర్వే చేసి సమాచారం సేకరించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు, మంత్రివర్గ ఉపసంఘం, ఏక సభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం వెళ్తామని తెలిపారు. ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత, చిత్తశుద్ధి లేదన్నారు. వారిని పరిగణనలోకి తీసుకోవడం లేదని.. ప్రతిపక్ష నాయకుడు సభకు రావాలి కదా అని ప్రశ్నించారు. కులగణన రాజకీయం కోసం చేయడం లేదు ఈ డాక్యుమెంట్ ను డెడికేటెడ్ కమిషన్ తీసుకుటుందని.. కమిషన్ తగిన నిర్ణయం తీసుకొంటుందన్నారు.

88 జనరల్ సీట్లలో 30 సీట్లు బీసీలకు ఇచ్చాం, 33 శాతం సీట్లు ఇచ్చామని తమకు చిత్తశుద్ధి ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. కోర్టు ఇచ్చిన క్రిమిలేయర్ ను తిరస్కరించామని.. బీసీ రిజర్వేషన్ల పై కోర్టు ఆదేశాల మేరకు కమిషన్ వేశామన్నారు. కోర్టు ఆదేశాల మేరకే కమిషన్ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అసెంబ్లీ కి రాని వారు అసెంబ్లీ టైం గురించి మాట్లాడుతున్నారుని విమర్శించారు. ఉదయమే సభ ప్రారంబించి వెంటనే వాయిదా వేయడంపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. సమగ్ర కుటుంబ సర్వే గురించి కొంత మంది మాట్లాడుతున్నారని.. ఆ రిపోర్ట్ ఎక్కడ ఉందో కూడా తెలియదని రేవంత్ చెప్పుకొచ్చారు.

సమగ్ర కుటుంబ సర్వే ఎవరు చేసారు.. ఎలా చేసారు.. ఆ రిపోర్ట్ ఎక్కడ పెట్టారో ఎవరికీ తెలియదన్నారు. మేము ఎన్నికల కోసం కులగణన చేయలేదు..అభివృద్ధి ఫలాలు అందించడం కోసమే మా తాపత్రయం అంతా.. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొందరు ఉప ఎన్నిక గురించి మాట్లాడుతున్నారు.. సిరిసిల్ల లో కేటీఆర్ సూసైడ్ చేసుకుంటడేమో అని వ్యంగ్యంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ప్రొసీజర్ లో భాగమని రేవంత్ అన్నారు. సుప్రీంకోర్టు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేయడంతో తాము ఉపఎన్నికలకు రెడీ అని కేటీఆర్ ట్వీట్ చేయడంపై రేవంత్ ఇలా స్పందించారు.

# హైదరాబాద్‌లో హాస్టల్ నిర్వాహకుడి అరాచకం

● యువతిని వీడియోలు చూపి బ్లాక్‌మెయిల్

**అమరావతి,ఫిబ్రవరి4( వెలుతురు):**
హైదరాబాద్‌లో హాస్టల్ నిర్వాహకుడి అరాచకం బయటపడింది. వీడియోలతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగినికి బెదిరింపులకు పాల్పడిన సంఘటన వెలుగు చూసింది. యువతి న్యూడ్ వీడియోలు తీసి బ్లాక్‌మెయిల్‌కు పాల్పడ్డాడు. అంతే కాదు యువతిని బెదిరించి ఏకంగా రూ.2.53 కోట్ల వరకు వసూలు చేశాడు. దీంతో బాధితురాలు నిడదవోలు పోలీసులను ఆశ్రయించింది. నిందితుడు దేవనాయక్ అలియాస్ మధు సాయికుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన బాధిత యువతి హైదరాబాద్‌లోని విప్రో సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నది. యువతి ఉంటున్న ఉమెన్స్ హాస్టల్‌లో అనూష దేవి అనే చిన్ననాటి స్నేహితురాలితో పరిచయం ఏర్పడింది. దేవనాయక్ అలియాస్ మధు సాయికుమార్‌ను యువతికి తన భర్తగా పరిచయం చేసిది అనూష దేవి. దేవ నాయక్ వేరే ఫోన్ నెంబర్ తో న్యూడ్ వీడియోస్ నెట్లో పెడతానంటూ యువతిని బెదిరింపులకు గురి చేశాడు. న్యూడ్ వీడియోలు నెట్లో పెట్టకుండా ఉండాలంటే డబ్బులు ఇవ్వాలంటూ డిమాండ్ చేశాడు. వీడియో విషయంలో వేరే ఒకరితో గొడవ పడ్డానని యువతిని నమ్మించి కొంత నగదు కాజేశాడు. అలాగే యువతిని కెనడా పంపిస్తానని మరికొంత డబ్బులు కాజేశాడు దేవ నాయక్. యువతి తల్లిదండ్రులను కూడా డబ్బుల కోసం బ్లాక్ మెయిల్ చేశాడు. పలు దఫాలుగా ఫోన్ పే, గూగుల్ పే ద్వారా రూ. 2.53 కోట్లు కాజేశాడు. చివరికి మోసపోయానని గ్రహించి, నిడదవోలు పోలీసులకు ఫిర్యాదు చేసింన యువతి. యువతి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, నిందితుడు దేవనాయక్‌ని పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్దనుండి రూ. 1.81 కోట్లు స్వాధీనం చేసుకున్నారు.

# మరోసారి పోలీసులను ఆశ్రయించిన నటి లావణ్య

**హైదరాబాద్,ఫిబ్రవరి4( వెలుతురు):**
నార్సింగి పోలీస్ స్టేషన్‌ను సినీ నటి లావణ్య మరోసారి ఆశ్రయించారు. బిగ్ బాస్ ఫేమ్ ఆర్జే శేఖర్ బాషాపై ఆమె ఫిర్యాదు చేశారు. మస్తాన్ సాయి, శేఖర్ బాషా తనను డ్రగ్స్ కేసులో ఇరికించేందుకు కుట్ర చేశారంటూ ఆమె కంప్లైంట్ ఇచ్చారు. ఈ మేరకు ఆధారాలను సైతం ఆమె పోలీసులకు సమర్పించారు. మస్తాన్ సాయి, శేఖర్ బాషాకు సంబంధించిన ఆడియోలను పోలీసులకు లావణ్య ఇచ్చారు. తనతోపాటు మరో యువతిని సైతం డ్రగ్స్ కేసులో ఇరికించేందుకు వారిద్దరూ ప్రయత్నించారని లావణ్య ఫిర్యాదులో పేర్కొన్నారు.




# జి.ఐ.ఎస్. ఆధారిత మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనలను సిద్ధం చేయాలి

● జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04:**
మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల మున్సిపాలిటీని ప్రభుత్వం కార్పొరేషన్గా మార్చినందున కార్పొరేషన్ పరిధిలో మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు జి.ఐ.ఎస్. ఆధారిత ప్రతిపాదనలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో టౌన్ %ఆ% కంట్రీ ప్లానింగ్ శాఖ-హైదరాబాద్ అదనపు సంచాలకులు రమేష్బాబు, మంచిర్యాల మున్సిపల్ కమీషనర్ శివాజీ లతో కలిసి సంబంధిత అధికారులకు మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనల రూపకల్పనపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల మున్సిపాలిటీని కార్పొరేషన్గా నవీకరించడం జరుగుతుందని, ఈ క్రమంలో డ్రోన్ సర్వే ద్వారా సంబంధిత వివరాలను సేకరించడం జరిగిందని తెలిపారు. సంబంధిత శాఖల ద్వారా కార్పొరేషన్ రూపకల్పనతో పాటు నివాస ప్రాంతాలు, పారిశ్రామికంగా, వ్యాపార పరంగా అభివృద్ధి చెందే ప్రాంతాలను గుర్తించడం జరుగుతుందని, ఆయా ప్రాంతాలలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, బ్రాడ్ నెట్వర్క్, ట్రాఫిక్



ప్లానింగ్, మెడికల్, నీటి వనరులు, పరిశ్రమల స్థాపన ఇతరత్రా అంశాలకు సంబంధించిన వివరాలను సంబంధిత శాఖల నుండి సేకరించడం జరుగుతుందని తెలిపారు. డ్రోన్ సర్వే ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, బేస్మ్యాప్ రూపొందించి సంబంధిత శాఖల ద్వారా వివరాలను సేకరించి పరిశీలించడం జరుగుతుందని, స్టడీ మ్యాప్స్ తయారు చేసి సంబంధిత శాఖలతో సమావేశం నిర్వహించి ముసాయిదా మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రభుత్వ ఆమోదం కోసం ప్రతిపాదించడం జరుగుతుందని తెలిపారు. ఆమోదిత ముసాయిదా ప్లాన న్ను ప్రచురించి అభ్యంతరాలు, ఫిర్యాదులు, సలహాలు స్వీకరించడం జరుగుతుందని, అనంతరం తుది ప్రణాళికను నిర్ధారించి అమలు చేసే దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మాస్టర్ ప్లాన్ సంబంధించి వివరాలతో కూడిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శాఖల వారిగా అందించవలసిన సమాచారం, విధులు, బాధ్యతలు, వివిధ అంశాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఓవరాల్ ఛాంపియన్‌షిప్ లో రామగుండం పోలీస్ కమీషనరేట్ మూడవ స్థానం



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04:**
రాష్ట్రస్థాయి పోలీస్ గేమ్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ లో రామగుండం పోలీస్ కమీషనరేట్ మూడవ స్థానం చేదించింది. కాళేశ్వరం జోన్ పరిధిలో మొత్తం గోల్డ్ మెడల్స్-16, సిల్వర్ మెడల్స్- 24, బ్రాంచ్ మెడల్స్..32, మొత్తం మెడల్స్ -73.. 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 లో పతకాలు సాధించిన కాళేశ్వరం జోన్ పోలీస్ సిబ్బందిని అభినందించిన పోలీస్ కమీషనర్ కరీంనగర్‌లో జరిగిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగిన ఈ క్రీడల్లో కాళేశ్వరం జోన్ కి చెందిన క్రీడాకారులు రామగుండం కమీషనరేట్ గోల్డ్ మెడల్ 11,సిల్వర్ మెడల్స్ 15,కాంస్య పతాకాలు -21 మొత్తం - 48 ములుగు జిల్లా క్రీడాకారులు గోల్డ్ మెడల్స్..3, సిల్వర్ మెడల్స్.. 5, బ్రాంచ్ మెడల్స్ 5 - మొత్తం 13 కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా క్రీడాకారులు గోల్డ్ మెడల్స్ 1, సిల్వర్ - 3 మొత్తం 4, జయశంకర్ భూపాలపల్లి జిల్లా క్రీడాకారులు గోల్డ్ మెడల్- 1, సిల్వర్ మెడల్స్-4, బ్రాంచ్ మెడల్స్ - 3 మొత్తం- 8లి సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి సీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ కాళేశ్వరం జోన్ తరపున ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర స్థాయిలో ఉత్తిమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించినందుకు ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ రాబోయే రోజుల్లో జాతీయస్థాయిలో రాణించి కాళేశ్వరం జోన్ మరియు రామగుండం పోలీస్ కమీషనరేట్ కు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ఐ పతకాలు తకాలి గెలుచుకున్న క్రీడాకారులను అభినందనలు తెలపడం జరిగింది.

**పతకాలు సాధించిన సిబ్బంది వివారాలు :**

అర్చరీ విభాగం లో..
PC-4483 పి.అనిల్ కుమార్ రామగుండం ఆర్చరీ ఇండియన్ 50 మీటర్ల BR0NZE
PC-4483 పి.అనిల్ కుమార్ రామగుండం ఆర్చరీ ఇండియన్ 30 మీటర్ల సిల్వర్
RI ఎం..సంపత్ రామగుండం ఆర్చరీ రికర్వ్ 50 మీటర్ల BR0NZE
RI M.SAMPATH రామగుండం ఆర్చరీ రికర్వ్ 30 మీటర్ల BR0NZE
RI M.SAMPATH రామగుండం ఆర్చరీ రికర్వ్ ఇండివిజువల్ ఎలిమినేషన్ 70 మీటర్ల సిల్వర్
PC-3499 M.ఉదయ్ కిరణ్ రామగుండం ఆర్చరీ కాంపౌండ్ 50 మీటర్ల (సింగిల్) బ్రాంజ్
PC-3499 M.ఉదయ్ కిరణ్ రామగుండం ఆర్చరీ కాంపౌండ్ 50 మీటర్ల (డబుల్) బ్రాంజ్

రెజ్లింగ్ విభాగం లో...
RSI CH రాజేష్ KBM ASF ARM'S రెజ్లింగ్ 100 కిలోల విభాగంలో బంగారం పతకం

అథ్లెటిక్స్ ఫీల్డ్ ఈవెంట్స్..
PC 2830 R. హరీష్ రామగుండం అథ్లెటిక్స్ ఫీల్డ్ ఈవెంట్స్ ట్రిపుల్ జంప్ గోల్డ్ మెడల్
WPC 1270 D. రజిత J.S. BHPL అథ్లెటిక్స్ ట్రాక్ ఈవెంట్స్
4ఐ400 మీటర్లు (టీమ్ ఈవెంట్) గోల్డ్ మెడల్
WPC-4689 జి. సాయి ప్రవళిక రామగుండం అథ్లెటిక్స్ ట్రాక్ ఈవెంట్స్
4×400 మీటర్లు (టీమ్ ఈవెంట్) గోల్డ్ మెడల్
WPC-865 జె.పూజ ములుగు అథ్లెటిక్స్ ట్రాక్ ఈవెంట్స్
4ఐ400 మీటర్లు (టీమ్ ఈవెంట్) గోల్డ్ మెడల్
WPC-828 టి. అనుష ములుగు అథ్లెటిక్స్ ట్రాక్ ఈవెంట్స్
4ఐ400 మీటర్లు (టీమ్ ఈవెంట్) గోల్డ్ మెడల్
WPC-867 ఎస్. సరస్వతి ములుగు అథ్లెటిక్స్ ట్రాక్ ఈవెంట్స్
400 మీటర్లు బంగారం



బాస్కెట్ బాల్ విభాగం లో సిల్వర్ మెడల్ ..
ఎస్పీ శబరీష్, ఐపీఎస్., ములుగు
ACP సి. ప్రతాప్ రామగుండం
CI ఎన్. వెంకటేశ్వర్లు జె.ఎస్. బిహెచ్‌పిఎల్
జి. అజయ్ బాబు రామగుండం
బి. కృష్ణ రామగుండం
పిసి-216 జె. హరిష్ ములుగు
పిసి-4381 కె. శివ కృష్ణ రామగుండం
పిసి-4712 టి. శశిదర్ జె.ఎస్.
పిసి-1232 ఎండి. రమీజ్ హుస్సేన్ జె.ఎస్. భూపాలపల్లి

బాక్సింగ్ విభాగం లో...
PC-4402 R. వినోద్ కుమార్ J.S. BHPL బాక్సింగ్ 60 నుండి 65 కిలోలు బ్రాంజ్ మెడల్
PC-4802 G. రామ కృష్ణ J.S. BHPL బాక్సింగ్ 65 నుండి 70 కిలోలు బ్రాంజ్ మెడల్

సైకిలింగ్ విభాగంలో...
RSI CH. రాజేష్ కెబిఎం ఎఎస్ఎఫ్ సైక్లింగ్ ఇండియన్ సైక్లింగ్ రేస్ 20 కి.మీ. గేర్ లేకుండా బ్రాంజ్ మెడల్

జిమ్నాస్టిక్స్ విభాగం లో..
PC-3499 M ఉదయ్ కిరణ్ రామగుండం జిమ్నాస్టిక్స్ ఉపకరణం ఫ్లోర్ సిల్వర్ మెడల్
PC-3499 M ఉదయ్ కిరణ్ రామగుండం జిమ్నాస్టిక్స్ ఉపకరణం పమ్మెల్ హార్స్ గోల్డ్మెడల్
PC-4483 పి.అనిల్ కుమార్ రామగుండం జిమ్నాస్టిక్స్ ఉపకరణం పమ్మెల్ హార్స్ BR0NZE
PC-3499 M ఉదయ్ కిరణ్ రామగుండం జిమ్నాస్టిక్స్ వాల్టింగ్ టేబుల్ గోల్డ్
PC-3499 M ఉదయ్ కిరణ్ రామగుండం జిమ్నాస్టిక్స్ సమాంతర బార్లు బంగారం
PC-3499 M ఉదయ్ కిరణ్ రామగుండం జిమ్నాస్టిక్స్ ఓవర్ ఆల్ ఛాంపియన్‌షిప్ ఓవర్ ఆల్ ఛాంపియన్‌షిప్
WPC-4554 జాహ్నవి రామగుండం జిమ్నాస్టిక్స్ వాల్టింగ్ టేబుల్ బ్రాంజ్ మెడల్

జూడో విభాగం లో...
HC-721 అమిత్ కుమార్ సింగ్ ములుగు జూడో 60 కిలోల వరకు బ్రాంజ్ మెడల్
PC-70 M. నాగరాజు ములుగు జూడో
73 కిలోల కంటే ఎక్కువ నుండి 81 కిలోల వరకు బ్రాంజ్ మెడల్
HC-1014 A. రాజు రామగుండం జూడో 81 కిలోల కంటే ఎక్కువ నుండి 90 కిలోల వరకు బ్రాంజ్ మెడల్
HC-3408 A. రమేష్ రామగుండం జూడో 90 కిలోల కంటే ఎక్కువ నుండి 100 కిలోల వరకు బ్రాంజ్ మెడల్
PC-4340 SK.షాహభాజ్ రామగుండం కరాటే వ్యక్తిగత కుమైట్ 60 కిలోల వరకు బ్రాంజ్ మెడల్
PC1203 P.NAVEEN J.S. BHPL కరాటే వ్యక్తిగత కుమైట్ 67 కిలోల సిల్వర్ మెడల్
RI J. సంతోష్ ములుగు కరాటే వ్యక్తిగత కుమైట్ 75 కిలోల బ్రాంజ్ మెడల్

స్విమ్మింగ్ విభాగం లో...
PC-1100 G. రాజమౌళి రామగుండం స్విమ్మింగ్ 200 మీటర్ల ఫ్రీస్టైల్ సిల్వర్ మెడల్
PC-4582 MD. ఫయాజ్ రామగుండం స్విమ్మింగ్ 200 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ సిల్వర్ మెడల్
HC-2831 A. లక్ష్మీ నారాయణ రామగుండం స్విమ్మింగ్ 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ బ్రాంజ్ మెడల్
PC-4582 MD. ఫయాజ్ రామగుండం స్విమ్మింగ్ 100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ బ్రాంజ్ మెడల్
PC-298 MD. ARIF PASHA రామగుండం స్విమ్మింగ్ 100 బటర్ ఫ్లై బ్రాంజ్ మెడల్
HC-2831 A. లక్ష్మీ నారాయణ రామగుండం స్విమ్మింగ్ 200 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ బ్రాంజ్ మెడల్
PC4582 MD. FAYAZ రామగుండం స్విమ్మింగ్ 4 ఐ 100 మీటర్ల మిడ్లీ రిలే (టీమ్ ఈవెంట్) సిల్వర్ మెడల్
PC-298 MD. ARIF PASHA రామగుండం స్విమ్మింగ్ 4 ఐ 100 మీటర్ల మిడ్లీ రిలే (టీమ్ ఈవెంట్) సిల్వర్ మెడల్
HC-2831 A. లక్ష్మీ నారాయణ రామగుండం స్విమ్మింగ్ 4 ఐ 100 మీటర్ల మిడ్లీ రిలే (టీమ్ ఈవెంట్) సిల్వర్ మెడల్
PC-1266 MD. జునైద్ రామగుండం
PC-1266 MD. జునైద్ రామగుండం స్విమ్మింగ్ 50 మీటర్ల ఫ్రీస్టైల్ గోల్డ్ మెడల్
HC-2831 A. లక్ష్మి నారాయణ రామగుండం స్విమ్మింగ్ 50 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ సిల్వర్ మెడల్
PC-4582 MD. ఫయాజ్ రామగుండం స్విమ్మింగ్ 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ BR0NZE మెడల్
PC-4582 MD. ఫయాజ్ రామగుండం స్విమ్మింగ్
4 ఐ 100 మీటర్ల ఫ్రీ స్టైల్ రిలే (టీమ్ ఈవెంట్) గోల్డ్
HC-2831 ఎ. లక్ష్మి నారాయణ రామగుండం
PC-1100 జి. రాజమౌళి రామగుండం
PC-1266 MD. జునైద్ రామగుండం స్విమ్మింగ్
4 ఐ 100 మీటర్ల ఫ్రీ స్టైల్ రిలే (టీమ్ ఈవెంట్) గోల్డ్ మెడల్

TAEKWONDO....
PC-3916 S. వినయ్ కుమార్ KBM ASF TAEK-WONDO
63 కిలోల కంటే ఎక్కువ నుండి 68 కిలోల BR0NZE
PC-2026 B. రాజ్ కుమార్ J.S. BHPL టైక్వాండో
74కిలోల BR0NZEతో సహా 68 కిలోల కంటే ఎక్కువ

రెజ్లింగ్ విభాగం లో...
HC-1014 A. రాజు రామగుండం రెజ్లింగ్ ఫ్రీ స్టైల్ 86 కిలోల BR0NZE మెడల్
పిసి-3408 ఎ. రమేష్ రామగుండం రెజ్లింగ్ ఉచిత శైలి 92 కిలోల BR0NZE మెడల్
RSI CH రాజేష్ KBM ASF రెజ్లింగ్ ఉచిత శైలి 97 కిలోల BR0NZE మెడల్
RSI N. అశోక్ ములుగు రెజ్లింగ్ గ్రీకో రోమన్ 60 కేజీలు BR0NZE మెడల్
HC-721 అమిత్ సింగ్ ములుగు రెజ్లింగ్ గ్రీకో రోమన్ 63 కేజీలు బ్రాంజ్ మెడల్
RSI రాకేష్ ములుగు రెజ్లింగ్ గ్రీకో రోమన్ 77 కేజీల వెండి మెడల్
HC-901 S తిరుపతి రామగుండం రెజ్లింగ్ గ్రీకో రోమన్ 87 కేజీలు BR0NZE మెడల్

యోగ విభాగం లో...
WPC-09 కె. శ్రీలత రామగుండం యోగా 35-45 సంవత్సరాల వెండి పతకం
PC-3499 M. ఉదయ్ కిరణ్ రామగుండం యోగా 35-45 సంవత్సరాల బంగారం పతకం

బాడ్మింటన్ విభాగం లో...
RI T. దామోదర్ రామగుండం బాడ్మింటన్ సింగిల్స్ 45ం వయస్సు BR0NZE మెడల్
RI T. దామోదర్ రామగుండం బాడ్మింటన్ డబుల్స్ 45ం వయస్సు BR0NZE మెడల్
HC-2685 CH. ఓదేలు రామగుండం బాడ్మింటన్ డబుల్స్ 45ం వయస్సు BR0NZE మడల్
PC-21 V. అనిల్ ములుగు బాడ్మింటన్ మిక్స్ డబుల్స్ ఓపెన్ సిల్వర్ మెడల్
WPC-828 T. అనుష ములుగు బాడ్మింటన్ మిక్స్ డబుల్స్ ఓపెన్ సిల్వర్ మెడల్

ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఇన్స్పెక్టర్ లు అజయ్ బాబు, కృష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, మల్లేశం , సంపత్, సీసీ హరీష్, పతకాలు సాధించిన క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



## మా ఇంట్లో రేవంత్‌రెడ్డి ఫొటో లేదు


- ఇంకా కేసీఆర్ ఫొటోనే ఉంది
- హైడ్రా తీరుపై మరోసారి మండిపడ్డ దానం నాగేందర్



**హైదరాబాద్,ఫిబ్రవరి4( వెలుతురు):**
ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాపై పలు సందర్భాల్లో నోరువిప్పారు. హైడ్రా వల్ల పేదల జీవితాలు ఆగం అవుతున్నాయని, పిల్లల పుస్తకాలు, సామగ్రి బయటపడేయడంతో బాధకలుగుతుందని అప్పట్లో ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తాజాగా మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. "నేను పోలీసులతో, హైడ్రా విషయంలో కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తే లేదు. మా ఏరియాకు వస్తే ఊరుకునేది లేదని రంగనాథ్‌కు చెప్పిన. పేదల ఇండ్లను కూలుస్తాం అంటే ఊరుకోను. అవసరమైతే జైలుకు పోతా కానీ కాంప్రమైజ్ కాను. నా ఇంట్లో వైఎస్, కేసీఆర్ ఫొటోలు ఉన్నాయి. రేవంత్ రెడ్డి ఫొటో ఇంకా రాలేదు" అంటూ దానం నాగేందర్ వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడీ వ్యాఖ్యలు సొంత పార్టీలో పెను సంచలనంగా మారాయి. అధికార పార్టీలో ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దానం వ్యవహరిస్తున్న తీరుపై పార్టీ నేతలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే చింతల్ బస్తీ కూల్చివేతలకు సంబంధించి దానం వ్యవహారతీరును పరిశీలిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ తెలిపారు. తాజాగా మరోసారి అధికారులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలతో పాటు రేవంత్ రెడ్డి ఫొటో విషయంలో ఆయన తీరుపై కాంగ్రెస్ పెద్దల నుంచి రియాక్షన్ ఎలా ఉంటుందో చూడాలి. కాగా.. ఆపరేషన్ రోప్‌లో భాగంగా ఇటీవలకాలంలో చింతల్‌బస్తీలో అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు గుర్తించి కూల్చివేతలు చేపట్టారు. స్థానికుల సమాచారం మేరకు అక్కడకు చేరుకున్న ఎమ్మెల్యే.. అధికారులపై విరుచుకుపడ్డారు. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడి నుంచి ఇక్కడికి బతకాడానికి వచ్చి.. ఇక్కడే ఉన్న మమ్మల్ని బతకనివ్వరా అంటూ ప్రశ్నించారు. వెంటనే కూల్చివేతలను నిలిపివేయాలంటూ ఎమ్మెల్యే దానం నాగేందర్ హెచ్చరించడంతో అధికారులు అక్కడి నుంచి వెనుదిరిగారు. కానీ దానం చేసిన మాస్ వార్నింగ్ సంచలనం రేపింది.

## చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వంతో రిటైర్మెంట్ ఉద్యోగులకు ఇబ్బందులు

- కనీసం హాస్పిటల్‌కు వెళ్లామన్న డబ్బుల్లేని పరిస్థితి : హరీశ్‌రావు



**హైదరాబాద్,ఫిబ్రవరి4( వెలుతురు):**
చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రతి ఒక్కరు ఇబ్బందులు పడుతున్నారని, దీనిలో భాగంగానే రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులూ తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. ఈ పోలీస్ అధికారి ఆవేదన చూస్తే హృదయం కలచివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 30 ఏళ్లకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించిన ఠాగూర్ నారాయణ సింగ్ ఇలాంటి పరిస్థితుల్లో ఉండటం చాలా బాధాకరమని హరీష్‌రావు వాపోయారు. ఒకవైపు ఆ అధికారి రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, మరోవైపు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక ఆర్థిక సమస్యలు చుట్టుముట్టి ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరోగ్య భద్రత కార్డుతో చికిత్స చేయించుకుందామని ఆస్పత్రికి వెళ్తే ఆ కార్డు చెల్లదని పంపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం ఈ విశ్రాంత పోలీసు ఉద్యోగికి శాపంగా మారిందని హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఒక నారాయణ సింగ్ సమస్య కాదని.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రిటైర్డ్ అయిన 8000 మంది ప్రభుత్వ ఉద్యోగుల జీవన్మరణ సమస్య అని చెప్పారు. రేవంత్ రెడ్డికి ఉద్యోగుల పట్ల ఏమాత్రం ప్రేమ ఉన్న వెంటనే ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వైద్యసేవలు పొందడంలో అంతరాయం కలగకుండా ఈహెచ్ఎస్, పోలీస్ ఆరోగ్య భద్రత కార్డులు ఆస్పత్రుల్లో పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

## హిందూ ధర్మాలు, ఆలయాలు కాపాడటమే సీఎం చంద్రబాబు లక్ష్యం


- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**అమరావతి,ఫిబ్రవరి4( వెలుతురు):**
హిందూ ధర్మాలు, ఆలయాలను కాపాడాలనేది సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచన అని ఏపీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. హిందువులకు ఆరాధ్య దైవమైన శ్రీ సూర్యనారాయణ స్వామి పండుగే రథసప్తమి అని చెప్పారు. భూప్రపంచానికి సూర్యోదయంతోనే వెలుగులు నిండుతాయని అన్నారు. సీఎం చంద్రబాబు సూచనతో అరసవెల్లిలో జరిగే రథసప్తమి వేడుకలను, రాష్ట్రంలో జరిగే వేడుకలను ఈ ఏడాది రాష్ట్ర పండుగగా గుర్తించామని అన్నారు. అరసవెల్లిలో జరిగే వేడుకల్లో సీఎం చంద్రబాబు పట్టవస్త్రాలు సమర్పించాల్సి ఉందని... కానీ ఎన్నికల కోడ్ వల్ల అధికారులనే పట్టువస్త్రాలు సమర్పించాల్సిందిగా ఆదేశాలిచ్చామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గుర్తుచేశారు. నెల్లూరు మూలాపేట శివాలయంలోని సూర్యభగవానుడికు ప్రత్యేక పూజలు నిర్వహించామని అన్నారు. అనాధిగా తమ కుటుంబం రథసప్తమి పూజలు నిర్వహిస్తుందని వివరించారు. రాష్ట్రంలో పలు ఆలయాల పుననిర్మాణానికి నిధుల కేటాయింపులు జరుగుతున్నాయన్నారు. నెల్లూరు జిల్లాలో 18 ఆలయాల పున నిర్మాణాలకు రూ.38కోట్ల నిధులు విడుదలయ్యాయని ప్రకటించారు. మహాశివరాత్రి రోజున శ్రీశైలం, మహానంది, శ్రీకాళహస్తి, దాక్షారామంలో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామన్నారు. మూలాపేట శివాలయం అభివృద్ధికి మంత్రి నారాయణతో కలిసి ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. ఏపీలో రాతికట్టడాలకు గత జగన్ ప్రభుత్వంలో రంగులు వేయడం వల్ల పవిత్రతను కోల్పోయాయని తెలిపారు. ఆ రంగులు తొలగించి, వాటిని కాపాడుతామన్నారు. చరిత్ర, పవిత్రతను భవిష్యత్తు తరాలకు అందిస్తామని చెప్పారు. అందుకు ఎన్ని నిధులైనా ఖర్చు చేస్తాం. భక్తులు తమ ప్రభుత్వానికి అండగా ఉన్నారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

# తిరుపతి డిప్యూటీ మేయర్‌గా ఆర్సీ మునికృష్ణ

- టీడీపీకి 26, వైసీపీకీ 21 ఓట్లు

**అమరావతి,ఫిబ్రవరి4( వెలుతురు):**
తిరుపతి డిప్యూటీ మేయర్‌గా ఆర్సీ మునికృష్ణ ఎన్నికయ్యారు. తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా 26.. వైఎస్సార్‌సీపీకి 21 ఓట్లు పోలయ్యాయి. ఈ సందర్భంగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్ మాట్లాడుతూ డిప్యూటీ మేయర్ ఎన్నికలో కూటమి విజయం సాధిస్తుందని నిన్ననే చెప్పామని అనుకున్నది సాధించామని అన్నారు. నిన్న తమ కార్పొరేటర్లు నలుగురిని వైఎస్సార్‌సీపీ నేతలు అడ్డుకుని, కిడ్నాప్ చేశారని.. కిడ్నాప్ అయిన వారందరూ తిరిగి వచ్చేశారని తెలిపారు. మంగళవారం జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమి 26 ఓట్లతో విజయం సాధించిందన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు అడ్డదారిన గెలవాలని చూశారని.. దానిని తిప్పి కొట్టామని ఆరణి శ్రీనివాస్ చెప్పారు. శ్రీవారి ఆశీస్సులతో ఎన్డీయే కూటమి అభ్యర్థి మునికృష్ణ ఎన్నిక లాంఛనంగా గెలుపొందారని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మునికృష్ణ మాట్లాడుతూ.. 26 మంది సభ్యులు తనకు ఓట్లు వేసి డిప్యూటీ మేయర్‌గా ఎన్నుకున్నారని సంతోషం వ్యక్తం చేశారు. తనకు ఓట్లు వేసి గెలిపించిన కార్పొరేటర్లకు, అండగా నిలిచిన ఎమ్మెల్యేకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అలాగే స్థానిక మంత్రి, తనకు మద్దతు తెలిపిన ఇతర నాయకులకు మనికృష్ణ ధన్యవాదాలు తెలిపారు. తిరుపతి అభివృద్ధికి కృషి చేస్తామని, కూటమి నేతలను కలుపుకుని తిరుపతిలో ఎక్కడా ఏ ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేస్తామని చెప్పారు. కాగా తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నిక ఎంతో ఉత్కంఠభరితంగా జరిగింది. సోమవారం జరగాల్సిన ఎన్నిక వాయిదా పడింది. అలాగే మంగళవారం కూడా ఏం జరుగుతుందో అన్న ఉత్కంఠ నెలకొంది. ప్రశాంతంగానే ఓటింగ్ జరిగింది. చివరికి కూటమి అభ్యర్థి గెలుపుతో కథ సుఖాంతమైంది. 47 మంది కార్పొరేటర్లు, ముగ్గురు ఎక్స్ ఆఫిషియో నెంబర్లు.. మొత్తం 50 మంది. అయితే ఓటింగ్‌లో 48 మంది పాల్గొన్నారు. ఇద్దరు అనారోగ్యంతో రాలేకపోయారు. దీంతో ఓటింగ్ నిర్వహించిన ఎన్నికల అధికారి ముందు వైఎస్సార్‌సీపీ వాళ్లు చేతులెత్తాలని కోరగా 21 మంది చేతులెత్తారు. తర్వాత కూటమి నేతలు 26 మంది చేతులెత్తారు. దీంతో కూటమి అభ్యర్థి మునికృష్ణ డిప్యూటీ మేయర్‌గా గెలుపొందినట్లు అధికారి ప్రకటించారు. కాగా డిప్యూటీ మేయర్ ఎన్నిక సోమవారం జరగాల్సి ఉంది. కోరం లేక ఎన్నికను అధికారులు వాయిదా వేశారు. ఆదివారం రాత్రి నుంచి తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికపై హై డ్రామా కొనసాగింది. ఆదివారం రాత్రి టీడీపీ శిబిరంపై వైఎస్సార్‌సీపీ నేతలు దౌర్జన్యానికి దిగారు. కార్పొరేటర్‌ను వైఎస్సార్‌సీపీ నేత భూమన లాక్కెళ్లినట్లు టీడీపీ నేతలు ఆరోపించారు. కోరం 25 మంది ఉండాలి. అయితే 22 మంది మాత్రమే ఉన్నారు. దీంతో అధికారులు ఎన్నికల నిబంధనల మేరకు ఎన్నికను మంగళవారం నాటికి వాయిదా వేశారు. దీంతో మంగళవారం గట్టి బందోబస్తు మధ్య డిప్యూటీ మేయర్ ఎన్నిక నిర్వహించారు. మరోవైపు తిరుపతిలో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు తిరుగుబాటు చేశారు. కొంతమంది కూటమిలో చేరారు. పాలనలో తమకు స్వేచ్ఛలేదని కూటమిలో చేరడంవల్ల తమకు గౌరవం పెరిగిందని కార్పొరేటర్లు అన్నారు.



# ఘనంగా రథసప్తమి వేడుకలు

**అమరావతి,ఫిబ్రవరి4( వెలుతురు):**
రథసప్తమి పర్వదినం సందర్భంగా శ్రీకాకుళం, అరసవెల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వినయ్ చంద్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్వామివారి నిజరూప దర్శనం చేసుకున్నారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తెలుగు ప్రజలకు రథసప్తమి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారి రాష్ట్ర పండుగగా రథసప్తమి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు జిల్లాపై ఉన్న అభిమానంతో ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసామన్నారు. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్వామివారి నిజరూప దర్శనం భక్తులకు కల్పిస్తున్నారని, ఆదిత్యుడి దర్శనం కోసం సోమవారం రాత్రి నుంచే ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారని.. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయన్నారు. మూడు రోజుల పాటు జరుగుతున్న ఉత్సవాలతో శ్రీకాకుళం పట్టణానికి కొత్త శోభ వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఆరోగ్య ప్రదాత దర్శనం కోసం వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తున్నారన్నారు. ఆలయం అభివృద్ధికి చర్యలు చేపట్టామని, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి అరసవెల్లి ఆలయాన్ని ప్రసాదం స్కీమ్‌లో చేరుస్తామని చెప్పారు. సూర్య భగవానుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రాచీన దేవాలయాలను కాపాడుకోవాలి అన్నదే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. శ్రీకాకుళం జిల్లా చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా కార్యక్రమం చేయాలనే ఆలోచనతో పకడ్బంధిగా చేశామని చెప్పారు.కాగా అరసవల్లి సూర్యనారాయణ స్వామి నిజరూప దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. ప్రభుత్వ చేసిన ఏర్పాట్లపై వారు ఆనందం వ్యక్తం చేశారు. స్వామివారిని గాయని మంగ్లీ, ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, మామిడి గోవిందరావు తదితరులు దర్శించుకున్నారు. కాగా తిరుమలలో రథసప్తమి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. రథసప్తమి సందర్భంగా మంగళవారం సప్త వాహనాలపై కోనేటిరాయుడు భక్తులకు దర్శనమివ్వనున్నారు. వాహనసేవలను తిలకించెందుకు వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని టీటీడీ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. గ్యాలరీలలో వేచి వుండే భక్తులు ఇబ్బందులు పడకుండా తిరు వీధుల్లోని గ్యాలరీల్లో జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశారు. గ్యాలరీల్లో నిరంతరాయంగా భక్తులకు అన్నపానీయాల సరఫరాకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్యాలరీల్లోకి చేరుకోలేని భక్తులు.. వాహనసేవలను తిలకించేందుకు తిరుమాడ వీధులకు వెలుపల అధికారులు ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు.



# టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలకు మార్గం సుగమం

**హైదరాబాద్,ఫిబ్రవరి4( వెలుతురు):**
తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ప్రారంభమైంది. కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై చర్చ మొదలైంది. సామాజిక, ఆర్థిక సర్వే నివేదికలు ఉభయసభల ముందుకు తీసుకొచ్చింది ప్రభుత్వం. తెలంగాణ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కులగణన రిపోర్ట్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, కులసర్వే నివేదిక సమగ్ర ఇంటింటి కులసర్వే నిర్వహించాలని 2024 ఫిబ్రవరిలో ప్రభుత్వ నిర్ణయం తీసుకుందన్నారు. బీసీ లెక్కలు తేల్చి వారికి అవకాశాలు కల్పిస్తామని రాహుల్ గాంధీ పాదయాత్రలో హామీ ఇచ్చారని.. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం మేము కుల గణన చేపట్టామన్నారు. మంత్రి ఉత్తమ్ నేతృత్వంలో కమిటీ వేసి ప్రక్రియను ముందుకు తీసుకువెళ్ళామని తెలిపారు. కర్నాటక, బిహార్ సహా వివిధ సర్వేలను అధ్యయనం చేశామని తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం సర్వే చేపట్టామని చెప్పారు. తెలంగాణ వ్యాప్తంగా ఈ సర్వేను నిర్వహించామన్నారు. సర్వేల తయారీలో వివిధ సంఘాలు, మేధావుల అభిప్రాయాలు తీసుకున్నామని.. 75 అంశాల ప్రాతిపదికగా సర్వేను నిర్వహించామని చెప్పారు. నవంబర్ 9 నుంచి 50 రోజుల పాటు సర్వే నిర్వహణ జరిగిందని తెలిపారు. తెలంగాణలో 1.12 కోట్ల కుటుంబాల సర్వే జరిగిందని వెల్లడించారు. పట్టణాల్లో 45.15 లక్షల కుటుంబాల్లో సర్వే జరుగగా.. గ్రామాల్లో 66.39 లక్షల కుటుంబాల్లో సర్వే జరిగిందన్నారు. కులసర్వే డేటాను సంక్షేమ విధానాల తయారీకి వాడుతామని సీఎం తెలిపారు. పకడ్బంధీగా కులగణన నిర్వహించామని.. ఇందు కోసం రూ.161 కోట్లు ఖర్చు చేసి సర్వే చేశామన్నారు. ఇది ఒక మోడల్ డాక్యుమెంట్‌గా పనిచేస్తుందని తెలిపారు. పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించేందుకు కేబినెట్ ఆమోదం తరువాత సభలో ప్రవేశపెట్టామన్నారు . విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ అవకాశాలు కల్పించడానికి సర్వే పని చేయాలన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వాన్ని అన్ని పార్టీలు అభినందించాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతీ గ్రామంలో, తండాల్లో ఎన్యూమరేటర్లు పకడ్బందీగా వివరాలు సేకరించారని తెలిపారు. ప్రతీ 150 ఇండ్లను ఒక యూనిట్‌గా గుర్తించి ఎన్యూమరేటర్లను కేటాయించి వివరాలు సేకరించామని 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజులు కష్టపడి ఈ నివేదికను రూపొందించారని చెప్పారు. 56 శాతం ఉన్న బీసీలకు సముచిత గౌరవం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచేలా నివేదికను రూపొందించడానికి కృషి చేసిన అందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు.




### సర్వే లెక్కల ప్రకారం..

తెలంగాణలో ఎస్సీలు 17.43 శాతం, సర్వే ప్రకారం ఎస్సీలు 61,84,319 మంది, బీసీలు (ముస్లిం మైనార్టీ మినహా) 46.25 శాతం, బీసీలు (ముస్లిం మైనార్టీ మినహా) 1,64,09,179 మంది, ఎస్టీలు 37,05,929 మంది 10.45 శాతం. ముస్లిం మైనార్టీలు 44,57,012 మంది 12.55 శాతం. ముస్లిం మైనార్టీల్లో బీసీలు 35,76,588 మంది 10.08 శాతం. ముస్లిం మైనార్టీల్లో బీసీలు 8,80,424 మంది 2.48 శాతం. ఓసీలు 56,01,539, మంది 15.79 శాతం, ముస్లిం మైనార్టీలు మినహా ఓసీలు 47,21,115 మంది 13.31 శాతం, ఎస్టీలు 37,05,929 మంది 10.45 శాతం, ముస్లిం మైనారిటీ ఓసీలు 8,80,242 మంది 2.48 శాతం ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# ఎంఎంటీఎస్ ప్రయాణికులకు గుడ్‌న్యూస్

**హైదరాబాద్,ఫిబ్రవరి4( వెలుతురు):**
ప్రయాణికులకు దక్షిమ మధ్య రైల్వే ఓ గుడ్ న్యూస్ చెప్పింది. ఇప్పటికే చర్లపల్లి నుంచి పలు రైళ్లు నడుస్తుండగా.. త్వరలో ఎంఎంటీఎస్ సర్వీస్ లను మరింత పెంచనున్నట్టు సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ప్రకటించారు. ప్రస్తుతం చర్లపల్లి నుంచి ఒక ఎంఎంటీస్ నడుస్తుండగా.. మరో 4, 5 నెలల్లో ఈ సర్వీసులను మరిన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికలు చేస్తున్నామన్నారు. సికింద్రాబాద్ – గుంటూరు మార్గంలో డబ్లింగ్ పూర్తయితే మరికొన్ని రైళ్లు నడిపే వెసులుబాటు ఉంటుందని, మరో పక్క ఎక్స్ ప్రెస్ రైళ్లలోనూ జనరల్ బోగీల సంఖ్యను దశలవారీగా పెంచేందుకు పనులు సాగుతున్నాయని తెలిపారు. రైల్ నిలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్.. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి పనుల నేపథ్యంలో 10 జతల రైళ్లను తరలించనున్నామని తెలిపారు. ఈ రైళ్లకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులుంటాయన్నారు. హైదరాబాద్ స్టేషన్, కాచిగూడ, సికింద్రాబాద్ స్టేషన్ పునరాభివృద్ధి పనులతో తలెత్తే ఒత్తిడిని తగ్గించేందుకు మరిన్ని రైళ్లను చర్లపల్లి నుంచి నడపాలని నిర్ణయించామని చెప్పారు. ప్రయాణికుల డిమాండ్ కు అనుగుణంగా చర్లపల్లి నుంచి మరిన్ని ఎంఎంటీఎస్ లు నడుపుతామని స్పష్టం చేశారు. చార్మినార్, గోరఖ్ పూర్ ఎక్స్ ప్రెస్ లను మార్చి నుంచి నడుపుతామని, మే నెలాఖరుకల్లా మరో 8 జతల రైళ్లను నడిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని జైన్ చెప్పారు. ఘట్ కేసర్ – యాదాద్రి ఎంఎంటీఎస్ లైన్ కోసం రూ.650 కోట్లు ఖర్చవుతుందని, దీనికి సంబంధించిన డీపీఆర్ ఇప్పటికే సిద్ధం చేశామని జైన్ అన్నారు. త్వరలో ఈ పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. ఎంఎంటీఎస్ రెండో దశకు సంబంధించి, తెలంగాణ ప్రభుత్వం రూ.491 కోట్లు బకాయి పడిందని తెలిపారు. ప్రస్తుతం మౌలాలి నుంచి ఘట్‌కేసర్ వరకు ఎంఎంటీఎస్ ట్రైన్లు అందుబాటులో ఉన్నాయి. అక్కడి నుంచి యాదగిరిగుట్టకు కొత్తగా మూడో లైను వేయాల్సి ఉంది. ఇది పూర్తయితే కేవలం రూ.20 ఛార్జీతో హైదరాబాద్ నుంచి యాదగిరిగుట్టకు చేరుకోవచ్చు. ఇక రాష్ట్రంలో చేపట్టిన అమృత్ స్టేషన్ల అభివృద్ధి పనులు వచ్చే ఏడాది చివరి వరకు పూర్తవుతాయన్నారు. పింక్ బుక్ ను పార్లమెంటులో ఇంకా ప్రవేశపెట్టకపోవడంతో రైల్వే బడ్జెట్ కేటాయింపుల వివరాలను ఇప్పుడే వెల్లడించలేమని జైన్ చెప్పారు. ప్రాజెక్టులు, సర్వేలు, డీపీఆర్ లు, సౌకర్యాలు వంటి అంశాలన్నీ పింక్ బుక్ లోనే ఉంటాయన్నారు. ఇక ఈసారి రైల్వే బడ్జెట్‌లో తెలుగు రాష్ట్రాలకు భారీగానే కేటాయింపులున్నాయి. ఏపీకి రూ.9.417 కోట్లు, తెలంగాణకు రూ.5,337 కోట్లు కేటాయించామని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ క్రమంలోనే కాజీపేటలో రైల్వే ప్రొడక్షన్ యూనిట్ ఏర్పాటు చేస్తామన్నారు.





# వరుస సినిమాలతో ప్రభాస్ బిజీ

రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైనప్ చేసి బిజీగా ఉన్నాడు. రీసెంట్ డేస్ లో వరుస హిట్స్ తో దూసుకుపోతున్నాడు. దాదాపు ఆరేళ్ళ తర్వాత సలార్ సినిమాతో సూపర్ హిట్ ఆ అందుకున్నాడు ప్రభాస్. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఈ సినిమా యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కింది. ఈ సినిమాలో మరో హీరోగా మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటించాడు. ఈ సినిమా తర్వాత ప్రభాస్ కల్కి సినిమాతో మరో హిట్ అందుకున్నాడు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన కల్కి సినిమా ఏకంగా వెయ్యికోట్లకు పైగా వసూల్ చేసింది. ఇక ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైనప్ చేశారు. ఇక ప్రభాస్ లైనప్ చేసిన సినిమాల్లో సలార్ 2, కల్కి 2, రాజా సాబ్, ఫౌజీ, స్పిరిట్ సినిమాలను లైనప్ చేశారు. ఇదిలా ఉంటే ప్రభాస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సెలబ్రెటీలందరూ ప్రభాస్ ను తెగ పొగిడేస్తుంటారు. ప్రభాస్ మంచితనం గురించి.. ప్రభాస్ పంపించే ఫుడ్ గురించి ఎప్పుడు మాట్లాడుతూ ఉంటారు. తాజాగా నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రభాస్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ ప్రభాస్ పై ప్రశంసలు కురిపించారు. అలాగే పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ.. ప్రభాస్ చాలా మంచి వ్యక్తి. అతనికి చిన్న చిన్న ఆనందాలు ఎక్కువ ఇష్టం. స్టార్ డమ్ గురించి అస్సలు పట్టించుకోడు. సోషల్ మీడియాకు చాలా దూరంగా ఉంటాడు. ఇన్ స్టా గ్రామ్ లో ప్రభాస్ అకౌంట్ నుంచి షేర్ అయ్యే పోస్ట్ లు కూడా ప్రభాస్ షేర్ చేసేవి కాదు. ఈ మాట చెప్పి మీ అందరినీ నిరాశ పరిచినందుకు క్షమించండి అని అన్నారు పృథ్వీరాజ్. ప్రభాస్ ఎక్కువగా ఫామ్‌హౌస్‌లో సంతోషంగా ఉంటాడు. ఎక్కడైనా మొబైల్ పనిచేయని ప్రాంతానికి వెళ్దాం అని ఎప్పుడూ అడుగుతుంటాడు. అంత పెద్ద స్టార్ అయ్యుండి చిన్న చిన్న ఆనందాలను ఇష్టపడటం చూస్తుంటే ఆశ్చర్యంగా అనిపిస్తుంది అని అన్నారు. అలాగే సలార్ 2 త్వరలోనే ఈ సినిమా రానుందని అన్నారు. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో వస్తున్న లూసిఫర్2: ఎంపురాన్ కూడా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుందని అన్నారు.


# పెళ్లి పీటలెక్కనున్న పార్వతి నాయర్



మలయాళ ప్రముఖ హీరోయిన్ పార్వతి నాయర్ త్వరలోనే పెళ్లిపీటలెక్కనుంది. ఓ వ్యాపార వేత్తతో కలిసి ఆమె ఏడడుగులు నడవనుంది. చెన్నైకి చెందిన వ్యాపారవేత్త ఆశ్రిత్ అశోక్ తో ప్రేమలో ఉన్న ఆమె త్వరలోనే ఏడడుగులు వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. అంతేకాదు తమ నిశ్చితార్థం జరిగినట్లు సోషల్ మీడియాలో ఫొటోలను కూడా షేర్ చేసింది. దీంతో కొద్ది క్షణాల్లోనే ఈ ఫొటోలు వైరల్ గా మారాయి. కుటుంబ సభ్యులతో పాటు పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు పార్వతి నాయర్– అశోక్ లకు అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు. 'మైసూర్ శాండల్' సోప్ బ్రాండ్ అంబాసిడర్‌గా పార్వతి నాయర్ పేరు మార్మోగిపోయింది. ఇప్పటి వరకు సుమారు 30కి పైగా చిత్రాల్లో నటించిందీ అందాల తార. తెలుగులో న్యాచురల్ స్టార్ నాని నటించిన జెండాపై కపిరాజు సినిమాలో పార్వతి నాయర్ పాత్రలో మెప్పించింది. గతేడాది విజయ్ నటించిన ది గోట్ చిత్రంలోనూ ఓ కీలక పాత్రలో మెరిసిందీ అందాల తార.

# ఐటెంసాంగ్‌లో శ్రియ

యంగ్ హీరోల దగ్గర నుంచి సీనియర్ హీరోల వరకు అందరి సరసన సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది వయ్యారి భామ శ్రియ. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు స్టార్ హీరోయిన్ గా రాణించింది ఈ ముద్దుగుమ్మ. తెలుగులో స్టార్ హీరోలు కూడా ఈ అమ్మడి డేట్స్ కోసం ఎదురుచూసేవారు అప్పట్లో అంత బిజీగా గడిపింది శ్రియ. తెలుగులోనే కాదు తమిళ్ లోనూ సినిమాలు చేసి మెప్పించింది. నటనతో పాటు అందంలోనూ ఈ అమ్మడు అదరగొట్టింది. ఇక ఇప్పుడు నాలుగు పదుల వయసులోనూ శ్రియ తన అందాలతో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం శ్రియ సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. అడపదడపా సినిమాల్లో నటిస్తుంది. మొన్నామధ్య ఆర్ఆర్ఆర్ సినిమాలో చిన్న రోల్ లో కనిపించింది. ఇక ఇప్పుడు భర్త కూతురితో సమయాన్ని గడుపుతుంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. హాట్ హాట్ ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది ఈ చిన్నది. ఇక ఇప్పుడు అంతగా అవకాశాలు లేక ఫ్యామిలీతో విదేశాల్లో గడుపుతోంది. ఇదిలా ఉంటే శ్రియ ఫామ్‌లో ఉన్నప్పుడు హీరోయిన్ గా చేస్తూనే స్పెషల్ సాంగ్స్ లోనూ మెరిసింది. ఇదిలా ఉంటే ఇప్పుడు మరోసారి శ్రియ స్పెషల్ సాంగ్ లో కనిపించనుంది. ఓ స్టార్ హీరో సినిమాలో ఐటెం సాంగ్ లో శ్రియ నటిస్తుందని తెలుస్తుంది. ఆ హీరో ఎవరో కాదు తమిళ్ టాప్ హీరో సూర్య. సూర్య ప్రస్తుతం కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రెట్రో అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతుంది. ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ లో శ్రియ నటిస్తుందని తెలుస్తుంది. ప్రేమికుల రోజు సందర్భంగా ఫిబ్రవరి 14న విడుదల చేయనున్నారని తెలుస్తుంది. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది. సంతోష్ నారాయణన్ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది సమ్మర్ లో విడుదల కానుంది. మే నెలలో ఈ సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.



# రెండు సినిమాల నటనతోనే యమ క్రేజీ

ప్రస్తుతం ఈ క్రేజీ హీరోయిన్ పేరు టాలీవుడ్‌లో బాగా వినిపిస్తోంది. అలాగనీ ఈ ముద్దుగుమ్మ పెద్దగా సినిమాల్లో నటించలేదు. ఇప్పటివరకు కేవలం రెండంటే రెండు సినిమాల్లో హీరోయిన్ గా యాక్ట్ చేసింది. అందులో ఒకటి యావరేజ్ కాగా మరొకటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ మూవీ. దీంతో ఈ అమ్మడికి సినిమా అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా మరో తెలుగు సినిమాలో ఈ అందాల తారకు అవకాశం దక్కించి. క సినిమాతో బ్లాక్ బస్టర్ కొట్టిన కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం కే ర్యాంప్ లో ఈ ముద్దుగుమ్మకు కథానాయికగా అవకాశం లభించింది. దీంతో ఈ బ్యూటీ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ప్రస్తుతం టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్లలో ఒకరిగా గుర్తింపు తెచ్చుకుంటోన్న ఆమె మరెవరో కాదు యుక్తి తరేజా. నాగ శౌర్య నటించిన రంగబలి మూవీతో తెలుగు సినిమాకు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ మార్కో సినిమాతో పాన్ ఇండియా ఫేమస్ అయ్యింది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఇప్పుడు కిరణ్ అబ్బవరం సినిమాలోనూ కథానాయికగా అవకాశం దక్కించుకుంది. దీంతో పాటు ఓ కన్నడ సినిమాలోనూ ఈ ముద్దుగుమ్మకు హీరోయిన్ గా ఛాన్స్ దొరికింది. హరియాణాలోని ఓ మధ్య తరగతి కుటుంబంలో పుట్టింది యుక్తి తరేజా. చిన్న వయసులోనే మోడలింగ్ రంగంలోకి అడుగు పెట్టింది. 2017లో ఢిల్లీ టైమ్స్ ఫ్రెష్ ఫేస్ అందాల పోటీల్లో విజేతగా నిలిచింది. డిగ్రీ ఆఖరి సంవత్సరంలో ఎమ్ టీవీ సూపర్ మోడల్ కాంటెస్ట్ లో పాల్గొనే అవకాశం దక్కించుకుంది యుక్తి. ఎలాగైనా ఈ ప్రతిష్ఠాత్మక టైటిల్ గెలవాలనుకున్న ఈ ముద్దుగుమ్మ డిగ్రీ పరీక్షలు ఎగ్గొట్టి కాంపిటీషన్ లో పాల్గొంది. విజేతగా నిలవకపోయినా నాలుగో స్థానంలో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది. సినిమాల్లోకి రాక ముందు పలు టీవీషోస్, రియాలిటీ షోస్, మ్యూజిక్ వీడియోల్లో నటించింది యుక్తి తరేజా. ఆ తర్వాత రంగబలి తో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. మార్కో సినిమాతో పాన్ ఇండియా రేంజ్ లో గుర్తింపు తెచ్చుకుంది. ఇక సోషల్ మీడియాలోనూ ఈ ముద్దుగుమ్మకు ఓ రేంజ్ లో ఫాలోయింగ్ ఉంది. తను షేర్ చేసే గ్లామర్ ఫొటోస్, వీడియోలకు నెటిజన్ల నుంచి మంచి స్పందన వస్తుంటుంది.



# కుష్బూకు గాయం

ప్రముఖ సీనియర్ నటి, రాజకీయ నాయకురాలు ఖుష్బూ తాజాగా గాయాలపాలైంది. ఆమె చేతికి కట్టుతో ఉన్న ఫోటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో, అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఫోటోని షేర్ చేసిన క్షణాల్లోనే, ఏమైందంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఖుష్బూ తన చేతికి గాయం అయిందన్న విషయాన్ని స్వయంగా సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా వెల్లడించింది. అయితే ఆ పోస్టులో గాయం ఎలా అయ్యింది? ఎప్పుడు జరిగింది? అసలేం జరిగింది? అనే విషయాన్ని మాత్రం ఆమె వెల్లడించకపోవడంతో అభిమానులు టెన్షన్ పడుతున్నారు. కానీ అదే పోస్ట్ లో ఫోటోతో పాటు "అనుకోని గాయాలు మన ప్రయాణాన్ని ఆపాలని చూస్తాయి. కానీ మనం మాత్రం ఆగిపోవద్దు... చిరునవ్వుతో ముందుకు సాగాలి" అంటూ పాజిటివ్ గా రాసుకొచ్చింది. ఖుష్బూ చేసిన ఆ పోస్టులో ఆమె చేతికి కట్టు కట్టి ఉన్నట్టుగా కనిపిస్తోంది. అయితే ఇంతటి గాయమైనప్పటికీ ఖుష్బూ ఏమాత్రం టెన్షన్ పడకుండా, చెదరని చిరునవ్వుతో ధైర్యంగా కనిపిస్తుండడం విశేషం. అయితే ఆమెకు ఈ గాయం ఎలా అయింది ? అన్న విషయం మాత్రం ఇంకా సస్పెన్స్ గా మారింది.





# దూసుకుపోతున్న మినాక్షిచౌదరి

ఇండస్ట్రీలో చాలా మంది ఓవర్ నైట్ లో స్టార్స్ గా మారిపోయారు. కొంతమంది స్టార్ డమ్ కోసం ప్రయత్నిస్తున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో దూసుకుపోతున్నారు. కొంతమంది కొన్ని సినిమాలతోనే కనిపించకుండా పోయారు. ఇక మరికొంతమంది వరుస సినిమాలు చేస్తున్నారు. అయితే చాలా మంది భామలు వరుసగా సినిమాలు చేస్తున్నప్పటికీ అదృష్టం కలిసి రాక హిట్స్ అందుకోలేకపోతున్నారు. మరికొంతమంది మాత్రం హిట్స్ తో దూసుకుపోతున్నారు. పై ఫొటోలో కనిపిస్తున్న బ్యూటీ 4 నెలల్లో 3 హిట్లు అందుకుంది. అంతే కాదు ఆ సినిమాలు 850 కోట్ల కలెక్షన్స్ రాబట్టాయి ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఇప్పుడు స్టార్ హీరోలు కూడా ఆమె డేట్స్ కోసం ఎదురుచూస్తున్నారు. ఇంతకూ ఆ బ్యూటీ ఎవరో తెలుసా.? ఆమె ఎవరో కాదు ఇప్పుడు టాలీవుడ్ లో ఎక్కడ చూసినా ఆమె పేరే వినిపిస్తుంది. ఆ భామ ఎవరో కాదు లేటెస్ట్ సెన్సేషన్ మీనాక్షి చౌదరి. మీనాక్షి చౌదరి ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ.. బిజీగా మారింది. అక్కినేని హీరో సుశాంత్ హీరోగా నటించిన ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది మీనాక్షి చౌదరి. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. రవితేజ హీరోగా నటించిన ఖిలాడి సినిమాలో తన అందంతో ఆకట్టుకుంది. ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేస్తుంది ఈ అమ్మడు. తమిళ్ లో రీసెంట్ గా విజయ్ గోట్ సినిమాలో నటించింది. తెలుగులో వరుస హిట్స్ అందుకుంది. 4 నెలల్లో 3 హిట్లు అందుకుంది ఈ చిన్నది. గత నాలుగు నెలల్లో మూడు హిట్స్ అందుకుంది ఈ చిన్నది. విజయ్ హీరోగా వెంకట్ ప్రభు దర్శకత్వం వహించిన ఈసినిమా 450 కోట్లకు వసూల్ చేసింది. ఈ సినిమాలో మీనాక్షి హీరోయిన్ గా చేసింది. మీనాక్షి హిట్ లిస్ట్‌లో చేరిన చిత్రం 'లక్కీ భాస్కర్'. వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. బాక్సాఫీస్ దగ్గర రూ. 100 కోట్ల వరకు రాబట్టింది. సంక్రాంతి కానుకగా బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది మీనాక్షి సంక్రాంతికి వస్తున్నాం సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ సినిమా ఏకంగా రూ. 300కోట్లకు పైగా వసూల్ చేసింది. ఇలా గత నాలుగు నెలల్లో మూడు హిట్స్ అందుకుంది ఈ చిన్నది.

# అంతరిక్షంలోనే చిక్కుకున్న సునీతా విలియమ్స్

- భూమ్మీదకు తెచ్చే ప్రయత్నంలో మరింత ఆలస్యం



**న్యూమార్క్,ఫిబ్రవరి4(వెలుతురు):**
జీరో గ్రావిటీ వద్ద కొన్ని నెలలుగా తేలియాడుతుండటంతో నేలపై నడిచిన అనుభూతిని గుర్తు తెచ్చుకోలేకపోతున్నానని సునీతా విలియమ్స్ ఇటీవల చెప్పారు. ఆమె ఆరోగ్యం కూడా విషమించిందన్న వార్తలు వచ్చాయి. ఆమెను తిరిగి భూమి మీదకు రప్పించే ప్రయత్నాలపై అనుమానాలు వస్తున్నాయి. తమ మిషన్ ప్రకారం నెల రోజుల్లోపే అంతరిక్షం నుంచి తిరిగి రావాలి. కానీ, ఇంతకాలం ఇక్కడ ఉండటం కొంచెం షాకింగ్‌గా అనిపిస్తోందనీ అన్నారు. సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ గతేడాది జూన్ 6న బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సుల్‌లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. వాస్తవానికి అదే నెల 14వ తేదీన వీరిద్దరూ భూమికి తిరుగు పయనం కావాల్సి ఉండగా.. వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. దీంతో ఇద్దరూ ఏడు నెలలుగా అంతరిక్ష కేంద్రంలోనే చిక్కుకుపోయారు. అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌లను సురక్షితంగా భూమ్మీదకు తీసుకురావాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమ సాయం కోరినట్లు 'స్పేస్ ఎక్స్' అధినేత ఎలాన్ మస్క్ అన్నారు. త్వరలో ఈ పనిని పూర్తిచేస్తామని 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. వారిద్దరినీ తిరిగి భూమి పైకి తీసుకువచ్చేందుకు బైడెన్ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదని.. వారు చేసిన ఆలస్యం వల్ల వ్యోమగాములు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని విమర్శించారు.

# అమెరికా సుంకాలపై దీటుగా స్పందించిన చైనా

- డబ్ల్యుటిఒ నిబంధనలు ఉల్లంఘించడమేనని వ్యాఖ్య



**బీజింగ్,ఫిబ్రవరి4(వెలుతురు):**
అమెరికా విధించిన టారిఫ్‌లపై చైనా ప్రభుత్వం ధీటుగా స్పందించింది. అమెరికా నుండి దిగుమతయ్యే బొగ్గు, ఎల్ఎన్‌జి ఉత్పత్తులపై 15శాతం, ముడి చమురు, ఇతర ఉత్పత్తులపై పది శాతం సుంకాలను విధిస్తున్నట్లు చైనా ప్రభుత్వం తెలిపింది. కెనడా, మెక్సికో, చైనా దేశాల వస్తువులపై దిగుమతి సుంకాలను విధిస్తూ వాణిజ్య యుద్ధానికి ట్రంప్ తెరలేపిన సంగతి తెలిసిందే.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏకపక్షంగా అధిక టారిఫ్‌లను విధించడం ప్రపంచ వాణిజ్య సంస్థ డబ్ల్యుటిఒ నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించడమేనని చైనా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ చర్య అమెరికా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోగా చైనా, అమెరికాల మధ్య నెలకొన్న ఆర్థిక, వాణిజ్య సంబంధాలను దెబ్బతీస్తుందని తెలిపింది. చైనా దిగుమతులపై ట్రంప్ విధించిన 10శాతం సుంకాలు మంగళవారం నుండి అమల్లోకి రానున్నాయి. యాంటీ ట్రస్ట్ చట్టాలను ఉల్లంఘిస్తోందనే అనుమానంతో అమెరికా టెక్ సంస్థ గూగుల్‌పైనా దర్యాప్తు చేపట్టినట్లు చైనా స్టేట్ అడ్మినిస్ట్రేషన్ ఫర్ మార్కెట్ రెగ్యులేషన్ మంగళవారం పేర్కొంది. ట్రంప్ ఆదేశాలు అమల్లోకి వచ్చిన కొద్ది నిమిషాల తర్వాత చైనా ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది.

# ఫిరాయింపుదారులకు షాక్

- సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నోటీసులు

**హైదరాబాద్,ఫిబ్రవరి4(వెలుతురు):**



పార్టీ మారిన ఎమ్మెల్యేకు షాక్ తగిలింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని గతంలోనే తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అయినప్పటికీ ఎలాంటి పురోగతి లేకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిపై అనర్హత వేటు వేయాలంటూ ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ హైకోర్టులో పిటిషన్ వేసింది. ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించినప్పటికీ ఈ వ్యవహారం ముందుకు జరగలేదు. దీంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీంలో పిటిషన్ వేసింది. మొదట తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పిటిషన్ వేసింది. ఆ తరువాత మరొక ఏడుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది బీఆర్ఎస్. అయితే వీటన్నింటినీ కలిపి ఒకేసారి విచారణ చేస్తామంటూ.. ఈ కేసు విచారణను సుప్రీం కోర్టు ఈనెల 10కి వాయిదా వేసింది. ఓ వైపు కోర్టులో విచారణ జరుగుతుండగానే.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను కూడా కోరింది బీఆర్ఎస్. దీనిపై స్పందించిన స్పీకర్.. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. లిఖితపూర్వకంగా సమాధానాలు చెప్పాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు.

# బీసీ కుల గణన చారిత్రాత్మక ఘట్టం

- బీసీల లెక్కలు తేల్చిన సీఎం రేవంత్ రెడ్డికి బీసీ సంఘాల తరఫున కృతజ్ఞతలు
- దేశవ్యాప్తంగా కూడా బీసీల కులగనన చేపట్టాలి
- రాహుల్ గాంధీ ఆ దిశగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి
- 2014లో కుల గణన చేసిన కేసీఆర్ ఆ లెక్కలు ఎందుకు బయట పెట్టలేదు
- కాంగ్రెస్ కు ఎక్కడ పేరు వస్తుందోనని బీఆర్ఎస్, బీజేపీ శుద్ధపూస మాటలు మాట్లాడడం హాస్యాస్పదం
- బీసీల అభ్యున్నతి కాంగ్రెస్ తోనే సాధ్యం
- బీసీనేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఇందిరా శోభన్



**హైదరాబాద్, వెలుతురు ఫిబ్రవరి 04:**
తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు చేపట్టి తమ జనాభా ఎంతో లెక్క తేల్చిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ బీసీ సంఘాల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని బీసీ నేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఇందిరా శోభన్ అన్నారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడారు. దేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు బీసీలు జనాభాలో సగభాగం ఉన్న రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎంతో వెనుకబడి ఉన్నారన్నారు. బీసీల నాయకత్వంతో గద్దెనెక్కిన కేసీఆర్ బీసీలను వాడుకొని పదవులు అనుభవించాడే తప్ప వాళ్లకు చేసింది ఏమీ లేదన్నారు. 2014లో బీసీలకు కులగనన తామే చేశామని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ నేతలు ఎందుకు ఆ లెక్కలు ఇప్పటివరకు బయట పెట్టలేదని ఆమె ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కుల గణాన చేపట్టిందన్నారు. చేపట్టడమే కాకుండా రాష్ట్ర జనాభాలో బీసీలు ఎంతమంది ఉన్నారు..? దళితులు ఎంతమంది ఉన్నారు..? తదితర ఆధారాలతో సహా లెక్కలు తేల్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. తెలంగాణలో మాదిరి దేశంలో కూడా బీసీ, ఎస్సీల కులగనన చేపట్టి లెక్కలు తేల్చాలన్నారు. ఆ దిశగా రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి కులగనన జరిగేలా చూడాలని ఆమె కోరారు. బీసీల కులగనన చేపట్టడంతో బీసీలలో కాంగ్రెస్ పార్టీకి ఎక్కడా లేని ఆదరణ పెరిగిందని, ఇది చూసి ఓర్చుకోలేని బీఆర్ఎస్, బీజేపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం పైన శుద్ధపూస మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఈ దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టి, మైనార్టీల అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. జనాభా ప్రాతి పదికన బీసీలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలని ఆమె కోరారు.

# అన్నీ దేశాల్లోను అక్రమ వలసలే

**హైదరాబాద్,ఫిబ్రవరి4(వెలుతురు):**



అమెరికా సార్వభౌమత్వాన్ని పరిరక్షించేందుకు ట్రంప్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. దేశంలో చట్టవిరుద్ధంగా ఆశ్రయం పొందుతున్న తమ పౌరులను వెనక్కు పిలిపించుకునేందుకు ప్రపంచ దేశాలు తగిన చర్యలు తీసుకోవాలి' అంటూ శ్వేతసౌధం తాజాగా చేసిన ప్రకటన ఆహ్వానించదగినదే. అమెరికా కొత్త అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనీ చేశారు. అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయగానే వలసలపై కొరడా ఝుళిపిస్తామని చేసిన ప్రకటనను నాలుగు రోజుల్లోనే అమల్లో పెట్టేశారు. దేశంలోని పలు ప్రాంతాల్లో అక్రమ వలసదారుల్ని అరెస్టులు చేయడం ప్రారంభించారు. వీరిని ప్రత్యేక ఆర్మీ విమానంలో గుర్తుతెలియని ప్రాంతానికి తరలించారు. . దీంతో మిగిలిన వారికి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. వలసదారులపై ట్రంప్ సర్కార్ ఇవాళ కఠిన చర్యలు ప్రారంభిం చింది. ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన మూడు రోజుల తర్వాత భారీ ఆపరేషన్ చేపట్టిన అధికారులు.. వందలాది మంది అక్రమ వలసదారులు అరెస్టు చేశారు. వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ దీనిపై స్పందించారు.అమెరికా అధికారులు 538 మంది అక్రమ వలసదారులను అరెస్టు చేశారని, సైనిక విమానాన్ని ఉపయోగించి వందల మందిని దేశం నుంచి తరలించినట్లు ప్రకటించారు. అనుమానిత ఉగ్రవాది, ట్రెన్ డి అరగువా ముఠాలోని నలుగురు సభ్యులు, మైనర్లపై లైంగిక నేరాలకు పాల్పడిన అనేక మంది అక్రమార్కులతో సహా 538 మంది అక్రమ వలస నేరస్థులను ఇవాళ అమెరికా ప్రభుత్వం అరెస్టు చేసినట్లు ప్రెస్ సెక్రటరీ వెల్లడించారు.అమెరికా చరిత్రలోనే అతిపెద్ద వలసల బహిష్కరణ ఆపరేషన్ జోరుగా సాగుతోందని ఆమె తెలిపారు.తమ దేశం సరిహద్దులను రక్షించడానికి ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వైట్ హౌస్ ప్రివ్యూ విడుదల చేసినట్లు ఆమె తెలిపారు. ఇందులో అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అరెస్టు చేసిన కొంతమంది వ్యక్తుల పేర్లు , వారు చేసిన నేరాలను విడుదల చేశారు..ఏ దేశానికైనా అక్రమ వలసదారులు గుదిబండలా మారతారనేది నిర్వివాదాంశం. అయితే వారిని వెనక్కు పంపేందుకు విధివిధానాలంటూ ఉండాలి. లేనిపక్షంలో విమర్శలకూ, వివాదాలకూ దారితీస్తుంది. ఇప్పుడు అగ్రరాజ్యం విషయంలో జరుగుతున్నదదే. ప్రపంచంలోనే అతి గొప్ప ప్రజాస్వామిక దేశంగా చెప్పుకునే అమెరికా అక్రమ వలసదారుల విషయంలో అనుసరిస్తున్న వైఖరిని గమనించి, ప్రజాస్వామికవాదులు ముక్కున వేలేసుకుంటున్నారు. లేడికి లేచిందే పరుగన్నట్లు డొనాల్ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి వారం రోజులైందో లేదో అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపడం మొదలుపెట్టారు. తమ దేశంలో తిష్ఠ వేసుకుకూర్చున్న వేలాదిమంది విదేశీయుల్ని ఉన్నపళంగా, కట్టుబట్టలతో వెనక్కు పంపుతున్నారు.తాను అధికారంలోకి వస్తే అక్రమ వలసదారుల్ని వెనక్కి పంపుతానంటూ ట్రంప్ మొదటినుంచీ చెబుతూనే ఉన్నారు. వలస విధానాన్ని మార్చేస్తాననీ, ప్రపంచంలోనే అత్యంత భారీ డిపోర్టేషన్ చేపడతాననీ హెచ్చరించారు కూడా. ఇప్పుడు అన్నంతపనీ చేస్తున్నారు. అమెరికాను స్వర్గధామంగా భావిస్తూ, అక్కడ ఉద్యోగావకాశాలు సంపాదించి, గ్రీన్ కార్డు సాధించి, అక్కడే స్థిరపడిపోవాలనేది అనేకమంది కల. వీలైతే సక్రమ మార్గంలో, లేనిపక్షంలో అక్రమంగా ఆ దేశంలోకి చొరబడేవారు ఏటా వేల సంఖ్యలోనే ఉంటారు. అక్రమంగా వలస వచ్చినవారు పిల్లల్ని కని, వారికి అమెరికా పౌరసత్వం లభిస్తే చాలనుకుంటారు. ఇప్పుడు ఇదే ట్రంప్ ఆగ్రహానికి కారణమవుతోంది. అక్రమంగా తమ దేశంలోకి చొరబడి, తమ దేశీయుల ఉపాధి అవకాశాలను కొల్లగొట్టడమే కాకుండా, నేరాలకు ఘోరాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు పెను సవాలుగా పరిణమిస్తున్నారన్న ట్రంప్ వాదన కాదనలేని సత్యం.దేశంలోకి అక్రమంగా ప్రవేశించేవారితోపాటు దొంగతనాలకు, హింసకు పాల్పడేవారిని నిర్బంధించే బిల్లుకు అమెరికా ప్రతినిధుల సభ ఇప్పటికే ఆమోదం తెలిపిన నేపథ్యంలో ట్రంప్ తన కత్తికి పదును పెట్టారు. ఆయన ఆదేశాల మేరకు రోజుకు రెండువందల మందికి పైగా అక్రమ వలసదారుల్ని గుర్తించి, వారిని వెనక్కి పంపే బృహత్ కార్యాన్ని ఇమిగ్రేషన్ అధికారులు నెత్తికి ఎత్తుకున్నారు. కొలంబియా, మెక్సికో, బ్రెజిల్ తదితర దేశాలకు చెందిన అక్రమ వలసదారుల్ని వెనక్కు పంపిస్తున్నారు. బ్రెజిల్ వలసదారుల్ని కనీస సౌకర్యాలు సైతం లేని విమానంలో చేతులకు బేడీలు వేసి పంపిన వైనం వివాదాస్పదమైంది. ఇది మానవహక్కుల ఉల్లంఘనేనంటూ బ్రెజిల్ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఇలాంటి ఆందోళనలను, నిరసనలను ట్రంప్ లెక్కచేయడం సరికదా, అలాంటి దేశాలను నయానో భయానో బెదిరించి మరీ దారికి తెచ్చుకుంటున్నారు. తమ దేశానికి వలసదారుల్ని తీసుకొచ్చే అమెరికా విమానాలను అంగీకరించబోమంటూ ప్రతిఘటించిన కొలంబియాపై భారియెత్తున సుంకాలు విధిస్తామని హెచ్చరించడం ద్వారా డోనాల్డ్ ట్రంప్ ఆ దేశం మెడలు వంచగలిగారు.అక్రమ వలసలకు అడ్డుకట్ట వేసేందుకు కంకణం కట్టుకున్న ట్రంప్, ఇందులో భాగంగా తాను అధ్యక్షుడైన తొలి రోజునే జన్మతః పౌరసత్వంపై వేటు వేశారు. పనిలోపనిగా అక్రమ వలసల బెడద ఎక్కువగా ఉన్న మెక్సికో సరిహద్దుల వద్ద జాతీయ అత్యయిక పరిస్థితిని విధించి, వలసల నిరోధానికి పదివేల మంది సైనికులను మోహరించాలని నిర్ణయించారు. అక్రమ వలసల పట్ల డెమోక్రాట్ల ఉదాసీన వైఖరిని ఎండగట్టడం ద్వారా ఎన్నికల్లో ఆయన ఎంతో లబ్ధి పొందారు. అంతమాత్రాన డెమోక్రాట్లు అక్రమ వలసలకు సానుకూలమని అనుకోవడానికి లేదు. దేశ వలస విధానాన్ని సంస్కరించాలని, అందుకు చట్టాల్లో మార్పు అవసరమన్నది వారి అభిప్రాయం.అక్రమ వలసల మాటున నేరగాళ్ల ముఠాలు అమెరికాలో తలదాచుకుంటున్నాయన్నది ట్రంప్ వాదన. వారిలో ఉగ్రవాదులు కూడా ఉన్నారని, వారివల్ల దేశభద్రతకు ముప్పు పొంచి ఉంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందులో వాస్తవం లేకపోలేదు. అమెరికాలో సగటున ఇంటికొకరు ఎలాంటి ఆధారాలు, పత్రాలు లేకుండా ఉంటున్నట్లు అంచనా.దేశ జనాభాలో ఐదు శాతం మంది అక్రమ వలసదారులేనని ఓ సర్వేలో తేలింది కూడా. ఇలా దేశంలో సుమారు 11 లక్షల మంది అక్రమంగా చొరబడి, తలదాచుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇలాంటివారిని వెనక్కు పంపడంలో ఎవరికీ అభ్యంతరాలు ఉండవు. అయితే వలసల నిరోధానికి ఆయన చేపడుతున్న విధానమే ప్రస్తుతం ప్రపంచ దేశాల ఆగ్రహానికి కారణమవుతోంది.

# కీలక పత్రాలతో ఐటీ కార్యాలయానికి వెళ్లిన దిల్‌రాజ్

**హైదరాబాద్,ఫిబ్రవరి4(వెలుతురు):**





టాలీవుడ్ ప్రముఖ నిర్మాత, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) చైర్మన్ దిల్ రాజు మంగళవారం ఉదయం ఐటీ కార్యాలయానికి వెళ్లారు. ఇటీవల దిల్ రాజు నివాసంలో ఐటీ తనిఖీలు జరిగిన విషయం తెలిసిందే. దాదాపు నాలుగు రోజుల పాటు ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. విచారణకు రావాలని ఐటీ అధికారులు నోటీసులు ఇవ్వడంతో వ్యక్తిగత విచారణకు హాజరయ్యారు దిల్ రాజు. డాక్యుమెంట్స్, బ్యాంకు వివరాలతో ఐటీ కార్యాలయానికి నిర్మాత విచారణకు వచ్చారు. వారం క్రితం దిల్ రాజు ఇంటితో పాటు అతని కార్యాలయం, వారి కుటుంబసభ్యుల నివాసాల్లో ఏకకాలంలో ఐటీ శాఖ సోదాలు చేశారు. పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు వివరాలు, ఐదు సంవత్సరాల పాటు చెల్లించిన ఆదాయపు పన్ను వివరాలతో విచారణకు హాజరుకావాలంటూ ఆదేశాలు ఇచ్చింది ఐటీ. ఈ నేపథ్యంలో కొన్ని పత్రాలతో పాటు ఆదాయపు చెల్లింపులపై పూర్తి స్థాయి పత్రాలతో దిల్‌రాజు విచారణకు హాజరయ్యారు. 2023 నుంచి 2025 వరకు సినీ నిర్మాణానికి సంబంధించిన పెట్టుబడులు, వచ్చిన ఆదాయాలకు సంబంధించి పూర్తి వివరాలు తీసుకురావాలంటూ ఐటీ ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఐటీకార్యాలయానికి వచ్చిన దిల్‌రాజు విచారణను ఎదుర్కుంటున్నారు. మరో రెండు గంటల్లో విచారణ ముగియనుంది. ఐటీ విచారణ ముగిసిన తర్వాత దిల్ రాజు మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చిన ఆదాయానికి, చెల్లించిన పన్నులకు భారీ వ్యత్యాసాలు ఉన్నాయనే ఆరోపణలు, అనుమానాలతో ఐటీ శాఖ అధికారులు దాడులు చేసిన విషయం తెలిసిందే. నాలుగు రోజుల పాటు సోదాలు జరిగాయి. సంక్రాంతికి వచ్చిన సినిమాల కలెక్షన్లపైనా దృష్టి పెట్టారు ఐటీ అధికారులు. గత రెండేళ్లుగా దిల్‌రాజు బ్యానర్‌లో నిర్మించిన సినిమాలకు సంబంధించి కొంత సమాచారాన్ని ఐటీ అధికారులు రాబట్టారు. పెట్టిన పెట్టుబడికి, వచ్చిన ఆదాయానికి భారీ వ్యత్యాసాలు ఉండటం.. వచ్చిన ఆదాయానికి, చెల్లించిన పన్నులకు కూడా పెద్ద మొత్తంలో వ్యత్యాసం ఉన్నట్లు ఐటీ అధికారులు గుర్తించారు. దిల్ రాజుతో పాటు టాలీవుడ్‌కు చెందిన పలువురు సినీ నిర్మాతల ఇళ్లు, కార్యాలయాల్లోనూ ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com